ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 248 పేజీలు : 10+4 వెల : 6.50


**ముంబాయిలో భారీ అగ్ని ప్రమాదం: ఏడుగురు సజీవ దహనం** 5లో

**టీచర్‌పై కాల్పులు జరిపిన విద్యార్థులు**



## టీచర్ల బదలీలపై హైకోర్టు స్టే

### 19దాకా చేపట్టవద్దని ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలను నిలుపుదల చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నెల 19 వరకు స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జిటిల బదలీలను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా టీచర్లు దాఖలు చేసిన లంచ్‌మోషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. పదోన్నతుల తర్వాతనే బదలీలను చేయాలని పిటిషనర్ల తరపున ≫2

# రేపో, మాపో షెడ్యూలు!

## 5 రాష్ట్రాల ఎన్నికల పరిశీలకులతో సిఇసి భేటీ

### తెలంగాణతో పాటు రాజస్థాన్, మిజోరం, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లోనూ జరుగనున్న ఎన్నికలు

### సజావుగా ఎన్నిల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 6:** దేశంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనుంది. అక్టోబర్ 8 నుంచి 10 మధ్య కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. నవంబర్, డిసెంబర్‌లో పోలింగ్ జరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది తెలంగాణ, రాజస్తాన్, మిజోరం,మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ రాష్ట్రాల్లో పోలింగ్ నవంబర్ మధ్య నుంచి డిసెంబర్ తొలి వారంలోపు జరపవచ్చని ఇసి వర్గాలుఇస్తున్న సంకేతాలను బట్టి అంచనా వేస్తున్నారు. శుక్రవారం ఢిల్లీలో ఐదు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి పరిశీలకులతో కేంద్ర కమిషన్ సమావేశమైనట్లు సమాచారం.

గత 2018 ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషన్ ఐదు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 6న షెడ్యూల్‌ను ఖరారు చేసింది. కానీ ఈసారి ఈనెల 10 లోపు లేదా నేడో,రేపో షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలంగాణ, రాజస్తాన్, మిజోరం, మధ్యప్రదేశ్‌లో ఒకే విడతలో ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండగా... చత్తీస్‌గఢ్‌లో మాత్రం రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు సమాచారం. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అలానే నిర్వహించారు. అయితే పోలింగ్ తేదీలు మాత్రం ఐదు రాష్ట్రాలకు వేర్వేరుగా ఉంటాయని సమాచారం. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 10 నుంచి 15వ తేదీ మధ్య ఉండొచ్చని తెలుస్తోంది. మిజోరం శాసనసభ గడువు డిసెంబర్ 17తో ముగియనుంది. తెలంగాణ,రాజస్థాన్,చత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ అసెంబ్లీల గడువులు 2024 జనవరిలో వివిధ తేదీల్లో ముగుస్తాయి. ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వ్యూహాన్ని ఖరారు ≫2



### ఇరాన్ మానవ హక్కుల పోరాట యోధురాలు

## నర్గెస్‌కు నోబెల్ 'శాంతి'

**ఓస్లో, అక్టోబరు 6:** ఇరాన్‌కు చెందిన మానవ హక్కుల కార్యకర్త నర్గెస్ మొహమ్మదికి 2023 సంవత్సరానాకి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి వరించింది. ఇరాన్‌లో మహిళల అణిచివేతకు వ్యతిరేకంగా, మానవ హక్కులు, ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ కోసం కొన్నేళ్లుగా ఆమె చేస్తున్న పోరాటానికి ఈ అవార్డును అందజేస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం నాడు ప్రకటించింది. నోబెల్ బహుమతి గెలిచిన 19వ మహిళ అయిన నర్గెస్ ప్రస్తుతం జైలులో ఉన్నారు. 'హక్కుల కోసం ఆమె చేస్తున్న పోరాటంలో ఎన్నోసార్లు కఠిన సవాళ్లు ఎదురయ్యాయి. అయినా ఆమె వెనుకడుగు వేయలేదు. 13 సార్లు అరెస్టయ్యారు. ఐదుసార్లు జైలుకు వెళ్లారు.' అని నోబెల్ కమిటీ తెలిపింది.

మహిళలపై ఆంక్షలు విధించే ఇరాన్‌లో మహిళల హక్కులపై నర్గెస్ చదువుకున్న రోజుల నుంచే గళం విప్పారు. ఇంజినీరింగ్ చదివి కొంతకాలం కాలమిస్ట్‌గా పలు వార్తాపత్రికల్లో పని చేశారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత షిరిన్ ఇబాది స్థాపించిన డిఫెండర్స్ ఆఫ్ హ్యూన్ రైట్స్ సెంటర్‌లో 2003లో చేరారు. ఆ తర్వాత ఆ సంస్థ ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. 1998లో ఇరాన్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు తొలిసారి ≫2

# విద్యార్థులకు అల్పాహారం



శుక్రవారం రావిర్యాలలో అల్పాహార పథకాన్ని ప్రారంభించిన మంత్రులు హరీష్, సబిత

### రావిర్యాలలో కొత్త పథకాన్ని ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు

### 23 లక్షల మందికి ప్రయోజనం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్ అక్టోబరు 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వం పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుకు అల్పాహారం అందించుటకు ముఖ్యమంత్రి కెసిఆర్ మానవీయత కోణంలో ఆలోచించి ముఖ్యమంత్రి అల్పాహారం పథకంను ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పేరొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక ≫2



శుక్రవారం ఘట్‌కేసర్‌లోజరిగిన బిజెపి జాతీయ కౌన్సిల్ సమావేశంలో నడ్డాను స్వాగతిస్తున్న కిషన్ రెడ్డి

# కుటుంబ పాలనకు ఇక చరమగీతం

### బిఆర్‌ఎస్‌పై ధ్వజమెత్తిన బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

**హైదరాబాద్, అక్టోబరు 6 ప్రభాతవార్త:** తెలంగాణ సిఎం కెసిఆర్ పాలన రజకార్ల పాలనను తలపిస్తుందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. వచ్చే ఎన్నికలో తెలంగాణలో బిఆర్‌ఎస్ కుటుంబ పాలన అంతం కావడం ఖాయమన్నారు. మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో జరిగిన బిజెపి జాతీయకౌన్సిల్ సమావేశాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనచేసి సమావేశాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి మోడి సర్కార్ నిధులు కేటాయించడం లేదని బిఆర్‌ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, ఆ విమర్శలను ఆయన తిప్పికొట్టారు. తెలంగాణ ≫2






శుక్రవారం హైదరాబాద్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లిలో పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న మంత్రి కెటిఆర్

# విద్యార్థులకు అల్పాహారం

≫ వర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర ఆర్థికశాఖ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో 27,147 ప్రభుత్వ పాఠశాలలో చదివే 23లక్షల మంది విద్యార్థులకు బడి ప్రారంభానికి ఓ అరగంట ముందు అల్పాహారం అందించనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఏ సంక్షేమ రంగాన్ని తీసుకున్న ఎంతో ఆలోచించి ప్రారంబిస్తారని వెల్లడించారు. ఆడపిల్లల పెండ్లికి సహాయంగా అందించే కళ్యాణలక్ష్మి ద్వారా బాల్య వివాహాలు తగ్గాయని, బాలింతలకు కేసిఆర్ కిట్ అందించడం ద్వారా ప్రభుత్వ అసుపత్రుల్లో సహజ ప్రసవాలు శాతం పెరిగి మాత శిశు మరణాలు తగ్గాయన్నారు. అల్పాహారం అందించడం వలన పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగనుందని తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దసరా పండగ నుండి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ పథకం వలన విద్యార్థులు తల్లిదండ్రులకు వెసులుబాటు కలుగుతుందని, 20లక్షల కుటుంబాల తరుపున ముఖ్యమంత్రి కేసిఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు.

**అల్పాహార పథకం విద్యార్థులకు గొప్ప వరం : మంత్రి సబితారెడ్డి**

ముఖ్యమంత్రి మాణవీయకోణంలో ఆలోచించి ముఖ్యమంత్రి అల్పాహారం పథకంను ప్రారంబించడం గొప్పవరమని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువుపట్ల ఏకాగ్రతను పెంచే దిశగా చేపట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకమని తెలిపారు. పంచాయతీ రాజ్, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖల సమన్వయంతో పథకంను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం చిన్నారులతో కలిసి మంత్రులు హరీష్‌రావు, సబితారెడ్డి, పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డి, జిల్లా చైర్ పర్సన్ అనితారెడ్డి, చేవెళ్ల శాసన సభ్యులు కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్ హరీష్ తదితరులు కలిసి విద్యార్థులతో అల్పాహారం తిన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎమ్మెల్యేలు శంభీపురం రాజు, దయానంద్, కాలె యాదయ్య, చైర్మన్‌శ్రీధర్‌రెడ్డి, జిల్లా గ్రందాలయ చైర్మన్ సత్తు వెంకటరమణరెడ్డి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ హనుమంతరావు, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ దేవసేన, జిల్లా విద్యాశాఖ అదికారి సుశీందర్ రావు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు స్టే

≫ న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలను విన్న హైకోర్టు ఉపాధ్యాయులకు సంబంధించిన బదలీలను ఈ నెల 19 వరకు నిలిపివేయాలని ఆదేశించింది. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు లేకుండానే బదలీలను చేపట్టడానికి పాఠశాల విద్య శాఖ బదలీలకు షెడ్యూల్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. శుక్ర, శనివారాల్లో వెబ్ ఆప్షన్ల నమోదు అవకాశం కల్పించారు. 8వ తేదిన వారికి ఎడిట్ ఆప్షన్‌కు అవకాశం కల్పించారు.

# రేపో, మాపో షెడ్యూలు!

≫ చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల పరిశీలకులతో సంప్రదింపులు జరుపుతోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థంగా అమలు చేయడం సహా క్షేత్ర స్థాయిలో ఎన్నికల నిర్వహణపై ధన ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన వ్యూహాన్ని ఈసీ అమలు చేయనుంది. ఇందుకోసం పోలీసులు,ఇతర విభాగాలకు సంబంధించిన పరిశీలకులతో శుక్రవారం సమీక్ష జరిపినట్లు సమాచారం. ఈ మేరకు తుది ప్రణాళికను ఆమోదం తెలపనుంది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం బృందం.. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో పర్యటించింది. అక్కడ ఉన్న క్షేత్ర స్థాయి పరిస్థితులపై సమీక్షలు జరిపిన విషయం తెలిసిందే.

ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ద్విముఖ పోరు నెలకొంది. అలాగే తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య త్రిముఖ పోరు జరగనుంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడం వల్ల అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఈసారి ఎలాగైనా ఆ రెండు రాష్ట్రాల్లో విజయకేతనం ఎగురవేయాలని బీజేపీ భావిస్తోంది. అలాగే మధ్యప్రదేశ్‌లో అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్‌ను ఓడించి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటికే ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ప్రధాన పార్టీలు ప్రచారాన్ని మొదలు పెట్టేశాయి. మరి ఈ ఐదు రాష్ట్రాల్లో ఎవరిని విజయం వరిస్తుందో పోలింగ్ తర్వాత ఫలితాలను బట్టి తేలనుంది. మిజోరాం అసెంబ్లీ కాలపరిమితి డిసెంబర్ 17తో ముగియనుంది.

ఇక మిగతా రాష్ట్రాలకు జనవరి వరకు సమయం ఉంది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల సంసిద్ధతను పరిశీలించింది. ఎన్నికల కోడ్ అమలు, మద్యం, డబ్బు పంపకాలకు చెక్ పెట్టేందుకు వ్యూహాలను రచిస్తోంది. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు జరగబోతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు బీఆర్ఎస్ పార్టీలకు కీలకం కానున్నాయి. ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉండగా, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, మిజోరాంలో బిజెపి మిత్రపక్షమైన మిజో నేషనల్ ఫ్రంట్(ఎంఎన్ఎఫ్) అధికారంలో ఉంది.

# ఇక చరమగీతం

≫ వికాసం కోసం కేంద్రం తొమ్మిది సంవత్సరాలలో తొమ్మిది లక్షల కోట్ల రూపాయలను కేటాయించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లెక్కలతో సహా వివరించారు. ఇటీవల గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డును మోడి ప్రకటించారన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ గతంలో ప్రాంతీయ ఆకాంక్షలను విస్మరించిందన్నారు. అందుకే ప్రతి రాష్ట్రంలో క్రమంగా ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవిస్తూ వచ్చాయన్నారు. బిఆర్ఎస్ విధంగా ఆవిర్భవించిందన్నారు. అందుకే చాలాకాలం పాటు జాతీయ ఆకాంక్షలు విస్మరణకు గురయ్యాయన్నారు. కేవలం తమ ఆకాంక్షల కోసమే ప్రాంతీయఆవిర్భవించాయని, క్రమక్రమంగా ఈ ప్రాంతీయపార్టీలు కుటుంబ పార్టీలుగా మారిపోయాయన్నారు. బిఆర్ఎస్ కుటుంబ పార్టీ, కెసిఆర్‌కు ఒక సందేహం ఇస్తున్న వచ్చే ఎన్నికల్లో అన్ని ముగిసిపోతాయన్నారు. బ్రష్టాచార్ రిస్తేదార్ సమితి అంటూ బిఆర్ఎస్‌పై ధ్వజమెత్తారు.

పార్టీ ముఖ్యనేతలు గ్రామాలకు వెళ్లి ఎన్నికల ప్రచారం ప్రారంభించాలన్నారు. మోడి నేతృత్వంలో దేశం అగ్రగామిగా నిలుస్తుందని, దేశ వ్యాప్తంగా 80 కోట్ల మందికి గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా రేషన్ సరఫరా చేసిన ఘనత మోడి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇందులో తెలంగాణకు చెందిన రెండు కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో దేశంలో పేదరికం తగ్గిందని, ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం భారత్‌లో 13 కోట్ల మంది పేదరికాన్ని జయించారన్నారు. ఎన్నో ఏళ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీతో ఇది సాధ్యం కాలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పార్టీల్లో భారతీయ పార్టీ ఒక్కటే జాతీయ పార్టీ అని పేర్కొన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్... ప్రస్తుతం ప్రాంతీయస్థాయికి పడిపోతోందని జెపీ నడ్డా విమర్శించారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద దేశ వ్యాప్తంగా 4 కోట్ల ఇళ్లను కేంద్రం నిర్మించిందన్న నడ్డా... తెలంగాణలో కెసిఆర్ రెండు పడక గదుల ఇళ్లను ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ తెలంగాణలో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించిందా? అని ప్రశ్నించారు. తెలంగాణలో బిజెపి గెలవాలి, దాంతో పాటు మరోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి తేవాలన్నారు. రెండు రోజులవ్యవధిలో రూ.20వేల కోట్ల అభివృద్ధి పనులకు మోడి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే అభివృద్ధి కూడా వేగవంతంగా సాగుతుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కుటుంబ పార్టీలు అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్‌ను గద్దె దించడం ద్వారానే అవినీతికి అడ్డుకట్ట వేయొచ్చు అని స్పష్టం చేశారు. కౌన్సిల్ సమావేశం నుంచి ప్రతి ఒక్కరూ గ్రామా లకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు.

## సిఎం కెసిఆర్ ఛాతిలో ఇన్‌ఫెక్షన్: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్యంపై మంత్రి కెటిఆర్ స్పందించారు. ఆయనకు ఛాతిలో సెకండరీ ఇన్‌ఫెక్షన్ వచ్చిందని వెల్లడించారు. కొద్ది రోజుల క్రితం వైరల్ ఫీవర్, ఇప్పుడు బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ రావడం వల్ల కోలుకోవడానికి అనుకున్న సమయం కంటే ఎక్కువ కాలం పట్టే అవకాశం ఉందని అన్నారు. వైరల్ ఫీవర్ వల్ల సిఎం కెసిఆర్ గత మూడు వారాలుగా అధికార కార్యక్రమాలకు, ప్రజలకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే.



గువాహతిలో భారీ వర్షాల కారణంగా శుక్రవారం వరదనీటిలో ప్రజల అవస్థల దృశ్యం

# 6 గ్యారెంటీలు, 6 ఓదార్పులు!

## 15 నియోజవర్గాలకు ఒక ఓదార్పు నిపుణుడి నియామకం

## నవరాత్రులు దాటేవరకు కాంగ్రెస్ జాబితా నాన్చుడే

## వామపక్షాలతో సీట్ల సర్దుబాటుపై అభ్యర్థుల ఖరారుకు అడ్డు

**హైదరాబాద్, అక్టోబరు 6,ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలుపు తలుపుతీసే ఆరు గ్యారంటీలకు తోడుగా అసంతృప్తులను బుజ్జగించడానికి ఆరు ఓదార్పు బృందాలను కూడా సిద్ధం చేసుకొంది. కాంగ్రెస్ పార్టీలో టికెట్టు ఆశతో గత ఐదేళ్లుగా పార్టీ జెండా మోస్తూ ప్రజలకు చేరువుగా వుండే నాయకులను వలసలు, సర్వేల సాకుతో టికెట్టు పొందే అవకాశంలేదని ఇప్పటికే గ్రహించిన వారు తమ రాజకీయ భవిష్యత్ చూసుకోవడానికి పార్టీని వీడితున్నారు.

ఇక టికెట్ల కేటాయింపు జరి గిన మరుక్షణమే కాంగ్రెస్ అసంతృప్తి జ్వాలలు ఎగిసి పడే అవకాశం వుండటంతో విజయవంతంగా చల్లార్చేందుకు ఢిల్లీ నాయకులు ఇప్పటినుంచే ప్రతి వ్యూహాలు రచిస్తున్నది. 15 నియోజకవర్గాలను ఒక డివిజన్‌గా ఏర్పాటు చేసుకొని ఒక్కో డివిజన్‌కు ఒక్కో ఓదార్పు నిపుణుడిని నియమించుకున్నట్లు తెలిసింది. ఆరుగురు ఓదార్పు నిపుణులు బుజ్జ గింపు కార్యక్రమంచేపడుతారు. జయరాం రమేష్, దిగ్విజయ్‌సింగ్, వీరప్పమొయిలీ, అశోక్‌చౌహాన్, పృథ్వీరాజ్‌చౌహాన్, సుశీల్‌కుమార్ షిండేలను బరిలోకి దింపి తిరుగుబాటులను సాధ్యమైనంత కనిష్టానికి తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇప్పటికే ప్రధానంగా రెండు వర్గాలుగా స్పష్టంగా విభజనరేఖతో వుంది. ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు, తెలుగుదేశం కాంగ్రెస్ నాయకులమధ్య సఖ్యత నెలకొల్పేందుకు సిడబ్ల్యుసి సమావేశాల సందర్భంగా విజయభేరి సభ జరిగిన రాత్రే కాంగ్రెస్ అధిష్ఠానం 119 నియోజవర్గాలలో బయట రాష్ట్రాల నుంచి వచ్చిన నాయకుల పర్యటన నిర్వహింపజేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో పాటు ఆరు గ్యారెంటీలను వివరించి ఆ గ్యారెంటీ కార్డును కూడా జనంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నించారు.

## జిల్లాల్లో 57 సివిల్,క్రిమనల్ కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కొత్తగా 57 సివిల్,క్రిమినల్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈమేరకు శుక్రవారం రాత్రి ఉత్తర్వులను జారీ చేసింది. అడిషనల్ డిస్ట్రిక్,సెషన్స్ జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు, జూనియర్ సివిల్ జడ్జీల వారిగా ఆయా జిల్లాలో కోర్టులు ఏర్పాటు కానున్నాయి. అందుకుగాను తగిన బడ్జెట్‌ను, సిబ్బందిని కూడా కేటాయించేందుకు వీలుగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. హైకోర్టు చేసిన వినతి మేరకు కొత్త కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది.

## తెలంగాణకు రూ.2800 కోట్ల పెట్టుబడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానున్నది. కేన్స్ టెక్నాలజీ సంస్థ తెలంగాణ రాష్ట్రంలో రూ.2800 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. సెమీ కండక్టర్ రంగంలో రానున్న ఈపెట్టుబడి ద్వారా తెలంగాణ రాష్ట్రంలో నేరుగా 2000 మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. శుక్రవారం సంస్థ ఎండీ రమేశ్ కన్నన్,చైర్‌పర్సన్ సవిత రమేశ్ ప్రతినిధి బృందం మంత్రి కెటిఆర్‌తో ప్రగతి భవన్‌లో సమావేశమై సంస్థ పెట్టుబడి నిర్ణయాన్ని తెలియజేశారు.

**వారం - వర్జ్యం**

తేది : 07-10-2023, శనివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
అష్టమి ఉ.8.08, పునర్వసు రా.11.56,
వ.ఉ.10.44-12.29,
దు.ఉ.5.59-6.46
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - ఉ.9.00-10.30 వరకు

# కానిస్టేబుల్‌పై చేయిచేసుకున్న హోంమంత్రి!

## క్షమాపణ చెప్పాలన్న ఎమ్మెల్యే సీతక్క, ఘటనపై పోలీసుల ఆవేదన

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** వివా దాలకు దూరంగా వుండే హోం మంత్రి మహ మూద్ అలీ తన వద్ద గన్‌మెన్‌గా వున్న ఓ కానిస్టేబుల్‌పై అకారణంగా చేయిచేసుకుని వివా దంలో చిక్కుకున్నారు. మంత్రి తలసారి శ్రీనివాస యాదవ్ జన్మదిన వేడుకల సంద ర్భంగా శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే పోలీసులపై ఎక్కడ ఏం జరిగినా ఆగమేఘాలమీద స్పందించి, ఖండించే పోలీసు అధికారుల సంఘాల నేతలు ఈ ఘటనపై నోరుమెదపక పోవడం విమర్శలకు తావిచ్చింది. నగరంలోనిఅమీర్‌పేట్‌లో ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం అందించే కార్యక్ర మంలో మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌తో పాటు హోంమంత్రి మహమూద్ అలీ సహా పలువురు ప్రముఖులు పాల్గొ న్నారు. ఇదే రోజున మంత్రి తలసాని జన్మదినం అవడంతో ఆయనకు శుభాకాంక్షలు చెప్పిన హోంమంత్రి వెంటనే బొకే ఎక్కడుందని తన గన్‌మెన్‌ను అడిగారు. బోకే విషయం తనకు తెలియదని సదరు గన్‌మెన్ చెప్పగానే హోం మంత్రికి ఒక్కసారిగా కోపం వచ్చి ఆయన చెంపచెళ్లు మనిపించారు. ఈ ఘటనతో గన్‌మెన్ సహా అక్కడున్న వారంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. తనపై హోంమంత్రి చేయిచేసుకోవడాన్ని జీర్ణించుకోలేని గన్‌మెన్ షాక్‌కు గురై కొద్ది సేపు మహమూద్ అలీనే చూస్తూ వుండిపోయారు. ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడే వున్న మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హోంమంత్రి మహమూద్ అలీని సర్దిచెప్పే ప్రయత్నం చేయగా ఈలోగా వెనకాల వున్న హోం మంత్రి సహాయక సిబ్బంది బొకేను మహమూద్ అలీ చేతికి ఇచ్చారు. దీని తరువాత ఈ బొకేను ఆయన తలసానికి ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి స్థాయిలో వున్న మహమూద్ అలీ తన వద్ద గన్‌మెన్‌గా పనిచేసే కానిస్టేబుల్‌పై చేయిచేసుకోవడం సరైనది కాదని ఆమె అన్నారు. సచివాలయం వద్ద శుక్రవారం సాయంత్రం ఆమె మీ డియాతో మాట్లాడుతూ హోం మంత్రి అయినంత మాత్రాన మహమూద్ అలీకి తన వద్ద పనిచేసే గన్‌మెన్‌పై చేయిచేసుకునే అధికారం వుందా...? అని సీతక్క ప్రశ్నిం చారు. ఈ ఘటనపై హోం మంత్రి వెంటనే తాను చేయిచేసుకున్న కానిస్టేబుల్‌కు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

# నర్గెస్‌కు నోబెల్ 'శాంతి'

≫ అరెస్టయి జైలు వెళ్లారు. అయితే జైళ్లలో ఉంటూనే మహిళా హక్కులపై ఉద్యమం కొనసాగించారు. 2022 సెప్టెంబరులో హిజాబ్ ధరించనందుకు మాసా అనే యువతిని అరెస్టు చేయగా ఆమె తీవ్రంగా గాయపడి కస్టడీలోనే మరణించింది. దీంతో అక్కకడ పెద్ద ఎత్తున ఆందోళనలు చోటుచేసుకున్నాయి. దీనిపై కూడా నర్గెస్ తన గళం దృఢంగా వినిపించారు. అంతేకాదు.. జైలులో ఎన్ని ఆంక్షలు ఉన్నా.. అక్కడి నుంచే సంచలన నివేదికలు రాసి పలు అంతర్జాతీయ పత్రికలకు పంపించారు. అలా ఆమె రాసిన కథనాలు న్యూయార్క్ టైమ్స్, బిబిసి వంటి పత్రికల్లో వచ్చాయి. 2011లో జాతి విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో మరోసారి ఆమెను అరెస్టు చేసి 11 యేళ్ల జైలు విధించారు. అయినప్పటికీ ఆమె బెదరలేదు. రెండేళ్ల తర్వాత బెయిల్‌పై బయకొచ్చిన ఆమె.. ఇరాన్‌లో విచ్చలవిడిగా అమలు చేస్తున్న మరణశిక్షలకు వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రపంచంలోనే యేటా అత్యంత ఎక్కువగా మరణశిక్షలను అమలు చేస్తున్న దేశాల్లో ఇరాన్ ఒకటి. దీనికి వ్యతిరేకంగా ఆమె పోరాటం చేపట్టారు. దీంతో 2015లో మరోసారి ఆమెను అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇరాన్‌లో రాజకీయ ఖైదీలు, ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా నర్గెస్ జైలులోనే ఉద్యమం ప్రారంభించారు. అక్కడ కూడా ఆమెకు మద్దతుదారులు పెరగడంతో జైలు అధికారులు ఆమెకు కఠిన ఆంక్షలు విధించారు. ఆమె ఎవరితోనూ ఫోన్‌లో మాట్లాకుండా, కలవకుండా నిషేధం విధించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆమె తన పోరాటాన్ని కొనసాగించారు. నోబెల్ ఇతర బహుమతుల మారిదిగా కాకుండా.. శాంతి బహుమతిని నార్వే నోబెల్ కమిటీ ఓస్లోలో ప్రకటిస్తుంది. ఈ యేడాది ఈ పురస్కారానికి మొత్తం 351 నామినేషన్లు వచ్చినట్లు కమిటీ తెలిపింది. ఇందులో 259 మంది వ్యక్తులు కాగా, 92 సంస్థల పేర్లున్నాయి. కాగా, నోబెల్ శాంతి బహుమతి కింద 11 మిలియన్ స్వీడిష్ క్రౌన్ల నగదు బహుమతిని ఓస్లోలో డిసెంబరు 10న జరిగే కార్యక్రమంలో అందజేస్తారు.

**వార్తాఫలం**

**మేషం :** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

**వృషభం :** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు.

**మిథునం :** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**కర్కాటకం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వాహనయోగ సూచన.

**సింహం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**కన్య :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**తుల :** పట్టుదలతో శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ఎంతో ఓర్పును కనబరుస్తారు.

**వృశ్చికం :** చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు అధికమవుతారు.

**ధనుస్సు :** ఆర్థికంగా పురోగతి సాధించడానికి మీరు చేసే శ్రమ ఫలిస్తుంది. ధనలాభ సూచన.

**మకరం :** ధనం ఖర్చు చేసే విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తారు.

**కుంభం :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది.

**మీనం :** తల్లితరపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. జమా ఖర్చులు పరిశీలించుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:06/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 315627
2nd Prize Rs.7000/- 24831
3rd Prize Rs.3500/-
09319 29960 32004 41418 67125
68698 72670 72743 78448 87386
4th Prize Rs.200/-
0925 0962 1476 4473 6235 7349 7855
8355 9134 9468
5th Prize Rs.100/-
0327 1310 2955 2967 3877 4247 6301
6457 6827 7893
6th Prize Rs.50/-
0047 1233 2850 5009 6377 8149 9275
0069 1414 2893 5015 6480 8223 9325
0262 1546 2943 5038 6496 8326 9340
0335 1587 3294 5065 6497 8689 9595
0348 1642 3417 5147 7120 8789 9631
0374 1650 3563 5190 7244 8792 9809
0530 1770 3699 5273 7252 8794 9910
0596 2070 3768 5442 7262 8805 9929
0783 2122 3984 5690 7269 8956 9950
1015 2469 4210 5706 7271 9048 9996
1038 2522 4301 5761 7326 9055
1040 2582 4577 5872 7362 9135
1060 2593 4589 5902 7460 9162
1124 2646 4603 6288 7882 9172
1191 2803 4679 6289 8002 9191

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 491286
2nd Prize Rs.7000/- 20331
3rd Prize Rs.3500/-
02579 13110 17735 19505 24767
53718 60213 86742 92633 96584
4th Prize Rs.200/-
0472 1300 1532 2818 3278 4003 4735
5767 6844 7426
5th Prize Rs.100/-
0753 3625 3833 4917 5742 5950 8354
8972 9291 9880
6th Prize Rs.50/-
0140 1946 3085 4334 5837 7464 9367
0626 1950 3137 4506 6090 7848 9375
0794 1966 3208 4542 6175 7866 9548
0840 2129 3212 4551 6177 7935 9562
0876 2190 3295 4621 6205 8039 9630
1209 2436 3327 4739 6300 8289 9864
1339 2451 3359 4787 6324 8420 9865
1389 2573 3604 4824 6340 8755 9899
1467 2585 3711 4875 6451 8826 9945
1509 2613 3767 4925 6528 8967 9976
1561 2780 3871 5210 6540 9070
1564 2855 3990 5248 6623 9279
1724 2952 4147 5314 6674 9283
1791 2969 4177 5513 6963 9316
1878 3058 4229 5602 7422 9355

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:06/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 532549
2nd Prize Rs.7000/- 11312
3rd Prize Rs.3500/-
06794 33045 48850 50618 60637
60845 72587 81280 82823 88733
4th Prize Rs.200/-
0441 0722 1185 1428 3149 5034 5443
5487 6349 9027
5th Prize Rs.100/-
0559 2159 2207 2756 2895 2990 3415
4368 7698 9585
6th Prize Rs.50/-
0062 1540 2477 3721 5204 6897 8506
0368 1549 2509 3964 5206 7053 8591
0438 1718 2580 4037 5254 7060 8829
0444 1724 2633 4060 5257 7085 9012
0463 1801 2655 4168 5324 7198 9276
0551 1841 2736 4224 5340 7339 9427
0592 1842 2759 4255 5469 7561 9497
0626 1915 2804 4381 5747 7720 9518
0671 2016 2898 4696 5784 7781 9598
0977 2223 3110 4716 5806 7788 9695
1112 2282 3280 4794 5954 8075
1236 2382 3456 4802 6236 8153
1292 2410 3584 4887 6402 8285
1298 2438 3595 5061 6676 8418
1434 2469 3662 5153 6727 8449

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 665120
2nd Prize Rs.7000/- 34751
3rd Prize Rs.3500/-
05389 48794 56214 60277 76342
80659 84924 87615 90607 96855
4th Prize Rs.200/-
0808 2022 2839 3891 4550 5994 6388
6905 8403 8438
5th Prize Rs.100/-
0936 2641 2854 2962 3897 4102 5731
6449 8165 9327
6th Prize Rs.50/-
0084 0932 2356 4497 6150 7344 9018
0144 0950 2462 4626 6278 7631 9034
0146 1060 2477 4771 6315 7632 9097
0244 1193 2800 4778 6376 7828 9354
0338 1356 2831 4847 6484 8099 9512
0345 1428 3134 4899 6540 8183 9532
0360 1472 3427 5008 6595 8187 9615
0368 1505 3431 5118 6720 8245 9679
0472 1647 3622 5142 6745 8312 9855
0508 1661 3775 5407 6830 8346 9941
0656 1796 3973 5831 7018 8356
0765 2011 3974 5842 7021 8368
0807 2102 4112 6011 7076 8580
0838 2180 4396 6050 7132 8762
0914 2196 4417 6137 7339 8800

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:06/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 225405
2nd Prize Rs.7000/- 77133
3rd Prize Rs.3500/-
06345 08392 09236 09258 43715
74735 77826 87432 95326 96976
4th Prize Rs.200/-
0657 1653 3296 3462 4103 4708 4777
6058 8065 8724
5th Prize Rs.100/-
0690 1974 2310 2724 3073 5404 7053
7083 8067 8627
6th Prize Rs.50/-
0050 1500 2934 4896 6205 7604 8931
0066 1511 2983 5052 6211 7652 8970
0164 1514 3020 5056 6326 8006 9012
0266 1542 3178 5281 6423 8046 9114
0303 1592 3382 5324 6466 8087 9190
0315 1806 3388 5346 6769 8128 9292
0321 1823 3580 5415 6971 8233 9318
0557 2015 3676 5483 7016 8257 9742
0627 2068 3678 5711 7101 8426 9854
0945 2082 3680 5713 7113 8534 9955
0964 2196 3986 6016 7135 8732
1152 2351 4147 6112 7307 8760
1306 2694 4169 6118 7344 8768
1406 2741 4551 6145 7548 8881
1409 2892 4764 6156 7566 8929

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 672899
2nd Prize Rs.7000/- 83360
3rd Prize Rs.3500/-
06335 18828 19551 63889 67302
69502 77180 79285 91691 92372
4th Prize Rs.200/-
5456 6015 6182 6319 6665 6889 7675
8478 8576 9836
5th Prize Rs.100/-
0182 0678 1208 1346 2077 3796 4541
5613 6636 9464
6th Prize Rs.50/-
0005 1230 2649 3741 5445 6698 9108
0061 1254 2700 3760 5724 6885 9155
0158 1341 2826 3905 5742 6924 9183
0172 1372 2960 4168 5769 7100 9189
0198 1646 3118 4448 5774 7215 9232
0318 1688 3207 4510 5847 7588 9452
0378 1735 3282 4815 5916 7787 9677
0478 1799 3344 4930 6067 7825 9764
0741 1867 3395 4941 6140 8164 9867
0819 1991 3450 5053 6316 8434 9964
0845 2270 3539 5106 6317 8486
0939 2286 3583 5305 6434 8774
0950 2400 3584 5316 6444 8886
0977 2546 3598 5352 6491 8917
1142 2571 3699 5418 6634 9080

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:06/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 374148
2nd Prize Rs.7000/- 48902
3rd Prize Rs.3500/-
07757 10008 27339 35508 49513
67292 76543 88263 97400 97823
4th Prize Rs.200/-
0150 1589 2022 2496 4359 5620 5633
7891 7952 8213
5th Prize Rs.100/-
1399 1519 2438 3568 5451 6391 7361
7372 8355 8665
6th Prize Rs.50/-
0160 1725 2959 5135 6561 7818 9511
0178 1932 3058 5150 6670 7922 9523
0392 2085 3138 5209 6672 7938 9618
0798 2096 3236 5272 6700 7974 9644
0846 2498 3509 5299 6744 8014 9647
0860 2512 3586 5310 6792 8417 9813
0961 2514 3755 5779 6825 8427 9864
0973 2568 3950 5794 6966 8546 9926
1065 2591 4068 5830 7362 8660 9954
1069 2651 4156 5884 7405 8878 9977
1080 2661 4186 5902 7440 9277
1290 2849 4490 5961 7522 9376
1321 2853 4585 6037 7524 9442
1413 2887 4955 6339 7729 9463
1488 2923 5017 6520 7813 9506

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 948499
2nd Prize Rs.7000/- 61903
3rd Prize Rs.3500/-
11324 39784 44117 44722 48347
57238 62900 85015 96841 98154
4th Prize Rs.200/-
0871 2260 2933 3071 3074 3754 6062
7151 7656 9974
5th Prize Rs.100/-
0666 1217 1292 1586 2373 3305 4571
7259 7779 9601
6th Prize Rs.50/-
0053 1540 3148 4520 5786 7280 9021
0090 1647 3317 4573 5928 7492 9096
0109 1837 3350 4600 5973 7676 9133
0158 1918 3464 4616 6025 7756 9135
0184 1928 3684 4628 6034 7807 9137
0231 2108 3764 4661 6181 7884 9145
0237 2258 3804 4689 6221 8028 9225
0311 2259 3974 4855 6232 8061 9235
0379 2269 3988 4899 6420 8087 9435
0520 2337 4125 4910 6490 8443 9880
0622 2395 4181 4913 6578 8622
0848 2778 4201 5133 6661 8642
0869 2951 4310 5203 6722 8706
1298 3098 4370 5552 6851 8926
1386 3132 4506 5673 7277 8936

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:06/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 824708
2nd Prize Rs.7000/- 39547
3rd Prize Rs.3500/-
08095 08555 26403 43077 49206
65488 67483 93392 94535 96231
4th Prize Rs.200/-
0205 0953 1472 3593 4822 5096 5712
6060 7292 8320
5th Prize Rs.100/-
0185 1334 1402 2443 3023 4000 5118
5372 5509 9829
6th Prize Rs.50/-
0115 2171 3604 5280 6592 7615 9290
0379 2390 3695 5298 6651 7645 9460
0749 2417 4025 5398 6658 7843 9581
0778 2502 4061 5521 6734 7854 9595
0829 2541 4273 5547 6778 7860 9605
0835 2710 4286 5768 6787 7863 9688
0876 2728 4411 5798 6882 7981 9755
1133 2786 4417 5833 6913 8018 9776
1551 2831 4539 6001 6946 8134 9890
1552 2884 4777 6051 7025 8544 9975
1767 2904 4791 6086 7069 8568
1893 2983 4921 6225 7126 8619
1929 3155 4993 6357 7181 9174
1994 3195 5087 6436 7484 9207
2024 3208 5248 6558 7606 9267

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 234331
2nd Prize Rs.7000/- 56929
3rd Prize Rs.3500/-
26944 36019 40477 47670 48709
53876 80004 87295 87433 98220
4th Prize Rs.200/-
0348 1978 2309 2599 4385 7532 7614
7860 9487 9662
5th Prize Rs.100/-
1126 2229 2642 2662 2778 5011 5238
5580 6558 8068
6th Prize Rs.50/-
0119 1429 3703 5295 6061 6873 8847
0128 2043 4079 5407 6263 7242 8859
0177 2065 4218 5439 6270 7293 8893
0201 2320 4267 5445 6360 7294 9327
0368 2489 4296 5451 6429 7319 9345
0505 2648 4343 5514 6441 7602 9605
0528 2896 4373 5744 6486 7607 9700
0572 2911 4488 5832 6511 7654 9884
0675 2945 4529 5847 6519 7658 9976
0689 2949 4594 5862 6564 7660 9983
0718 3021 4598 5881 6688 7720
0942 3120 4964 5887 6801 7729
1002 3245 5034 5889 6834 8115
1022 3486 5090 6000 6863 8494
1030 3695 5291 6012 6867 8563

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:06/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 795946
2nd Prize Rs.7000/- 49848
3rd Prize Rs.3500/-
27248 27910 38292 49225 51441
62240 62412 73629 84470 95285
4th Prize Rs.200/-
2621 2935 3383 3993 5947 6111 8238
9161 9205 9576
5th Prize Rs.100/-
1758 3063 4164 4247 5433 5486 7299
7595 8060 8116
6th Prize Rs.50/-
0430 1191 3097 4877 5865 7360 9379
0442 1197 3121 4976 5871 7539 9555
0461 1245 3324 5008 5883 7584 9613
0507 1479 3462 5049 5894 7837 9664
0516 1536 3855 5146 5960 7896 9670
0566 1636 3971 5201 6025 7963 9686
0769 1877 4212 5232 6128 8011 9711
0829 2073 4240 5313 6283 8176 9823
0931 2178 4256 5446 6366 8449 9829
0936 2433 4291 5478 6599 8476 9834
1050 2444 4345 5521 6724 8653
1064 2445 4498 5568 6871 8941
1076 2480 4638 5582 7170 9131
1154 2717 4717 5664 7280 9196
1159 3090 4768 5750 7284 9226

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 237804
2nd Prize Rs.7000/- 61855
3rd Prize Rs.3500/-
15763 26117 37245 48984 59578
72550 83358 83622 94404 98796
4th Prize Rs.200/-
0630 3352 4607 5549 6428 7160 8182
8511 9325 9420
5th Prize Rs.100/-
0584 1608 2770 3333 4146 5238 8026
8122 8144 8747
6th Prize Rs.50/-
0013 1865 2742 4304 5726 7529 9433
0204 1871 2753 4513 6288 7577 9535
0277 1882 2885 4557 6349 7667 9571
0518 1900 3103 4578 6565 7880 9579
0628 2034 3277 4603 6719 8100 9717
0701 2122 3360 4605 6824 8296 9849
0704 2135 3425 4615 6870 8343 9881
0745 2143 3479 4654 6931 8436 9976
0749 2155 3743 4693 7107 8539 9984
0766 2183 3790 4708 7121 8611 9994
0978 2304 3800 4857 7135 8686
1122 2436 4060 4994 7158 8983
1566 2604 4115 5217 7170 9089
1759 2635 4127 5557 7290 9251
1786 2665 4145 5628 7390 9357



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

# మూడు లక్షలకుపైగా ఎకరాలకు సాగునీరు

### తాండూరులో రూ. 221 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

### సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

**తాండూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త :** పాలమూరు-రంగారెడ్డితో జిల్లాలో సుమారు 3లక్షల 42వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరగుతుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గనుల భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందరెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరులో రూ. 221కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గనుల భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. 261 ఎకరాలలో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అదేవిదంగా రూ.2కోట్లతో బీసీ భవన్, రూ. 2కోట్లతో హిందూ, ముస్లీం స్మశాన వాటికలకు, రూ. 16కోట్లతో వరద నీరు పోయేందకు కాలువల నిర్మాణ పనులకు, రూ. 12.26కోట్లతో టిఎస్ఐఐసీ ఆటోనగర్, రూ.2కోట్లతో నిర్మించే బంజార భవన్, రూ.50లక్షలతో క్రిష్టియన్ భవన్, రూ.1కోటితో మైనార్టీ భవన్‌లకు మంత్రి శంకు స్థాపనలు గావించారు. జిన్‌గుర్తిలో రూ.5కోట్లతో చేపట్టనున్న గిరిజన సంక్షేమ పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం, , రూ. 21.30కోట్లతో ఇండస్ట్రీయల్ పార్క్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా రూ.3.70కోట్లతో చేపట్టనున్న బెల్కటూర్ బ్రిడ్జి, రూ. 74కోట్లతో చేపట్టనున్న పాత తాండూరు రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.18కోట్లతో జిన్‌గుర్తి గ్రామంలో నిర్మించిన మైనార్టీ సంక్షమ పాఠశాల, , రూ. 30.23కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ మంచినీటి సరఫరాను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వార ఇంటింటికి తాగునీరు అందిస్తూ మహిళల కన్నీటి కష్టాలను తీర్చడం జరిగిందని తెలిపారు. పారిశ్రామిక, వ్యవసాయ, విద్య, వైద్యం, సంక్షేమ రంగాలతో పాటు అభివృద్దిలో తెలంగాన దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ద్వార జిల్లాలో సుమారు 3లక్షల 42వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. మంత్రిగా తాండూరు ప్రాంతానికి ఎంతో అబివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో మర్ని అభివృద్ది కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని మంత్రి తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, మండల ఎంపీపీ అనితాగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల కరణం పురుషోత్తంరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్, వివిధ మండలాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చిదంబరం హైదరాబాద్ రాక

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ హక్కుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకావడని శనివారం కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం హైదరాబాద్‌కు వస్తున్నారు.సికిందరాబాద్ హరిహరకళభవన్‌లో జరుగతున్న సమావేశంకు చిదంబరం వెంట ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పీ లీడర్ భట్టి విక్రమార్క, అనిల్‌థామస్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మధుయాష్కీ తదితరులు సమావేశానికి హాజరవుతారు.

## ఒంటరిగా గెలిచి బిఆర్ఎస్‌కు బుద్ధి చెబుతా

### ఆ పార్టీలో మహిళలకు గౌరవం లేదు..

### పార్టీకి రాజీనామా చేశా: రేఖానాయక్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా ఖానాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రభుత్వంపై తీవ్రస్థాయి ఆరోపణలు చేస్తూ ధ్వజమెత్తారు. పార్టీలో మహిళలకు సరైన గౌరవంలేదని ఒంటరిగా పోటీచేసి ప్రజల్లో తనకున్న మద్దతు ఏమిటో నిరూపిస్తానని, స్నేహితుని కోసం మంత్రి కెటిఆర్ తనను పార్టీకి దూరంచేశాడని, నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో నిధులు అందించకుండా జాప్యంచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి వాళ్లే ఆటంకం కల్పించి అభివృద్ధి చేయలేదని తనపై నిందలు వేయడం తగదని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. రెండుపడక గదులు ఇళ్లు తన నియోజకవర్గానికి మంజూరయితే 400 ఇళ్లను ఇక్కడినుండి వేరేచోటికి బదలాయించారని, పేదలకు చెందాల్సిన 'దళితబంధు'ను ఆపేసారని, గృహలక్ష్మి పథకాన్ని ఆపివేశారని ఆమె ఆరోపించారు. పార్టీ మారతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు చూద్దాంలే అని సమాధానం చెప్పడంతో తనపై ఉన్న కక్షతో నా అల్లుడ్ని వేరేచోటికి బదలీ చేశారని అన్నారు. జాన్సన్‌నాయక్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడా, ప్రజలకు ఏంచేశాడని, ఏం అనుభవం ఉందని పార్టీ టిక్కెట్టు ఇచ్చారు. కెటిఆర్ తన స్నేహితుడిని కోసం సిరిసిల్ల లాగా ఖానాపూర్‌ని అభివృద్ధి చేసి ఓట్లు అడగాలని ఆయనకు సూచించారు. నేను కాళ్లు పట్టుకొని అర్థించినా కూడా కనికరించలేదని ఇప్పుడు ఇలా అభివృద్ధి మంత్రం జపిస్తున్నారని ఆమె వాపోయారు. గౌరవంలేనిచోట తాను ఉండలేనని బిఆర్ఎస్ పార్టీకి ఈరోజే రాజీనామా చేస్తున్నానని, ఏ పార్టీలో చేరుతాను అనేది నిర్ణయం తీసుకున్న తర్వాత ప్రకటిస్తానని ఆమె తెలిపారు. ఒంటరిగా పోటీచేసి గెలిచేసత్తా తనకు ఉందని, ప్రజలంతా తనతోనే ఉన్నారని అన్నారు.

## మోడీ ఆరోపణలపై కెసిఆర్ స్పందన కరవు

### కెటిఆర్, కవిత, హరీశ్ పొంతనలేని మాటలు

### పిసిసి ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కెసిఆర్‌పై చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి ఇంతవరకు స్పందిచకపోవడం చూస్తే ఆయన ఎన్డీఎలో కొనసాగటానికి ప్రతిపాదన చేశారనేది వాస్తవమని అనిపిస్తుందని పిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రెండు వారాలుగా కెసిఆర్ ఎక్కడ ఉన్నారో ఎవరికి తెలియడంలేదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తప్పక ఏర్పడుతోందని ఆయన జోస్యం చెప్పారు. 9ఏళ్ళలో లక్షకోట్ల అప్పులు చేసి కెసిఆర్ ఏం చేశారో కనీస అభివృద్ధి కనపడటంలేదని అన్నారు. కమిషన్ల కోసం ప్రాజెక్టులు కట్టారు. బెంగుళూర్ నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు వస్తున్నాయని కెటిఆర్ అసత్య ప్రచారం చేస్తున్నాడు. రాహూల్‌గాంధీ దేశంలో ఎక్కడైనా నిలబడి గెలుస్తాడు మీరు హైదరాబాద్ దాటి పోటీ చేయాలని అసదుద్దీన్ కిరణ్ సవాల్ చేశారు. దళిత బంధు ఎంతమందికి ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.ఐదు గ్యారెంటీలను అమలు చేస్తాం అని చెప్పారు. కాంగ్రెస్ 76 స్థానాల్లో గెలుస్తుంది .

# విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించాలి

### ● మున్సిపల్, ఐటి శాఖల మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), అక్టోబరు 6, ప్రభాతవార్త:** బడిపిల్లలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌లో రోజుకు 23 లక్షల మంది పిల్లలకు ఉదయంపూట ఉపహారం అందిస్తుంది ఏకైక ప్రభుత్వం అని మున్సిపల్, ఐటి శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన సిఎం బ్రేక్ ఫాస్ట్‌స్కీమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన న్యూట్రీషన్, క్వాలిటీఫుడ్‌ను అందించాలన్నారు. ప్రతిరోజు అందిస్తున్న బ్రేక్ ఫాస్ట్‌లో నాణ్యత లోపించినా, ఇబ్బందులు కలిగిన తమకు సమాచారం అందిం చాలన్నారు. ప్రతిరోజు ఉదయం విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే తల్లిదండ్రులు కూడా వారివారి పనుల్లోకి వెళ్లేందుకు బిజీగా ఉంటారన్నారు. అటు వారి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇబ్బందులు కలుగకుండా ఈ పథకాన్ని సిఎం కేసిఆర్ పెద్దమనుసుతో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 2,700 పాఠశాలల్లో 23 లక్షల మందికి ప్రతిరోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను అందిస్తు న్నామన్నారు. ఈ బ్రేక్ ఫాస్ట్‌లో విసిగి పోకుండా వేర్వేరు రోజుల్లో రోజుకు 2రకాల అల్పాహారాన్ని అంది స్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 23 లక్షలమంది లబ్ధి పొందుతారన్నారు. ముందుగా విద్యార్థులతో కలిసి మంత్రి కెటిఆర్ అల్పాహారం తీసుకున్నారు. అనంతరం విద్యార్థులకు కెటిఆర్ చేతుల మీదుగా ప్లేట్లను అందజేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల భవన నిర్మాణ దాత డాక్టర్ మునగ రాంమోహన్‌రావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, మన్నా ట్రస్ట్ చైర్మన్ లీనాజోసెఫ్, సికింద రాబాద్ అర్‌డిఒ రవి, మారేడ్‌పల్లి తహశీల్దార్ పద్మసుందరి, విద్యాశాఖ అధికారులు బాలునాయక్, విజయ్‌కుమార్, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ స్నేహ, జోనల్ కమిషనర్ రవికిరణ్, హెడ్‌మాస్టర్ మనోహర్ చార్య, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, మాజీ బోర్డు సభ్యులు నళినికిరణ్, అనితా ప్రభాకర్, బిఆర్ఎస్ నేతలు టి.ఎన్.శ్రీనివాస్, నారాయణ, పెద్దాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



మారేడ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో సిఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

# బిజెపి స్టీరింగ్ అదాని చేతిలో.. అసదుద్దీన్ చేతిలో బిఆర్ఎస్

### ● బిజెపికి అభ్యర్థులు లేరు, మేనిఫెస్టో లేదు: రేవంత్

### ● ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కసిరెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** బిజెపి బిఆర్ఎస్ రెండూ పార్టీలు ఒక్కటే అనే విషయం ప్రజలకు అర్థమైందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆపాదించారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ మధ్య అవగాహన కుదిరిందన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. కసిరెడ్డి నారాయణరెడ్డికి ఖర్గే కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ బంధం బలంగా ఉంది కాబట్టి బిఆర్ఎస్ చేస్తున్న అవినీతికి రక్షణకవచంగా నిలుస్తుందని విమర్శించారు. బిజెపి స్టీరింగ్ ఆదాని చేతిలో, బిఆర్ఎస్ స్టీరింగ్ అసదుద్దీన్ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు.వంశీచంద్‌రెడ్డి తాను పోటీ చేసే స్థానంను తప్పుకొని నారాయణరెడ్డి పోటీకి అవకాశం కల్పించారని ఇదే స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఇతరులు కూడా బలమైన అభ్యర్థిని గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు. మైనంపల్లి హనుమంతరావు, రేఖానాయక్ అధికార పార్టీలో పదవుల్లో వుండి కూడా కాంగ్రెస్ లోకి వచ్చారని రేవంత్‌రెడ్డి అన్నారు. మరుగుజ్జులు ఎవరో ప్రజానాయకులు ఎవరో 45 రోజుల్లో తెలుతుందని ఆయన అన్నారు. ఓడిపోతే పారిపోదామని పాస్‌పోర్టులు తీసుకున్నారని అధికారంలోకి రాగానే అవినీతిపై విచారణ జరుపుతామని అన్నారు. మమ్మల్ని మరుగుజ్జులు అంటారా కెసిఆర్ ఏమైనా బాహుబలినా అద్దంలో ముఖం చూసుకోవాలి అంటు వ్యాఖ్యలు చేశారు. కెసిఆర్‌కు ముఖం చెల్లక బిల్లా రంగాలు ఇద్దరు జనం మీద పడ్డారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే కాకుండానే హరీష్‌రావు కాంగ్రెస్ మంత్రిని చేసిందని గుర్తుచేశారు. రబ్బరుచెప్పులువేసుకునే హరీష్‌రావు కోట్లకువారసులైందని అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందో బిల్లా రంగాలు కెసిఆర్ ను అడిగితే చెబుతారని ఎద్దేవా చేశారు.మీరు అనుభవిస్తున్న పదవులు హోదా కాంగ్రెస్ పెట్టిన బిక్ష అని గుర్తుచేసుకోవాలని అన్నారు. ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫి,ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలుచేసిందన్నారు. ఉచితకరెంటు హామిని రాజశేఖర్‌రెడ్డి అమలుచేసేసి చూపించారని రేవంత్ అన్నారు. సిద్దిపేట, సిరిసిల్ల గజ్వేల్ లో చేస్తున్న అభివృద్ధి మిగితా నియోజకవర్గాల్లో ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. తెలంగాణలో సమాన అభివృద్ధి చేయలేని మీరు కాంగ్రెస్‌ను విమర్శిస్తారా అనిఅన్నారు చత్తీస్‌ఘడ్,హిమాచల్ ప్రదేశ్‌లో అమలు చేస్తున్న పథకాలు తెలంగాణలో లేవని ఆయన వివరించారు. బిఆర్ఎస్‌కు ఎన్నికలు సీట్లు ఓట్లు మాత్రమే ప్రాధాన్యత కాంగ్రెస్‌కు ప్రాధాన్యత ప్రజలసంక్షేమం ప్రజలకు ఏం చేస్తామో మేం చెప్పాం బిజెపికి అభ్యర్థులు లేరు మానిఫెస్టోలేదు. తెలంగాణ వచ్చాక కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్ళ పాలనకు మీ పాలనలో పదేళ్ళ పాలనపై చర్చలకు సిద్దమా అని ఆయన ప్రశ్నించారు. 16వేల మిగులు బడ్జెట్ రాష్ట్రంను లక్ష కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చినారని ఆవేదన చెందారు. పదేళ్ళు అధికారంలో వుండి మళ్ళీ మానిఫెస్టో పేరతో కొత్త అబద్దాలు ప్రకటించడానికి సిద్దమవుతున్నారా అని ప్రశ్నించారు. సెక్రటేరియట్ 400 కోట్ల రూపాయలతో నిర్మిస్తామని చెప్పి 12వందల కోట్లకు పెంచారని ఆరోపించారు. అంబెద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపంకు చేసిన ఖర్చులకు చెప్పే ఖర్చులకు పొంతనలేదని ఆరోపించారు. బాండ్‌పేపర్‌పై రాసిచ్చిన పసుపుబోర్డు ఎక్కడ పెడుతారోచెప్పలేదని విమర్శించారు. అన్ని సర్వేలు కాంగ్రెస్ గెలుస్తుందని ఇస్తుందని ప్రజలకు ఆరు గ్యారెంటీలు ఇచ్చామని అవి నెరవేరుస్తామని అన్నారు.

## 19 నుంచి జూనియర్ కాలేజీలకు దసరా సెలవులు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు ఈ నెల 19 నుంచి దసరా సెలవులను ప్రకటించారు. ఈ నెల 19 నుంచి 25 వరకు దసరా సెలవులు కొనసాగుతాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్‌తోపాటు అన్ని యాజమాన్యాలు కూడా ఈ నెల 19 నుంచి 25 వరకు జూనియర్ కాలేజీలకు దసరా సెలవులను ఇవ్వాలని ఆదేశించారు. ఏ యాజమాన్యంలోని కాలేజీలు కూడా సెలవు రోజుల్లో ఎటువంటి క్లాసులను నిర్వహించకూడదని ఆదేశించారు. డీఐఈవోలు దసరా సెలవులపై విస్తృత ప్రచారం నిర్వహించాలని.. ఎవరూ కూడా దసరా సెలవుల్లో కాలేజీలను నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## వ్యవసాయశాఖాధికారి ఇంట్లో ఎసిబి సోదాలు

### రాములుతండాలో కలకలం

**గూడూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని రాములుతండాలో ఉన్న కరీంనగర్ వ్యవసాయశిక్షణా కేంద్రం డిడి వీరునాయక్ ఇంట్లో శుక్రవారం ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సంఘటన ఆ తండాతో పాటు మండలంలో కలకలం రేపింది. వీరునాయక్ జనగాం జిల్లా వ వ్యవసాయాధికారిగా పని చేస్తున్న సమయంలో అతనిపై ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఎసిబి కేసులు నమోదు చేసినట్లు సమాచారం. కాగా ఈ క్రమంలో శుక్రవారం ఎసిబి అధికారులు వీరునాయక్‌కు అతని సమీప బంధువుల ఇళ్లలో ఏకకాలంలో దాడులకు దిగినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలోనే ఎసిబి డిఎస్‌పి సాంబయ్య ఆధ్వర్యంలో చేపట్టిన సోదాలలో భాగంగా ఎసిబి సిఐ శ్యాంసుందర్ తన సిబ్బందితో వీరునాయక్ స్వగ్రామమైన రాములుతండాలోని అతని గృహంలో కూడా శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఎసిబి అధికారులు వెళ్లిన సమయంలో వీరునాయక్ ఇంటికి తాళం వేసి ఉండగా అతని తమ్ముడు కీర్యానాయక్ సహకారంతో అతని వద్ద ఉన్న ఇంటి తాళాలు ఉపయోగించి తలుపులు తీయించారు. అనంతరం ఇంట్లో సోదాలు చేపట్టారు. దాదాపు ఐదు గంటల పాటు ఎసిబి అధికారులు రాములతండాలోనే మకాం వేసి ఈ సోదాలు నిర్వహించారు. హన్మకొండ నూ ్యశాయంపేట ప్రాంతంలో కూడా వీరునాయక్ ఇంట్లో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు.

# హైదరాబాద్ పోలీసు విభాగంలో ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ అవినీతి బాగోతం

> మాములు ఇవ్వాలని పబ్ యజమానికి హుకుం..
> హోంగార్డు ద్వారా వాట్సాప్ కాల్స్‌తో బెదరింపులు
> లంచం ఇవ్వకపోవడంతో యజమానిపై
> అక్రమంగా కేసు బనాయించి స్టేషన్‌కు తరలింపు

**హైదరాబాద్, (ఫిలింనగర్) అక్టోబరు 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగంలో బంజారాహిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ అవినీతి గోల్‌మాల్ బాగోతం ఇది. బంజారాహిల్స్‌లోని ఓ పబ్ నుంచి నెలకు లక్షన్నర రూపాయల మామూలు కావాలని ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్ఐ దాని యజమానిని బెదిరించడంతో పాటు మామూలు ఇవ్వకపోవడంతో హోంగార్డుతో వాట్సాప్ కాల్స్ చేయించి బెదిరించారు. అయినా సదరు పబ్ యజమాని స్పందించక పోవడంతో అతనిపై అక్రమంగా ఓ కేసు నమోదు చేసి లాకప్‌లో పడవేశారు. దీనిపై బాధితుడు అన్ని వివరాలతో ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు శుక్రవారం నాడు రంగంలో దిగి బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ సరేందర్‌తో పాటు ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరిలపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. ఈ విచారణ బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లోనే హైడ్రామా మధ్య సాగింది. కాగా విచారణ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ నరేందర్ అస్వస్తతకు లోనవడంతో వెంటనే అపోలోకు తరలించారు. ఈ ఘటన తరువాత ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, హోం గార్డులను విధుల నుంచి తప్పించారని తెలిసింది.

పోలీసు శాఖకు సర్కారు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ అడిగన వరాలు గుప్పిస్తున్నా కొందరు అవినీతి అధికారులు ఈ విభాగం పరువు బజారుపాలు చేస్తూనే వున్నారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డిలు అదే ప్రాంతంలోని రాక్ క్లబ్ స్కైలాంజ్ అనే పబ్ నుంచి మామూలు గుంజాలని పథకం వేశారు. ఇందులో భాగంగా ఇన్‌స్పెక్టర్ నరేందర్ ఆదేశాల మేరకు ఎస్ఐ నవీన్ రెడ్డి పలుమార్లు పబ్‌కు వెళ్లి నెలకు లక్షా 50 వేల రూ పాయల మామూలు ఇవ్వాలని దాని యజమాని నీల రాజేశ్వర్ లక్ష్మణ్ రావును డిమాండ్ చేశాడు. ముందుగా మూడు నెలల అడ్వాన్సు కింద నాలుగున్నర లక్షల రూపాయలు కావాలని కోరాడు. అనంతరం దీనిని మూడు లక్షల రూపాయలకు ఎస్ఐ నవీన్ రెడ్డి తగ్గించాడు. దీని తరువాత ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి తరపున హోంగార్డు హరి రంగంలో దిగాడు.
ఇన్‌స్పెక్టర్, ఎస్ఐలు చెప్పినట్లు ప్రతీనెలా మామూలు ఇవ్వాలని, ఇదే సమయంలో తనకు కూడా ప్రతీనెల పది వేల రూపాయలు ఇవ్వాలని హరి డిమాండ్ చేశాడు. అనంత రం హోంగార్డు హరి ఇదే విషయమై పబ్ యజమానికి నీల రాజేశ్వర్ లక్ష్మణ్ రావుకు పలుమార్లు వాట్సాప్ కాల్స్ చేసి లంచం సొమ్ముకోసం బెదిరించాడు. అయినప్పటికీ పబ్ యజమాని నీల రాజేశ్వర్ లక్ష్మణ్ రావు పోలీసుల డి మాండ్‌కు తలొగ్గక పోవడంతో ఇన్‌స్పెక్టర్ నరేందర్ ఆదేశాల మేరకు ఎస్ఐ నవీన్ రెడ్డి గత నెల 30వ తేదీన అర్ధరాత్రి సమయంలో పబ్‌పై దాడిచేసి యజమాని నీల రాజేశ్వర్ లక్ష్మణ్ రావును బలవంతంగా పోలీసు వాహనంలో ఎక్కించుకుని బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు తరలించి, అక్రమంగా ఓ కేసు నమోదు చేసి లాకప్‌లో పడేశారు. అనంతరం యజమానికి మరుసటి రోజు బెదిరించి వదిలివేశారు. దీని తరువాత బాధితుడు ఎసి బి అధికారులను ఆశ్రయించి తనపై జరిగిన దాష్టికంపై ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై రంగంలో దిగిన ఎసిబి డిఎస్‌పి శ్రీకాంత్ నేతృత్వంలోని అధికారులు శుక్రవారం ఉదయం నేరుగా బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌కు వచ్చి విచారణ చేబట్టారు. ఈ విచారణ రాత్రి తొమ్మిది గంటల వరకు సాగింది. విచారణలో భాగంగా ఇన్‌స్పెక్టర్ నరే ందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరిల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు స్టేషన్‌తో పాటు ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి ఇంట్లోనూ ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించి పలు పత్రాలు జప్తు చేశారు. సోదాలు జరుగుతున్న సమయంలో సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఇన్‌స్పె క్టర్ నరేందర్ వున్నట్లుండి అస్వస్తతకు లోనయ్యారు. దీంతో అక్కడి సిబ్బంది వెంటనే ఆయనను అపోలో ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ కేసులో ఇన్‌స్పెక్టర్ నరేందర్ , ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరికి నోటీసులు ఇవ్వనున్నారు. ఈ కేసులో ఇన్‌స్పెక్టర్ నరేందర్ , ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరిల పాత్రపై ఎసిబి అధికారుల కు పక్కా ఆధారాలు లభించాయని సమాచారం. ఈ కేసులో వీరిని అరెస్టు చేయనున్నారని తెలిసింది. కాగా బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌పై ఎసిబి అధికారుల దాడుల నేపథ్యంలో ఇన్‌స్పెక్టర్ నరేందర్ , ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరిలపై పోలీసు ఉన్నతాధికారులు వేటు వేశారని తెలిసింది. ప్రస్తుతానికి వీరిని విధులకు దూరంగా వుండాలని ఆదేశించారని సమాచారం. ఒకవేళ ఎసిబి అధికారులు వీరిని అరెస్టు చేస్తే వెంటనే సస్పెండ్ చేసే వీలుంది. కాగా ఈ ఘటన సిటీ పోలీసు విభాగంలో తీవ్ర కలకలం రేపింది.

# 14న మహాలయ అమావాస్య

> 24న దసరా పర్వదినం: పండితుల వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** ఈ నెలలో హిందువులు అత్యంత పవిత్రంగా మహాలయ అమావాస్య, దసరా నవరాత్రులు, ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెలలోనే పిత్రు పక్షాల పేరుతో తమ పూర్వీకులకు పిండ ప్రదానాలు చేస్తారు. ఇలా పక్షం రోజుల పాటు పిత్రు పక్షాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. అనంతరం మహాలయ అమావాస్య వస్తుంది. ఆ తరువాత అశ్విని నెల ప్రారంభం అవుతుంది. ఇదే సమయంలో దసరా పర్వదినానికి సంబంధించి నవరాత్రులు కూడా ప్రారంభం అవుతాయి.
ఈ పవిత్రమైన తొమ్మిది రోజుల్లో భక్తులంతా దేవీ నవరాత్రుల పేరుతో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి ఉపవాస దీక్షలను కొనసాగిస్తారు. ఈనెల 14న మహాలయ అమావాస్య ప్రవేశించనుంది. ఇదే సమయంలో పిత్రుపక్షాలతో పాటు భాద్రపద మాసం ముగియనుంది. ఈ మహాలయ అమావాస్యను పిత్రులకు అంకితం చేస్తారు. అందుకే ఈ అమావాస్యను పిత్రు అమావాస్య లేదా పిత్రుమోక్ష అమావాస్య అని కూడా పిలుస్తారు. ఈరోజున తమ పూర్వీకుల ఆత్మకు శాంతి కలగాలని తర్పణం నిర్వహిస్తారు. కాగా ఈనెల 15 నుంచి దసరా నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. దుర్గామాతకు అంకితం చేయబడిన నవరాత్రులకు హిందూ మతంలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ తొమ్మిది రోజుల్లో దుర్గా మాతను వేర్వేరు రూపాల్లో అలంకరించి దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. నవ రాత్రులను భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అనంతరం దసరా పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. కాగా ఈనెల 24న విజయదశమి పర్వదినాన్ని జరుపుకోవాలని పండితులు పేర్కొంటున్నారు. తిథి ప్రకారం ఆదే రోజు నవమి సంపూర్ణంగా ఉన్న నేపథ్యంలో దసరాను ఆచరించుకోవాలని సూచిస్తున్నారు. దీంతో అదే రోజును దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం సెలవుగా ప్రకటించింది.

## ఉస్మానియా భూముల కబ్జా కోసం బైపాస్ రోడ్డు: బక్కా జడ్సన్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీ లో నుంచి తార్నక వరకు 1.2 కి.మి బైపాస్ రోడ్డు వేసేది వందల ఎకరాల భూమిని కబ్జా చేయడానికే భూమి పూజ చేశారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బక్కా జడ్సన్ ఆరోపించారు.
బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ప్రజా ప్రతినిధులు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్రమంత్రి కెటిఆర్ ఎంఐఎం మిరజారహమాత్ బేగ్ బైపాస్ రోడ్డు కు ఆకస్మికంగా శంకుస్థాపన చేశారని ఆరోపించారు. సుమారు 53 ఇండ్లను రోడ్డు కోసం కూల్చివేయబోతున్నారని దాని కోసం మార్కింగ్ కూడా చేశారని ఆరోపించారు.
కెసిఆర్ అర్హతలేని వాళ్ళను విసిలుగా నియమిస్తున్నారని 30రోజులుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆస్తులను కాపాడుకోవాలని పూర్వ విద్యార్థులు కదం తొక్కాలని కాంగ్రెస్ నాయకులు జడ్సన్, లక్ష్మణ్‌యాదవ్‌లు పిలుపునిచ్చారు.

సముద్రం తన తీరాన్ని దాటి ఎరగదు.
మనిషి జీవన మరణాలు దాటి ఎరగదు.

-గుంటూరు శేషేంద్రశర్మ

# ధూమపాన నిషేధంలో ద్వంద్వవైఖరి?


రోజామొక్కకు ముళ్లుమొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పికలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. ప్రభుత్వాలు చేసే చట్టాలు కొందరికి బాధకలిగించవచ్చు. మరికొందరికిఊరట కలిగించవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్ర అధ్యయనంచేసి తాముచేసే చట్టాలవల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం?నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి?అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలుఅసలు ఆచట్టాన్ని అమలు చేసేసామర్థ్యం,అందుకు తగిన సిబ్బంది, వనరులున్నాయా?తదితర అంశాలు ప్రధానంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అధ్యయనం చేసి చట్టం చేయాలి. చట్టంచేసిన తర్వాత మరోకోణంలో ఆలోచించకుండా త్రికరణశుద్ధిగా అమలుకుకృషి చేయాలి.అంతేకానీ ఓట్ల కోసమో, సీట్ల కోసమో మరే ప్రయోజనం ఆశించో చట్టాలుచేసి చేతులు దులుపుకుంటే నవ్వులపాలవుతారు. ధూమపానం నిషేధం విషయంలో ద్వంద్వ విధానాన్ని అవలంభించడం దురదృష్టకరం. మద్యపానం, ధూమపానం రెండూ మానవ జాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు.ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచి.ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయవనరుగా మలుచుకుంటున్నారు. అయితే ధూమపానం విషయంలో కేంద్ర పాలకులు కొంతలో కొంత చర్యలు తీసుకుంటామని చెప్పడం కొంతవరకు మేలే. మద్యపానం కంటే ధూమపానంప్రజారోగ్యం విషయంలో చాలా తీవ్రమైన నష్టం చేస్తుందనేది వైద్యరంగ నిపుణులే పదేపదే చెప్తున్నారు. చుట్టా,బీడి, సిగరెట్, గుట్కాహుక్కా రూపురేఖ విలాసాల్లో వ్యత్యాసాలే కానీ వాటన్నింటికి మూలంపొగాకే. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు అనారోగ్యంకారణాల్లో ధూమపానం మూడోస్థానం నుంచి రెండోస్థానానికి చేరు కున్నదంటే పరిస్థితి ఏ రకంగా పరిణమిస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. సిగరెట్లు, బీడీలు, చుట్టా కాల్చేవారే కాదు. చుట్టుపక్కల ఉన్న పాపానికి పీల్చేవారిని కూడా కబళిస్తు న్నది. ముఖ్యంగా ఈ పొగతో ఊపిరితిత్తులు, కేన్సర్ మరెన్నో రోగాలకు కేంద్రబిందువని వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందల ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని గుర్తించారు. నేటికీ భారత్‌లో దాదాపు ముప్పైకోట్ల మంది ధూమపానంలో చితికిపోతున్నారు. ప్రతియేడాది సుమారు పధ్నాలుగు లక్షల మంది మృత్యువాతపడుతున్నారు. ఇక రకరకాల గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు ప్రపంచ మానవాళిపాలిట మరణమృదంగంగా మారిప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. పురుషుల్లో వచ్చే కేన్సర్‌లో నలభై శాతానికిపైగా మహిళల్లో పదిహేడు శాతానికిపైగా దాదాపు ఎనభైశాతం ధూమపానమే కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.పొగాకుతో వ్యాధులుసోకి అనా రోగ్యంపాలై దాదాపు కోటికిపైగా కుటుంబాలు కొత్తగా పేదరికంలోకి జారిపోతున్నాయి. మొన్నటి కరోనావైరస్ విస్తరించడానికి ధూమపానం కూడా తనవంతు పాత్రపోషించింది. భారత్‌లో సగటున రోజుకు ఐదువేలమందికి పైగా ఈ వ్యసనానికి అలవాటుపడుతున్నారు.బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై క్రమేపీఅలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. ఈవిషయం అనేక అధ్యయనాల్లో వెలుగుచూడడంతో చిన్నపిల్లలు విరివిగా కొనుగోలు చేసే బిస్కెట్లు,చాకెట్లు, శీతలపానీయాలు లభ్యమయ్యే చోట పొగాకు ఉత్పత్తులు ఏవీ అమ్మకూడదని కేంద్రప్రభుత్వం ఇచ్చిన సూచనలు అనేకరాష్ట్రాలు పట్టించుకోవడం లేదు. పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నియంత్రించేందుకు 2003 లోనే చర్యలు ప్రారంభించారు. బీడీ కట్టలమీద భయం కొల్పే పుర్రెబొమ్మ,శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీచేశారు.పొగతాగడం ఎంతప్రమాదకరమో హెచ్చరిస్తూ సిగరెట్ల డబ్బాలమీద, బీడీకట్టల మీద ముద్రించాలని ఆదేశించారు. ఇందుకు పాలకులను అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం.దీంతో ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ లక్షలాది మంది బీడీకార్మికులు తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తంచేశారు.బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న గిరిపుత్రుల కుటుంబాలకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి.కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా వారికి ప్రత్యామ్నాయం చూపకుండా ఏ పరిస్థితుల్లోనూ ధూమపానాన్ని పూర్తిగా నిషేధించలేరు. మరొకపక్క లక్షలాది మంది పొగాకు సాగుకుపై రైతులు, కూలీలుఆధారపడి ఉన్నారు.అంతేకాదుపొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై వివిధ పన్నుల రూపంలో వేలాది కోట్లాది రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. ధూమపానాన్ని నిషేధిస్తే ఆకుటుంబాలన్నీ జీవనోపాధికోల్పోయి వీధినపడతాయి. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సినబాధ్యత పాలకులపై ఉన్నది.ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు నేటికీ అధికారికంగానే లైసెన్సులిస్తున్నారు. దేశవ్యాప్తంగా మంచినీరు దొరకని గ్రామాలు,ప్రదేశాలున్నాయేమోకానీ సిగరెట్లు,బీడీలు దొరకని గ్రామాలులేవు. ఆదాయంకోసమే ప్రభుత్వం లైసెన్సులిచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క ప్రజారోగ్యాన్ని హరిస్తున్నపొగాకు వినియోగాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలనచేసుకోవాలి. ప్రభుత్వానికి నిజంగా ప్రజారోగ్యాన్ని కాపాడే శ్రద్ధఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి ధూమపానంపై నిషేధం విధించాలి. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం,ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.



ఆడమ్ బెక్

# ప్రజావాక్కు



### జీతాలు సకాలంలో చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పదమూడు లక్షల మంది ఉపాధ్యాయులు,ఉద్యోగులు,కార్మికులు,పెన్షనర్లకు సకాలంలో జీతాలు, పెన్షన్లు అందక నెలసరి జీతాల కోసం, పెన్షన్ల కోసం రోజుల తరబడి ప్రతినెల ఎదురుచూడవలసి వస్తోంది. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారినెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకుపెనాల్టీలు చెల్లించవలసివస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు,ఉద్యోగులు,కార్మికులు, పెన్షనర్లు, వారికుటుంబాలు ప్రతినెల జీతాల కోసం ఎదురుచూడడం నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీ కట్టడం సాధారణ ప్రక్రియ అయిపోయింది. ఈ పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అనిఅందరూ ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలైన 11వ పీఆర్సీ బకాయిలు, 2022 జులై నుంచి ఇప్పటివరకు పెండింగ్ ఉన్నటువంటి మూడు విడతల కరవు భత్యం, గత రెండు సంవత్సరాలుగా చెల్లింపునకు నోచుకొని సంపాదిత సెలవు నగదీకరణ బిల్లులు, భవిష్య నిధిరుణాలు, జీవిత బీమా చెల్లింపులు, తదితర ఆర్థిక ప్రయోజనాలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఆర్థిక ఇబ్బందులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ప్రజాధనం వృథా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్లస్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృథా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సిసి రోడ్లు నిర్మించండి

ఇటు పట్టణాల్లో, అటు పల్లెల్లో వీధులు, రోడ్లు గోతులమయం కావడంతో వర్షం కురిస్తే వాహనచోదకులు, పాదచారులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా స్కూల్ పిల్లలు, వృద్ధులు ఇబ్బందికి గురవుతున్నారు. వీధుల్లో సిసి రోడ్లు నిర్మించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. వెంటనే వాటిని అమలు చేయాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### సామాజిక భద్రత కల్పించాలి

సామాజిక భద్రతలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలకింద దేశంలోని వయోధికులకు వితంతువులకు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు, ఇతరులకువారు ఇతరులపై ఆధారపడకుండా ఉండటానికి సగౌరవంగా జీవనయానం సాగించడం కోసంకొంత మొత్తంప్రతినెల చెల్లిస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఆసరా పథకంకింద ప్రతినెల కొంతమొత్తాన్ని ఏవిధమైన ఆసరా లేని వ్యక్తులకు చెల్లిస్తున్నది. బొగ్గు ఉద్యోగులు దేశీయంగా బొగ్గు డిమాండ్‌ను తీర్చడం, దేశంలోని అన్ని గృహాలను విద్యుదీకరించడానికి దిగుమతిని తగ్గించడం వంటి సవాళ్లను స్వీకరిస్తున్నారు. ఇది ప్రభుత్వం ఆశించిన విధంగా పెరుగుతోంది. బొగ్గుమైనింగ్ చాలా ప్రమాదకరమైన ఉద్యోగం.ఇక్కడ ప్రతిరోజూ మైనింగ్‌పరిస్థితిమారుతుంది.జీవితం ఎల్లప్పుడూ ప్రమాదంలో ఉంటుంది. బొగ్గుగనుల భవిష్యత్తు నిధిపై 2021లో ఉభయ సభలలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికను వివరణాత్మకంగా సమర్పించారు. కానీ ఈ నివేదిక ప్రకారం ఇప్పటికి కూడా కేంద్రప్రభుత్వం తగుచర్యలు తీసుకొనడం లేదు.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### గీతకార్మికులను ఆదుకోవాలి

కొన్ని వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి. దీనినే నమ్ముకొని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. పల్లెల్లో ఈ వృత్తిని నమ్ముకుని ఎక్కువగా ఉన్నారు.పూర్వం ఈవృత్తికి గౌరవమర్యాదలు మెండుగా ఉండేవి. నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్ని కాపాడలేకపోవటమే కాక గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. నేటి గీతకార్మికుల స్థితిగతులు ఛిద్రమై, అస్తవ్యస్తంగాఉన్నాయి.గౌడకులవృత్తి అధమపాతాళంలో పడిపోయింది. అనాదిగా వస్తున్న గీతవృత్తిని సవ్యంగా చేసుకునే విధంగా ప్రభుత్వాలు వృత్తిరక్షణ కల్పించాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ధరల పట్ల అప్రమత్తత అవసరం

దేశీయంగా పంచదార ధరలు పెరుగుతుండడం పట్ల ప్రభుత్వం అప్రమత్తంకావాలి. అతివృష్టి, అనావృష్టిల కారణంగా ఇసారి చెరకు ఉత్పత్తి 30 శాతం తగ్గిందని, ఈ ప్రభావం రాబోయే రోజులలోపంచదార ధరలపై గణనీయంగా పడుతుందని క్రిసిల్ రిపోర్టు ప్రకటించింది.ఇప్పటికే కిలో ఒక్కింటికి గత రెండు నెలలో 10-15 శాతం దాకా ధరలు పెరిగాయి. అదను చూసుకొని దళారులు పంచదార అక్రమ నిల్వలకు పాల్పడుతూ ధరలు పెంచే యోచనలో ఉన్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడొద్దు!

**చదివిన చదువులకు తగినట్లుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారి వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితుల్లో కూలికి వెళ్లినా అలవాటు లేక కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పని చేసే శక్తి ఉంది, ఉన్నంతలో కొద్దో గొప్పో మేధాశక్తి ఉంది, కష్టపడి పని చేయాలని ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక అసంతృప్తితో అల్లాడిపోతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ధర్మాధర్మాలు తెలియవని కాదు ఒకటి ఒంటబట్టడం లేదు మరొకటి వదిలిపెట్టడం లేదన్నట్టుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశంలో కోట్లాది మంది యువతీ యువకులు నిరాశానిస్పృహలతో నీరసించిపోతున్నారనేది పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవలసిన చర్యల గురించి కూడా పెద్దలకు క్షుణ్ణంగా తెలుసు. కానీ ఆ వైపు త్రికరణ శుద్ధిగా అడుగులు వేయలేకపోతున్నారేమోనని అనిపిస్తున్నది. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయే ఎన్నికల గురించి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మధన పడుతుంటారు. ఆధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు, ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాళాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర అత్యంత కీలకమైందని నేతలు వక్కాణిస్తున్నారు. అంతేకాదు కాగితాలపై కలాల విన్యాసంతో సిద్ధించేవి కావని పల్లె పల్లెలో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా యువజనులందరూ కృషి చేస్తేనే ఉజ్వల భవిష్యత్తు సుసాధ్యమని పాలకులు సెలవిస్తూనే ఉంటారు. ఇందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టారు. మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ప్రధానంగా విద్యావిధానాల్లో మార్పులు చేయవలసిన అవసరం ఉందని స్పష్టంగా తెలుసు. చాలా మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండా పోతున్నది. ఇంజినీరింగ్ అభ్యసించిన విద్యార్థులెందరో ఆ చదువులతో సంబంధం లేని హోమ్‌గార్డు, పోలీసు ఇతర ఉద్యోగాలకు వెళ్తున్నారు. ఒకరిద్దరు కాదు, వేల సంఖ్యలో ఈ నియామక పరీక్షలకు హాజర య్యేందుకు సిద్ధమవుతున్నారు. ఆ ఉద్యోగాల కోసం లక్షలు ఖర్చుపెట్టేందుకు కూడా ఎగబడుతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. దళారుల చేతిలో మోసపోయిన వారెందరో ఉన్నారు.అసలు ప్రభుత్వ ఉద్యోగమనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది.ఆ ప్రభుత్వ కొలువులో చేరితే ఆ వ్యక్తికే కాదు ఆ కుటుంబానికే ఆర్థిక సెక్యూరిటీతోపాటు అన్ని సౌకర్యాలు లభిస్తాయనే ఆశలు పెరిగిపోయాయి. తెలంగాణా ప్రభుత్వం మొట్టమొదటిసారిగా దాదాపు లక్షప్రభుత్వ ఉద్యోగాలకు శ్రీకారం చుట్టడం లక్షలాదిమంది నిరుద్యోగుల్లో ఆశలు పెంచాయి. దీంతో గ్రామాల్లో వున్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపట్టారు.దీన్ని సొమ్ము చేసుకునేందుకు కొన్నికోచింగ్ సెంటర్లు తమ శక్తికొలదీ ప్రయత్నాలు చేసాయి,చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమయ్యేకొద్దీ ఈ కోచింగ్ సెంటర్లకు అంతగా లక్ష్మీ ప్రసన్నం ఉంటుంది. ఏది ఏమైనా ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా దళారుల ప్రమేయం లేకుండా ఉద్యోగాల ఎంపిక పూర్తి చేస్తామని పాలకులు ప్రయత్నాలు చేయలేదని చెప్పడం లేదు. అయితే శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు దళారుల ఏదో ఒక రూపంలో ఎక్కడో ఒకచోట తమ హస్తలాఘవం ప్రదర్శిస్తూనే ఉంటారు.బయటపడి పట్టుబడుతూ కేసులను తప్పించుకొనేందుకు చేయని ప్రయత్నం అంటూ ఉండదు. వెలుగు చూడకపోతే ఆ ప్రశ్నాపత్రాలు అమ్ముకొని లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకొని రారాజుల్లా వెలిగిపోతుంటారు. ప్రశ్నాపత్రాల వ్యాపారం ఇప్పటికిప్పుడు మొదలు కాలేదు.ఏనాటి నుండే జరుగుతున్నది.ఇంటర్ విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించే ఎంసెట్ పరీక్షా పత్రాలు ఎన్నిసార్లు లీక్ అయ్యాయో చెప్పలేం. రైల్వే రిక్రూట్‌మెంట్ పరీక్షలు, ఉత్తర భారతదేశంలో ఎన్నో ఉద్యోగ నియాకాలకు సంబంధించిన పరీక్షాపత్రాలు లీక్‌అయిన సందర్భాలెన్నో ఉన్నాయి.కానీ అత్యంత ప్రతిష్టాకరమైన గ్రూప్-1 పరీక్షలు లీక్ కావడం, పరీక్షలు రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహించడం, నిర్వహకాలోపాలు కారణంగా మళ్లీ ఆ పరీక్షలను న్యాయస్థానం రద్దు చేయ డం మాత్రం దేశచరిత్రలో బహుశా ఇదే మొదటిసారి కావచ్చు.దేశంలో సివిల్స్ తరువాతస్థానం గ్రూప్-1దేననిచెప్పొచ్చు. అందులో అత్యధిక మార్కులతో విజయం సాధించి అటురెవెన్యూ శాఖలో కాని పోలీసుశాఖలో కానీ ఉద్యోగం సంపాదించాలనేది నిరుద్యోగులకు ఒక జీవిత స్వప్నం.దాన్నీ సాఫల్యం చేసుకొనేందుకు కొందరు యువతీ యువకులు పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఏళ్ల తరబడి శిక్షణ పేరుతో రాత్రింబవళ్లు ఇల్లు ఒళ్లు మరిచి చదివే లక్ష్యంగా చివరకు కొందరు నిరుద్యోగులు

## ఒక్క మాట

ఆరోగ్యాన్ని పణంగా పెట్టిన వారు ఉన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా 2022 ఏప్రిల్‌లో గ్రూప్ 1 నోటిఫికేషన్ 503 పోస్టులకు జారీ అయింది. దాదాపు మూడు లక్షల ముప్పై వేల మంది దరఖాస్తు చేశారు. వారికి గత ఏడాది అక్టోబరు 16న గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు రెండు లక్షల ఎనభైఆరు వేలమంది అభ్యర్థులు హాజరు కాగా ఫలితాల అనంతరం మెయిన్స్‌కు ఇరవై ఐదువేల యాభై మందిని మాత్రమే ఎంపిక అయ్యారు. ఈ దశలో పరీక్షా ప్రశ్నాపత్రాలు లీక్ అయినట్లు వెలుగు చూసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరీక్షను నిర్వహించిన తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో పని చేస్తున్న కొందరు ఉద్యోగులే ఈ లీకులో కీలకపాత్ర వహించారని ఆరోపణలు వచ్చాయి. దర్యాప్తు లోతుకు వెళ్లేకొద్దీ విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి.కోట్లాది రూపాయలు చేతులుమారాయి. ఇంకా దర్యాప్తు జరుగుతూనే ఉంది. ఇప్పటివరకు వంద మందికి పైగా దీనికి బాధ్యులైన వారిని, పేపర్లు కొని పరీక్షలు రాసినవారిని పోలీసులు అరెస్టు చేసారు.దీంతో పరీక్షలు రద్దు చేసారు. మళ్లీ రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తానికి ఎవరో చేసిన నేరానికి తాము శిక్ష అనుభవిస్తున్నామని ఈ లక్షలాదిమంది నిరుద్యోగులు బాధపడుతూనే మళ్లీపరీక్షలకు సమాయత్తమై రాసారు.అయితే పరీక్షల నిర్వహణ సమయంలో నిబంధనలు పాటించలేదని అవకతవకలు జరిగాయని పరీక్షను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులే కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరి పిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జివారి వాదనలతో ఏకీభవిస్తూ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని తీర్పునిచ్చింది. దీంతో ఒక్కసారిగా నిరుద్యోగులు నిరాశానిస్పృహాల్లో మునిగిపోయారు. టీఎస్‌పీఎస్‌సీ సింగిల్ జడ్జ్ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టు బెంచిని ఆశ్రయించింది. హైకోర్టు డివిజన్ బెంచి కూడా సింగిల్‌జడ్జి ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఇప్పుడు ప్రభుత్వ టీఎస్‌పీఎస్‌సీ సుప్రీం కోర్టును ఆశ్రయించే విషయం పరిశీలిస్తున్నట్లు సమాచారం. మళ్లీ పరీక్షలకు సిద్ధం కావడమంటే నిరుద్యోగుల పరిస్థితి ఎలా వుంటుందో అర్థంచేసుకోవచ్చు.ఇప్పటివరకు ఇన్ని అవకతవకలకు కారణమైన టీఎస్‌పీఎస్సీ పెద్దలపై చర్యలు తీసుకోకపోవడంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏదిఏమైనా నిరుద్యోగుల విషయంలో ఎంతో కీలకమైన గ్రూప్ 1 పరీక్షల్లో రెండు సార్లు వైఫల్యం చెందడం మాత్రం ఏ కోణంలో చూసినా సమర్థనీయం కాదు. ఇలాంటివి నిరుద్యోగుల్లో అసంతృప్తి,ఆవేదనలు పెంచుతున్నాయి. ఉన్నత చదువులు అభ్యసించిన యువతీ యువకులే కాదు నిరక్షరాస్యులు కూడా నిస్పృహకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో వున్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగినట్లుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారి వ్యవ సాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో విధిలేని పరిస్థితు ల్లో కూలికి వెళ్లినా అలవాటు లేక కష్టం చేయలేక దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది ఉన్నంతలో కొద్దో గొప్పో మేధాశక్తి ఉంది, కష్టపడి పని చేయాలని ఉత్సాహం వుంది. సంఘంలో తమకు స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా ఈ ప్రశ్నాపత్రాల లీకులు నిరుద్యోగుల లేత మనసులను గాయపరుస్తున్నాయి. సమాజంపై ప్రేమ, అభిమానం వున్న యువతీ యువకుల్లో కొందరు పగ, ద్వేషంతో రగిలిపోతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడేవారు కూడా లేకపోలేదు.ఇక తల్లిదండ్రుల పరిస్థితి అగమ్యగోచరం. తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి ఏళ్లతరబడి తమ బిడ్డలకు శిక్షణల కోసం వ్యయం చేస్తున్న ఆ తల్లిదండ్రుల మానసిక వేదన ఎలా ఉంటుందో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఇందుకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకునే సాహసం చేయలేకపోతున్నది. అందుకు కారణాలు ఎన్నో ఉన్నాయి.ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. పరీక్ష నిర్వహణలో ఉద్యోగాల నియామకాల్లో త్రికరణ శుద్ధిగా అవినీతికి, అవకతవకలకు అవకాశం లేకుండా త్రికరణ శుద్ధిగా వ్యవహరించే ప్రయత్నం చేయాలి. ఏ కోణంలో చూసినా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# సామాజిక న్యాయానికి బాట వేసిన బీహార్

డాక్టర్ తిరునహరి శేషు

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా చేపట్టిన బీహారీ జాతి ఆధారిత గణన నివేదికను అక్టోబరు రెండున గాంధీ జయంతి నాడు విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం మొత్తం 13.07కోట్ల బీహార్‌జనాభాలో ఓబిసిలు 3.50 కోట్లు (27 శాతం) ఎంబిసిలు 4.70 కోట్లు (36 శాతం) అంటే ఇతర వెనుకబడిన తరగతులు అత్యంత వెనుకబడిన తరగతులు మొత్తం జనాభాలో 63శాతంగా ఉన్నారు. ఎస్సీలు 2.6 కోట్లు (20 శాతం) ఎస్టీలు 22 లక్షలు (1.6 శాతం) ఇతరులు 15.5 శాతంగాఉంటే మతలవారీగా హిందువులు 81.99శాతం ముస్లిం మైనార్టీలు 17.7 శాతంగా ఉన్నారు. బీహార్‌లోని మొత్తం 38 జిల్లాల్లో మొదటి దశలో జనాభాకు సంబంధించిన వివరాలు రెండవ దశలో జనాభా ఆర్థికసామాజిక అంశాలను సేకరించారు.ఒక రాష్ట్రం ఇంతసవివరమైన జనాభా లెక్కలను సేకరించడం స్వతంత్ర భారతచరిత్రలో ఇదే ప్రథమం.సహజంగాజనాభా లెక్కలు సేకరించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే కానీ సామాజిక ఆర్థిక న్యాయమే లక్ష్యంగా అన్ని అవాంతరాలను కోర్టుల అవరోధాలను అధిగమించి బీహార్ రాష్ట్రప్రభుత్వం కులాల ఆధారంగా జనాభాలెక్కలు సేకరించడం ఒక సామాజిక విప్లవాత్మక ప్రయోగంగానే చెప్పాలి. బ్రిటిష్ పాలనా కాలంలోనే 1881 నుండి దేశంలో ప్రతి పదిసంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను సేకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.1931 వరకు జనగణనలో భాగంగా కులగణన చేపట్టేవారు కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుండి2011 వరకు జనాభా లెక్కలను సేకరించినా కులాలను గడించడం ఎస్సీ,ఎస్టీలకు మాత్రమే పరిమితం చేశారు.2011లో జనాభా లెక్కల సేకరణలో భాగంగా సోషియో ఎకనామిక్ క్యాస్ట్ సెన్సెస్‌ని సేకరించినా సమాచారం సమగ్రంగా లేదని కులాల వారి జనాభాను బయట పెట్టలేదు. దశాబ్దాలుగా బలహీనవర్గాలు ఇతర వెనుకబడిన వర్గాలవారు జనాభాల లెక్కల్లో కులగణనను కూడా చేపట్టాలని ప్రభుత్వాలనుడిమాండ్ చేస్తున్నా కులగణనకు పార్టీలుగా మద్దతిచ్చినా ప్రభుత్వాలుగా కులగణనను చేపట్టకపోవడం శోచనీయం.కానీ సామాజికన్యాయ సిద్ధాంతానికి కట్టుబడి బీహార్ ప్రభుత్వం తమ రాష్ట్ర జనాభాలో ఏ కులం, ఏవర్గం జనాభా ఎంత? వారి ఆర్థిక స్థితిగతులను కూడా లెక్కించడం జనగణనలో ఒక కొత్తఒరవడిని సృష్టించినట్లే. బీహార్‌తోపాటు మరొక నాలుగురాష్ట్రాలు ఒడిశా, హర్యానా, మధ్యప్రదేశ్,మహారాష్ట్రలు కూడా కులగణనకి పూనుకోవడం ఆహ్వానించదగిన పరిణామమే. ఈరాష్ట్రాలు చూపిన మార్గంలోనే దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేయడం ద్వారా మెజార్టీవర్గ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొన వారి డిమాండ్‌ని నెరవేర్చినట్లు అవుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన ఈ ఏడు దశాబ్దాల కాలంలో కుల ఆధారిత జనాభా లెక్కల సేకరణ చేపట్టకపోవడం వలన జనాభాలో అత్యధిక శాతం జనాభాకల ఇతర వెనుకబడిన కులాల సామాజిక,ఆర్థిక స్థితిగతులను అంచనా వేయలేకపోయాం కాబట్టి జనగణనలో బలహీనవర్గాల కులగణనను కూడా చేపట్టాలని వెనుకబడిన తరగతులు డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేపట్టడం వలన ఏ కులం,ఏవర్గం జనాభా ఎంతో అంచనావేయడం వలన అసమానతలస్థాయిన తెలుసుకోవడమేకాదు ప్రభుత్వవిధానాలరూపకల్పనికి నిధులు కేటాయింపునకు సంక్షేమ పథకాల అమలుకి వనరుల పంపిణీకి విద్యాఉద్యోగాలలో రిజర్వేషన్లు మెరుగ్గా అమలు చేయడానికి అర్హులైనవారికి ప్రభుత్వ పథకాలను అందచేయడానికి అసలైనవెనుకబడిన వారిని గుర్తించడానికి కులగణన సహాయపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెజార్టీప్రజల ప్రయోజనాలను కాపాడటానికి కులగణన దోహదపడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. దేశంలో 2600 ఇతర వెనుకబడిన కులాలు ఉంటే వాటిలో 37శాతం కులాలు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు పొందలేదని జస్టిస్ రోహిణి కమిటీ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి తన నివేదికను అందచేసింది. కనీసం కులగణనతోనైనా మా వెనుకబడితనం ప్రపంచానికి తెలుస్తుందని బలహీనవర్గాలు ఆశిస్తున్నాయి.కాబట్టి బీహార్ బాటలోనే ఇతరరాష్ట్రాలు, భారతప్రభుత్వం కూడా కులగణనను చేపట్టి సామాజిక,ఆర్థికన్యాయానికి కృషి చేయాలి.●

# పడకేసిన సర్కారు వైద్యం

ఐ.ప్రసాదరావు

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం మహారాష్ట్రలోని నాందేడ్, థానే వంటి పట్టణాల ప్రభుత్వ ఆస్పత్రుల్లో పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడుతూ ఉండటం చూస్తుంటే దేశంలో ప్రభుత్వ వైద్యరంగం ఎంత బలహీనంగా ఉందో తెలుస్తుంది. గతంలో కరోనా కాలంలో కూడా దేశవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యరంగం నాసిరకంగా ఉందని బహిర్గతం అయినా, అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు కానీ వైద్యరంగానికి సరైన ప్రాధాన్యత, నిధులు,మౌలిక సదుపాయాలు, సరిపడా డాక్టర్లు, నర్సులు,ఆస్పత్రులు, మందులు సమకూర్చుకోలేకపోవడంతో వందల సంఖ్యలో రోగుల ప్రాణాలుగాల్లో కలిసిపోతున్నాయి.ఏ దేశమైనా అభివృద్ధి సాధించాలి అంటేవిద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి అని ప్రపంచంలో చాలా దేశాలు గుర్తించి ముందుకు సాగుతున్నా,మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకులు మాత్రం ఓట్లు దండుకునే పథకాలకే ప్రాధాన్యం ఇవ్వడం హాస్యాస్పదం. ప్రపంచంలో నెదర్లాండ్స్, బ్రిటన్, జర్మనీ వంటి దేశాల్లో ప్రభుత్వ వైద్య రంగం బలోపేతంగా ఉంది. హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించారు. దీనికితోడు నార్డిక్ దేశాలు మానవాభివృద్ధి సూచికల్లో గత దశాబ్దకాలంగా ముందు వరుసలో ఉండటానికి ప్రధాన కారణం విద్యావైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడమే అని తేటతెల్లమైంది.దీనికి విరుద్ధంగా మనదేశంలో ఈ రెండు రంగాల్లో భారీ ఎత్తున కార్పొరేట్స్ ప్రవేశించారు. ప్రైవేటీకరణను ప్రభుత్వాలు ప్రోత్సహించడం గమనార్హం. దీంతో ముఖ్యంగా దేశంలో పేదవర్గానికి చెందిన వారికి ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన వైద్యం, వసతులు, మందులు దొరక్క మృత్యువాతపడుతున్నారు. ఆయుష్మాన్ భవ, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అమలు చేస్తున్నా పేదలకు, బడులు, బలహీన గిరజనులకు అందరికీ వైద్యం అందుబాటులో లేక అనారోగ్యాలు సోకినప్పుడు ఊపిరిలు గాల్లో కలిసిపోతున్నాయి. నేటికీ అనేక గిరిజన ప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో సరైన రహదారులు, ప్రయాణ సౌకర్యాలు లేకపోవడంతో డోలీల్లో అనారోగ్యవంతులను, గర్భిణీ స్త్రీలను మోసుకుంటూపోతున్న సంఘటనలు కోకొల్లలుగా కనపడుతున్నాయి. కొన్ని సమయాల్లో దారిలో ప్రాణాలు కోల్పోవడం మరికొన్ని సందర్భాల్లో దారిలోనే, రోడ్డుపక్కన ప్రసవాలు జరుగుతున్న వైనం ఈ 76 సంవత్సరాల స్వతంత్ర భారత్‌లో మనం సాధించిన ప్రగతి విశ్లేషణ చేసుకోవాలి. దేశ ప్రజలకు అవసరమైన విద్య,వైద్యం, తిండి, గుడ్డ, గూడు సమకూర్చడంలో ఇప్పటివరకూ పాలించిన పాలకులు తమ పాలనపై ప్రోగ్రెస్ రిపోర్డు పారదర్శకంగా ప్రజల



ముందర ఉండాలి. లోపాలు సరిచేసుకుంటూ ముందుకు సాగాలి. అంతేగానీ ఎన్నికల ముందు ధరలు తగ్గించడం, కొత్త కొత్త పథకాలు ప్రకటించి ప్రజలను మోసం చేయడం మానుకోవాలి. వందే భారత్ రైళ్లు ఎవరికి లాభం? అభివృద్ధి ముసుగులో పేదలకు అన్యాయం చేయడమే కదా? ప్యాసింజర్ రైళ్లు రద్దు చేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు తగ్గించడం ఏమీ ఈ దుర్నీతి. కార్పొరేట్ వ్యక్తులకు ప్రోత్సాహం పేరుతో భారీఎత్తున రాయితీలు ఇవ్వడం మానుకోవాలి.ప్రస్తుతం దేశంలో ప్రజలకు సరిపడే వైద్యులు, నర్సులు ఆస్పత్రులు మందులు ఉన్నాయా? ఇంకా ఎంత అవసరం బేరీజు వేసుకుని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలి.వైద్య కళాశాలల సంఖ్య పెంచాలి. తక్కువ ఖర్చుతో కూడిన మందుల ఉత్పత్తి చేపట్టాలి. ముఖ్యంగా మౌలిక సదుపాయాలు వసతులు ఏర్పాటు చేయాలి. పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పరిసరాల పరిశుభ్రతకు అందరూ కలిసి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కాలుష్య నియంత్రణ చేపట్టాలి. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు మొక్కుబడిగా చేపట్టరాదు. వైద్య సిబ్బందికి తగు శిక్షణ, ఆధునిక సౌకర్యాలు సమకూర్చాలి. ముఖ్యంగా మానవ వనరుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పారా మెడికల్ సిబ్బంది, ఆశా వర్కర్లు, పారిశుధ్య యంత్రాలు కొనాలి. ముఖ్యంగా అన్ని కేటగిరీ ఉద్యోగ, కార్మికులకు నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. సీజనల్ వ్యాధులపై ముందుగా అవగాహన, చైతన్య కల్పించాలి. ఈగలు, దోమలు నియంత్రణకు చర్యలు చేపట్టాలి. మురుగు కాల్వలు తరచూ శుభ్రం చేయాలి. డ్రైయినేజీ నీరు, వర్షం నీరు నిల్వలేకుండా చూడాలి. ప్రజలు కూడా తమ తమ పరిసరాల్లో,పనిచేసే ప్రాంతాల్లో పరిశుభ్రతకు అందరూ కలిసి కృషిచేయాలి. ముఖ్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగంలో ప్రైవేటీకరణకు స్వస్తిపలకాలి.బడ్జెట్లో నిధులు ఎక్కువగా కేటాయించి ఖర్చు చేయాలి. వైద్య పరిశోధనకు, రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్లో నిధులు పెంచాలి. ఫార్మాస్యూటికల్ కంపెనీలకు అవసరమైన ముడి సరుకు ఇక్కడే తయారు చేసుకునే విధానాలు రూపొందించుకోవాలి. ప్రజలందరికీ ఆరోగ్యం గురించి అవగాహన కల్పించాలి. దేశంలో చాలా మంది ప్రజలు తమతమ ఆదాయంలో ఎక్కువ భాగం విద్యావైద్యం కోసం ఖర్చు చేయడం వల్ల వారివారి ఆర్థిక పరిస్థితి క్షీణించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.దేశం వెనుకబడిపోతుంది.ఇకనైనా పాలకులు ఆరోగ్య భారత్ ద్వారానే భారత్ సుస్థిర అభివృద్ధి సాధిస్తుందని భావించి, తగురీతినా భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలి. పైపైసంఖ్యలు, ర్యాంకులు, నాలుగు రహదారులు, ఆరు విమానాశ్రయాలు, పదిబహుళ అంతస్తుల భవనాలు అభివృద్ధి అని అనుకుంటే పొరపాటే అవుతుంది. ఇది వాస్తవం కూడా.●

# సిక్కింలో వరదలతో భారీ ప్రాణనష్టం



## డ్యామ్ నిర్మాణంపై సిఎం సంచలన కామెంట్లు

**గ్యాంగ్‌టక్, అక్టోబరు 6:** ఈశాన్య రాష్ట్రం సిక్కింలో సంభవించిన ఆకస్మిక వరదల్లో మృతుల సంఖ్య 40కి చేరుకోగా వారిలో 22 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. అదేవిధంగా 22 మంది ఆర్మీ అధికారులు సహా గల్లంతయిన వారి సంఖ్య 98కి పెరిగింది. ఈ నేపథ్యంలో వరదలపై సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నాసిరకం నిర్మాణం కారణంగా సిక్కింలోని చుంగుతాంగ్ డ్యామ్ కొట్టుకుపోయిందన్నారు. కాగా, సిక్కిం సిఎం ప్రేమసింగ్ తమాంగ్ మాట్లాడుతూ డ్యామ్ నిర్మాణం సరైన పద్ధతిలో జరగలేదు. ఫలితంగా ఇది కొట్టుకుపోయింది. రాష్ట్రం ఉత్తరభాగంతో మిగిలిన ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి. క్లౌడ్‌బర్స్టింగ్ కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో డ్యామ్ పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. 1200 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్ట్ కూడా వరదల కారణంగా కొట్టుకుపోయినట్లు స్పష్టం చేశారు. ఇది సిక్కిం రాష్ట్రానికి భారీ నష్టాన్ని కలిగించిందని చెప్పుకొచ్చారు. రోడ్లు కొట్టుకుపోయాయి. వంతెనలు ధ్వంసమయ్యాయి. తీస్తాపై 13 వంతెనలు కొట్టుకుపోయాయని తమాంగ్ వివరించారు. ఇదిలా ఉండగా ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు సైజు గత 30 ఏళ్లలో మూడు రెట్లు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. తాజాగా చుంగుతాంగ్ డ్యామ్‌కు గండిపడిన సమయంలో లోనాక్ సరస్సు నుంచి పూర్తి నీరు డ్యామ్‌లోని చేరలేదు. ఈ సరస్సులో ఇంకా నీరు ఉన్నట్లు శాటిలైట్ ఫొటోలు వివరిస్తున్నాయి ఈ నీరు కూడా డ్యామ్‌లోకి చేరితే పెనువిపత్తు చోటు చేసుకునేదని నిపుణులు చెబుతున్నారు. సిక్కింలో ఇలాంటి సరస్సులు మొత్తం 14 వరకు ఉన్నాయి. వీటిల్లో కుంభవృష్టిలు, భారీ మంచుపెళ్లలు విరిగిపడినా ఇవి గట్లు తెంచుకుని ఊళ్లపై పడతాయి. లోనాక్ సరస్సు ప్రదేశం సెస్మిక్ జోన్‌లో ఉండటంతో భూకంపాల కారణంగా ఇది లీకయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# స్నేహితులకు సమస్యలు వద్దనే భారత్‌కు రాలేదు: పుతిన్




**సోచి, అక్టోబరు 6:** భారత్, రష్యా మధ్య విభేదాలు సృష్టించేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. అయితే ఢిల్లీ ప్రభుత్వం తమ పౌరుల ప్రయోజనాల కోసం స్వతంత్రంగా పనిచేస్తోందని, అందువల్ల పశ్చిమ దేశాల కుతంత్రాలు ఆ దేశంపై పనిచేయవన్నారు. సోచి నగరంలోని రష్యన్ బ్లాక్ సీ రిసార్ట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పుతిన్ పాల్గొని కీలక ప్రసంగం చేశారు.ప్రపశ్చిమ దేశాలు తమ గుత్తాధిపత్యాన్ని అంగీకరించని ప్రతి దేశాన్ని శత్రువుగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ సహా అన్ని దేశాలు ప్రమాదంలోనే ఉన్నాయి. కానీ భారత ప్రభుత్వం తమ దేశ ప్రజయోనాల కోసం స్వతంత్రంగా పనిచేస్తోంది. అది స్వతంత్ర దేశం. అందువల్ల రష్యా నుంచి ఢిల్లీకి దూరం చేసే ప్రయత్నాలు, అర్థం లేని చర్యలే' అని పుతిన్ పశ్చిమ దేశాలపై విమర్శలు గుప్పించారు. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్య నేపథ్యంలో మాస్కో నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా, ఐరోపా సమాఖ్య వంటి పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. అయినప్పటికీ భారత్ రష్యా నుంచి చౌక ధరకు చమురు దిగుమతి చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఢిల్లీ నిర్ణయాన్ని కొన్ని దేశాలు తప్పుబట్టాయి. ఈ పరిణామాలపైనే పుతిన్ స్పందిస్తూ పశ్చిమ దేశాలను దుయ్యబట్టారు. ఇక భారత్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన జి20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశంతో పాటు దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు హాజరుకాకపోవడంపై పుతిన్ తాజాగా స్పందించారు. తన వల్ల ఆ సదస్సులు 'పొలిటికల్ షో'గా మారకూడదనే తాను ఆ సమావేశాలకు గైర్హాజరైనట్లు తెలిపారు. 'సమావేశాల సమయంలో నా స్నేహితులకు ఎందుకు సమస్యలను సృష్టించాలి?' అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీపై పుతిన్ మరోసారి ప్రశంసలు జల్లు కురిపించారు. మోడీ నాయకత్వంలో భారత్ మరింత బలంగా అభివృద్ధి చెందుతోందని కొనియాడారు. రష్యా మాదిరిగానే భారతీయులు కూడా ప్రపంచవ్యాప్తంగా తమ ముద్ర వేస్తున్నారని ప్రశంసించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు పాల్పడినందుకుగానూ ఈ యేడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీచేసిన విషయం విదితమే. దీంతో ఐసిసి సభ్య దేశాల్లో ఆయన పర్యటిస్తే అరెస్టు చేసే అవకాశాలుంటాయి. అందుకు ఆయన రష్యా నుంచి ఏ దేశానికి వెళ్లట్లేదు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 39

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 39 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,243కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,846 మంది కోలుకోగా 363మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,034కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,668కి చేరగా, 80,23,006 మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,325కి చేరింది. అందులో 68,35,256 మంది కోలు కున్నారు. 72,043మంది మరణించారు.

# ప్రిగోజిన్ శరీరంలో గ్రెనేడ్ శకలాలు.. పుతిన్ వెల్లడి



**మాస్కో, అక్టోబరు 6:** రష్యాకు చెందిన కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ బాస్ ప్రిగోజిన్ మరణం దర్యాప్తుపై తొలసారి ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ బహిరంగంగా స్పందించారు. విమాన ప్రమాద అనంతరం ప్రిగోజిన్ సహా దానిలో ప్రయాణిస్తున్న వారి శరీరాల్లో గ్రెనేడ్ శకరాలు లభించాయని వెల్లడించారు. పుతిన్ తన వార్షి సమావేశం సందర్భంగా విలేకర్లకు ఈ విషయాన్ని వెల్లడించారు. ఆగస్టులో మాస్కో-సెయింట్ పీటర్స్ బర్గ్ మధ్యలో ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోయింది. అతడి వాగ్నర్ దళం రష్యా సైనిక నాయకత్వంపై తిరుగుబాటు చేసిన కొన్ని నెలల్లోనే ఈ ఘటన చోటు చేసుకొంది. ఈ ఘటనలో క్రెమ్లిన్ హస్తం ఉందని పశ్చిమ దేశాలు ఆరోపించాయి. కానీ తాజాగా పుతిన్ మాత్రం విమానం బయట నుంచి దాడి జరగలేదని వెల్లడించారు. ఈ విషయాన్ని తనకు దర్యాప్తు కమిటీ అధిపతి కొన్నాళ్ల క్రితం వాలిదాయ్ డిస్కషన్ క్లబ్‌లో వెల్లడించారన్నారు. ప్రిగోజిన్ సహా మిగిలిన వారి శరీరాల్లో గ్రెనేడ్ శకలాలు కనిపించాయన్నారు. కుట్ర కోణం సహా అన్ని రకాలుగా దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు. మరోవైపు పుతిన్ ఈ దర్యాప్తు బృందం తీరును కూడా తప్పుబట్టారు. మృతులకు మద్యం, డ్రగ్ టెస్టులు నిర్వహించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు ఐదు కిలోగ్రాముల కొకైన్‌ను గతంలో వాగ్నర్ కార్యాలయం నుంచి స్వాధీనం చేసుకొన్న విషయాన్ని వెల్లడించారు. 'ఆల్కహాల్ కోసం రక్త పరీక్ష చేయలేదు. గతంలో తిరుగుబాటు తర్వాత సెయింట్ పీటర్స్ బర్గ్ ఆఫీస్‌లో ఎఫ్‌ఎస్‌బి తనిఖీలు నిర్వహించింది. ఆ సమయలో 10 బిలియన్ రూబుల్స్, ఐదు కిలోల కొకైన్‌ను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు' అని పుతిన్ గుర్తు చేశారు. ప్రిగోజిన్ మరణం తర్వాత ఓ సందర్భంలో అతడి గురించి మాట్లాడుతూ జీవితంలో చాలా తప్పులు చేసినా, లక్ష్యాలను సాధించిన వ్యక్తిగా అభివర్ణించారు. అణు శక్తితో దూసుకెళ్లే సరికొత్త క్రూజ్ క్షిపణిని తాము విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెల్లడించారు. అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంధించిన అంతర్జాతీయ ఒడంబడిక నుంచి తాము వైదొలిగే అవకాశాలు ఉన్నాయని కూడా తెలిపారు. దాదాపు 30యేళ్ల తర్వాత అణ్వాయుధ పరీక్షలు నిర్వహించే అంశాన్ని కొట్టిపారేయలేమని వెల్లడించారు. బురెవెస్ట్‌నిక్ క్రూజ్ క్షిపణి రేంజి కొన్ని వేల మైళ్లు ఉంటుందన్నారు. అదే సమయంలో రష్యా అణుశక్తిని మరోసారి ప్రపంచానికి గుర్తుచేశారు. తమ దేశంపై దాడి జరిగితే, వందల కొద్ది క్షిపణులు ఏకకాలంలో గాల్లోకి లేచి ఒక్క శత్రువు కూడా మిగలకుండా వేటాడతాయని హెచ్చరించారు.

# టీచర్‌పై కాల్పులు జరిపిన విద్యార్థులు

### ఇంకా కాల్పులు జరుపుతాం

### వీడియోలో విద్యార్థుల బెదిరింపు!

**లక్నో, అక్టోబరు6:** ఇద్దరు విద్యార్థులు ఒక టీచర్‌పై తుపాకీతో కాల్పులు జరిపారు. తాము గ్యాంగ్‌స్టర్లమని పేర్కొన్న ఆ యువకులు ఆ టీచర్‌పై ఇంకా 39 సార్లు కాల్పులు జరుపుతామని వీడియోలో బెదిరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖండౌలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మలుపూర్‌లో సుమిత్‌సింగ్ అనే వ్యక్తి ఒక కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. అతడి కోచింగ్ సెంటర్‌లో చదివిన ఇద్దరు విద్యార్థులు ఆ టీచర్‌ను బయటకు పిలిచారు. వెంట తెచ్చిన గన్‌తో ఆయనపై కాల్పులు జరిపారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. కాలికి బుల్లెట్ గాయమైన టీచర్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు టీచర్ కాలుపై కాల్పులు జరిపి పారిపోయిన విద్యార్థులు అనంతరం ఒక రీల్ చేశారు. తమను తాము గ్యాంగ్‌స్టర్‌గా అందులో పేర్కొన్నారు. ఆరు నెలల తర్వాత తిరిగి వస్తా. ఆ టీచర్‌ను 40 సార్లు కాల్చుతా, ఇంకా 39 బుల్లెట్లు మిగిలి ఉన్నాయి అని ఒక విద్యార్థి అందులో పేర్కొన్నాడు. కాగా ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. టీచర్‌పై కాల్పులతో పాటు బెదిరింపు వీడియోపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముంబయిలో ఘోర అగ్నిప్రమాదం ఏడుగురు సజీవ దహనం



**ముంబై, అక్టోబరు 6:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. గోరేగావ్ ప్రాంతంలో ఓ బహుళ అంతస్తుల నివాస భవంతిలో మంటలు చెలరేగి ఏడుగురు సజీవ దహనమయ్యారు. మరో 40 మందికిపైగా గాయపడ్డారు. శుక్రవారం తెల్లవారు జాముల ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వేకువజామున మూడు గంటల ప్రాంతంలో స్థానిక ఉన్నత్ నగరంలోని ఏడం తస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. చూస్తుండగానే భవనమంతా వ్యాపించాయి. సమాచార మందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు మూడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. మరో 40 మందికిపైగా గాయపడగా వారిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదంపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, క్షతగాత్రులకు రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అటు ముఖ్యమ ంత్రి ఏక్‌నాథ్ శిండే విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. క్షతగాత్రుల చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

# భారత్‌తో భాగస్వామ్యం కొనసాగుతుంది చైనా సవాలుగా నిలుస్తుంది: పెంటగాన్

**వాషింగ్టన్, అక్టోబరు 6:** భారత్‌తో బలమైన రక్షణ బంధాన్ని పెంపొందించుకొంటామని అమెరికా రక్షణ శాఖ కార్యాలయమైన పెంటగాన్ వెల్లడించింది. ఈ మేరకు పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ పాట్ రైడర్ విలేకర్ల సమావేశంలో ప్రకటించారు' రక్షణ రంగంలో భారత్‌తో మా బంధానికి సంతోషిస్తున్నాం. ఈ బంధాన్ని భవిష్యత్తులో మరింత బలపర్చడంపై దృష్టిపెట్టాం. భవిష్యత్తులో మా రెండు దేశాలు కలిసి ఎలా ముందడుగు వేస్తాయో మీరు కూడా చూస్తారు' అని పాట్ రైడర్ వెల్లడించారు. మరోవైపు ఓ విలేకరి చైనా పరిస్థితిపై ఆయన్ను ప్రశ్నించగా, అమెరికా రక్షణ రంగానికి చైనా ఓ సవాలుగానే నిలుస్తుందని వెల్లడించారు. 1997లో భారత్-అమెరికా మధ్య రక్షణ కొనుగోళ్లు పెద్దగా ఏమీ లేవు.

# రాష్ట్ర ప్రభుత్వ 'విధానపర నిర్ణయాలను' అడ్డుకోలేం: సుప్రీం



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** బీహార్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనకు సంబంధించి తదుపరి సమాచారాన్ని వెల్లడించకుండా నిరోధించడానికి భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొనే విధానపరమైన నిర్ణయాన్ని అడ్డుకోలేమని స్పష్టంచేసింది. బీహార్ ప్రభుత్వం చేపట్టిన కుల ఆధారిత సర్వే రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్ల విచారణు 2024 జనవరికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. బీహార్ ప్రభుత్వం చేపట్టిన కుల ఆధారిత సర్వేను సమర్థిస్తూ ఆగస్టు 2న పాట్నా హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ సర్వే రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ యూత్ ఫర్ ఈక్వాలిటీ, 'ఏక్ సోచ్ ఏక్ ప్రయాస్' అనే స్వచ్ఛంద సంస్థలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. వీటిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎన్‌విఎన్ భట్టీ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పటికీ రాష్ట్రప్రభుత్వం ఇటీవల సర్వే వివరాలు వెల్లడించిందని పిటిషనర్ తరపు న్యాయవాది అపరాజితా సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధమని దీనిపై స్టే ఇవ్వాలని వాదించారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ 'రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏదైనా ప్రభుత్వం తీసుకునే విధాన నిర్ణయాన్ని అడ్డుకోలేం.

అది తప్పిదమే అవుతుంది. ఒకవేళ డేటాకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే, దాన్ని పరిశీలనలోకి తీసుకుంటాం. ఇటువంటి సర్వే చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలు, తదితర అంశాలను పరిశీలిస్తాం' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించి తదుపరి సమాచారాన్ని ప్రకటించకుండా యధాతథ స్థితిని పిటిషనర్ కోరినప్పటికీ, సుప్రీం ధర్మాసనం అందుకు నిరాకరించింది. ఈ క్రమంలో పిటిషనర్ల సవాలుపై రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది.

# అంతరిక్ష విజ్ఞానం అందరి ముందుకు

## - స్పేస్ గురించి ఇస్రో విస్తృత ప్రచారం




**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 6 ప్రభాతవార్త** అంతరిక్ష విజ్ఞానం అందరి ముందు ఉంచడానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ఉపయోగించుకుంటోంది. ముఖ్యంగా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు వరల్డ్ స్పేస్ వీక్‌ను ఘనంగా జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యాన వివిధ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు, సామాన్యులకు సైతం అంతరిక్ష విజ్ఞానం గురించి తెలియజేస్తున్నారు. షార్ శాస్త్రవేత్తలు శుక్రవారం కూడా పలుచోట్ల సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించారు. ముఖ్యంగా తమిళనాడు, ఒరిస్సాలలో రాకెట్లు, ఉపగ్రహాల విజ్ఞాన ప్రదర్శనలు తిలకించడానికి పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఒడిస్సాలోని పూరీ జగన్నాథ్ ఆలయం వద్ద షార్ శాస్త్రవేత్తలు అక్కడి సంస్కృత విశ్వవిద్యాలయం విద్యార్థులతో కలిసి స్పేస్ వాక్ నిర్వహించారు. తమిళనాడులోని విల్లుపురంలో ఎగ్జిబిషన్‌తో పాటు వర్షంలోనూ ప్రదర్శన కొనసాగింది. కోయంబత్తూరు, కొంగునాడు సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలోనూ శుక్రవారం కళాశాలల పిల్లల కోలాహలంతో కార్యక్రమం నిర్వహించారు. తిరుచ్చిలో జమాల్ మొహమ్మద్ కాలేజి వద్ద ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ఇప్పటిదాకా ఇస్రో ప్రయోగించిన వివిధ రాకెట్ నమూనాలు ఆకట్టుకున్నాయి. ఏపీలోని రాజమండ్రిలో అయితే అట్టహాసంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మొత్తంమీద షార్ శాస్త్రవేత్తలు తమ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి పలు చోట్లకు వెళ్లి అక్కడ భారత విజ్ఞాన సంపద గురించి బడి పిల్లలతో తమ అనుభవాలను పంచుకుంటూ ఇటీవల జరిగిన చంద్ర, సూర్య గ్రహాల పరిశోధనలు, త్వరలో జరగనున్న గగన్‌యాన్ ప్రయోగం గురించిన విశేషాలు పంచుకుంటున్నారు.

# నాసిరకం నిర్మాణంతోనే డ్యామ్ కొట్టుకుపోయింది!

## సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్


**సిక్కిం, అక్టోబరు 6:** నాసి రకం నిర్మాణం సిక్కింలోని చుంగ్‌తాంగ్ డ్యామ్ కొట్టుకు పోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ వెల్లడించారు. దీనికి తోడు బుధవారం ఒక్కసారిగా కుంభవృష్టి కురవడంతో లోనాక్ సరస్సులో నీటిమట్టం భారీగా పెరిగిపోయింది. దీంతో వరద మొత్తం చుంగ్‌తాంగ్ డ్యామ్ వైపు మళ్లింది. ఈ కారణంగా డ్యామ్ తెగి దిగువ ప్రాంతాలపైకి వరద పోటెత్తింది.' డ్యామ్ నిర్మాణం సరైన పద్ధతిలో జరగలేదు. ఫలితంగా ఇది కొట్టుకుపోయింది. రాష్ట్రం ఉత్తరభాగంతో మిగిలిన ప్రాంతాలకు సంబంధాలు తెగిపోయాయి' అని ముఖ్యమంత్రి తమాంగ్ వెల్లడించారు. ఈ వరదల్లో ఎన్‌హెచ్-10 జాతీయ రహదారి పలు ప్రాంతాల్లో దారుణగా దెబ్బతింది. ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు సైజు గత 30 యేళ్లలో మూడు రెట్లు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 1990లో ఇది 0.42 చదరపు కిలోమీటర్లు ఉండేది. 2019 నాటికి ఇది 1.35 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దీనిలో 6.5 కోట్ల క్యూబిక్ అడుగుల నీరు నిల్వ ఉంది. ఇది ఎప్పుడో పెను వరదలకు కారణం అవుతుందని 2021లో బెంగళూరు ఐఐఎంకు చెందిన ఓ రీసెర్చర్ హెచ్చరించారు. తాజాగా చుంగుతాంగ్ డ్యామ్‌కు గండిపడిన సమయంలో లోనాక్ సరస్సు నుంచి పూర్తి నీరు డ్యామ్‌లోని చేరలేదు. ఈ సరస్సులో ఇంకా నీరు ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాలు చెబుతున్నాయి. ఈ నీరు కూడా డ్యామ్‌లోకి చేరితే పెనువిపత్తు చోటు చేసుకునేదని నిపుణులు చెబుతున్నారు. సిక్కింలో ఇలాంటి సరస్సులు మొత్తం 14 వరకు ఉన్నాయి. వీటిల్లో కుంభవృష్టిలు, భారీ మంచు పెళ్లలు విరిగిపడినా, ఇవి గట్లు తెంచుకొని ఊళ్లపై పడతాయి. లోనాక్ సరస్సు ప్రదేశం సెస్మిక్ జోన్‌లో ఉండడంతో భూకంపాల కారణంగా ఇది లీకయ్యే ప్రమాదం ఉంది. ఈ సరస్సుల సమీపంలో హైడ్రోపవర్ డ్యామ్‌లు భారీగా నిర్మించడం కూడా ప్రమాదకరంగా మారిందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. తాజాగా గ్లేషియర్ల వద్ద దాదాపు 650 హైడ్రోపవర్ డ్యామ్‌లు భారీగా నిర్మించడం కూడా ప్రమాద కరంగా మారిందని, పర్యావరణవేత్తలు చెబు తున్నారు. తాజాగా గ్లేషియర్ల వద్ద దాదాపు 650 హైడ్రో పవర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి.



# రాజస్థాన్‌లో మొదటి వారసత్వ రైలు ప్రారంభం

**జైపూర్, అక్టోబరు 6:** రాజస్థాన్‌లో మొదటి హెరిటేజ్ రైలును ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. 150 యేళ్లనాటి ఆవిరి ఇంజిన్‌ను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ రైలు పాలీ జిల్లాలో మార్వార్ ప్రాంతం నుంచి ఖామ్లిఘాట్ వరకు ప్రయాణించనుంది. ప్రముఖ చారిత్రక ప్రదేశాలను కలుపుతూ పర్యటన సాగుతుంది. అందమైన లోయల గుండా సాగే ఈ ప్రయాణం భారత రైల్వే చరిత్ర, వారసత్వ సంపదను ప్రతిబింబిస్తుంది. ఈ హెరిటేజ్ రైలులో 60 మంది ప్రయాణికులు ప్రయాణించ నున్నారు. పర్యటక ప్రదేశాలను చూడడానికి ట్రైన్‌లో పెద్ద ద్వారాలు ఏర్పాటు చేశారు. గోరమ్ ఘాట్ (రాజస్థాన్ మినీ కశ్మీర్), భిల్ బేరీ వాటర్‌ఫాల్ వంటి ప్రదేశాలను కలుపుతూ రైలు ప్రయాణం సాగుతుంది. రైలు రూపకల్పన 150యేళ్ల నాటి ఆవిరి ఇంజిన్‌ను ప్రతిబింబిస్తుంది. మార్వార్ జంక్షన్ వద్ద ఉదయం 8:30కు ప్రారంభమైన ఈ రైలు కామ్లిఘాట్ వద్దకు ఉదయం 11 గంటలకు చేరుతుంది. వారానికి నాలుగు సార్లు ఈ రైలు ప్రయాణం ఉంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ హెరిటేజ్ రైలు, సాయంత్రం 5:30కి మార్వార్ చేరుతుంది. హెరిటేజ్ రైలు ప్రయాణానికి ఒక్కో టిక్కెట్‌కు రూ.2వేల వరకూ చేయనున్నారు. హెలిటేజ్ రైలు ప్రారంభం సందర్భంగా బిజెపి ఎంపి దివ్యా కుమారి తన మొదటి ప్రయాణం అద్భుతంగా ఉందని వెల్లడించారు. యుఎన్ఇఎస్‌సిఓ భారత్‌లో నాలుగు రైల్వే లైన్లకు ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా గుర్తించింది. డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే, నీలగిరి మౌంటైన్ రైల్వే, కల్కా సిమ్లా రైల్వే, ఛత్రపతి శివాజీ టెర్మినస్, ముంబైలు అందులో ఉన్నాయి. మథెరన్ లైట్ రైల్వే, కాంగ్రా వ్యాలీ రైల్వే తాత్కాలిక జాబితాలో ఉన్నాయి.

# ఖర్గే, రాహుల్‌ను కలిసిన శరద్‌పవార్



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ సుప్రీం శరద్‌పవార్ న్యూఢిల్లీలోని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఆయన నివాసంలో కలుసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్‌గాంధీ కూడా వీరితో చేరారు. వీరి సమావేశం వెనుక కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు. అయితే ఎన్సీపి పేరు, గుర్తుకు సంబంధించిన అంశంపై ఎన్నికల కమిషన్ ముందు తన వాదన వినిపించేందుకు శరద్ పవార్ ఢిల్లీలో ఉన్నారు. అజిత్ పవార్ వర్గం సైతం పార్టీ పేరు, గుర్తును క్లెయిమ్ చేస్తుండటంతో ఆయన వర్గం సైతం ఎన్నికల కమిషన్ ముందు విచారణకు హాజరుకానుంది. ఇటు శరద్‌పవార్, అటు అజిత్ పవార్ తమ వాదనలకు బలం చేకూర్చే డాక్యుమెంట్లను ఇసికి సమర్పించాల్సి ఉంది. ఈ కేసు ఇసిఐ ముందు తొలిసారి విచారణకు వస్తోంది. దీనికి ముందు, ఇరు వర్గాలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణకు హాజరుకావాలని ఇసిఐ వీరికి నోటీసులు పంపింది. ఇటీవల ఎన్సీపిలో తిరుగుబాటు బావుటా ఎగురవేసిన అజిత్‌పవార్ తన వర్గానికి చెందిన 8 మంది ఎమ్మెల్యేలతో శివసేన, బిజెపి సారథ్యంలోని మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరారు. ఉపముఖ్యమంత్రిగా అజిత్ పవార్, క్యాబినెట్ మంత్రులుగా ఆయన వర్గం ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. తమ వెంట 42 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, తమదే అసలైన ఎన్సీపి అని అజిత్ వర్గం వాదనగా ఉంది. అయితే ఎన్సీపి వ్యవస్థాపకుడు ఎవరనేది మహారాష్ట్ర ప్రజలకే కాకుండా యవద్దేశానికి తెలుసునని, పార్టీని వీడిన వారికి పార్టీతో సంబంధం లేదని శరద్‌పవార్ తెగేసి చెబుతున్నారు.

# భారత్‌ను వీడిన కెనడా దౌత్యవేత్తలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** భారత్‌లో ఉన్న కెనడా దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించాలని కేంద్రం కోరిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కెనడా స్పందించింది. తమ దౌత్య వేత్తలను భారత్ నుంచి ఖాళీ చేయించింది. సింగపూర్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దిప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు పరిణామాల అనంతరం దౌత్యవేత్తల సంఖ్యను సమానంగా ఉంచాలని భారత్ కోరిన నేపథ్యంలో కెనడా ఈమేరకు చర్యలు తీసుకుంది. భారత్‌లో ఉన్న కెనడా దౌత్య వేత్తలను దాదాపు 40 మంది వరకు బయటకు పంపించాలని భారత్ కెనడాకు హెచ్చరికలు జారీ చేసింది. ఇరుదేశాల్లో దౌత్యవేత్తలు సమాన సంఖ్యలో ఉండాల్సిందేనని తేల్చి చెప్పింది. అక్టోబర్ 10 నాటికి చివరి గడువును విధించింది. అప్పటికీ ఖాళీ చేయకపోతే రక్షణను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దిప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసుపై ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ భారత్ ఘాటుగా స్పందించింది. అయితే కెనడా దౌత్యవేత్తలు ఎంత మంది భారత్‌ను వీడారనేది మాత్రం స్పష్టంగా తెలియదు. కానీ వారిని మాత్రం సింగపూర్‌కు తరలించినట్లు కెనడాకు చెందిన ఓ మీడియా కథనం వెల్లడించింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ప్రమేయం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. ట్రూడో వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ట్రూడో ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడింది. అనంతరం ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



### రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో

# 'అల్పాహారం' ఆరంభం

### 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం

### రావిర్యాలలో మంత్రి హరీశ్, మారేడ్‌పల్లిలో మంత్రి కెటిఆర్ ప్రారంభించిన వైనం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అల్పాహారాన్ని(బ్రేక్‌ఫాస్ట్)ను అందించేందుకు ఉద్దేశించిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. వెస్ట్‌మారేడుపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించగా.. మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల ఉన్నత పాఠశాలలో వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోని ఒక పాఠశాలలో శుక్రవారం ఈ పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని ప్రతినియోజకవర్గంలో ఒక పాఠశాలలో శుక్రవారం నాడు ఈ కార్యక్రమాన్ని మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మిగిలిన పాఠశాలల్లో దసరా సెలవులు పూర్తికాగానే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్టు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పథకం అమలు కోసం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తున్నట్టు మంత్రి తెలిపారు. పథకం అమలు తీరును పర్యవేక్షించే బాధ్యతలను పట్టణప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లకు, గ్రామీణ ప్రాంతాల్లో అదనపు జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. విద్యాశాఖ, పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ అల్పాహారాన్ని అందించనున్నామని తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు డ్రాపౌట్లను తగ్గించడం, హాజరు శాతాన్ని పెంచడంతోపాటు పిల్లలకు చదువుపట్ల శ్రద్ధ కలిగించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 27,147 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో సుమారు 23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యంతో కూడిన భోజనం, వారానికి మూడు గుడ్లను అందజేయడం జరుగుతున్నదని, సన్న బియ్యం కోసం రూ. 187 కోట్లు, గుడ్ల కోసం రూ. 120 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భరిస్తున్నదని తెలిపారు. దేశంలో మధ్యాహ్నభోజన పథకానికి 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకే అమలు చేస్తుండగా.. రాష్ట్రంలో మాత్రం 9, 10 తరగతుతలకు కూడా అందజేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.ఇందుకోసం అదనంగా రూ. 137 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు.

## గన్‌మేన్‌ను కొట్టిన హోంమంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నారాయణరెడ్డి డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** హోంమంత్రి మమమూద్‌అలీ గన్‌మేన్‌ను కొట్టినందుకు తన పదవికి రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. హోంమంత్రి మహమూద్‌అలీ రజాకార్‌లా ప్రవర్తిస్తున్నారన్నారు. ఆ శాఖలోని పోలీసు అధికారులు, సిబ్బందిని తన సొంత సేవకుల్లా చూస్తున్నారన్నారు. మంత్రి శ్రీనివాస్‌యాదవ్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో హోంమంత్రి అలా వ్యవహరించడం దారుణం అన్నారు. సామన్య ప్రజలకే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా భద్రత కల్పించే పోలీసుల పట్ల మంత్రి అహంకారానికి ఈ ఘటన పరాకాష్ట అన్నారు. మంత్రికి పుష్పగుచ్ఛం ఇవ్వడంలో జాప్యం చేసినందుకు కానిస్టేబుల్‌ను మంత్రి కొట్టారన్నారు. ఇటువంటి చిన్న సమస్యపై కానిస్టేబుల్‌ను కొట్టడంలాంటి సంఘటనలు చాలా దురదృష్టకరం అన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజల దృష్టిలో పోలీసుల గౌరవాన్ని దిగజార్చుతాయన్నారు. పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు కూడా ఆయనను మంత్రిగా, తమ డిపార్ట్‌మెంట్ బాస్‌గా పరిగణించడం లేదన్నారు. పోలీసు శాఖలోని ముఖ్యమైన విధుల్లో కూడా మంత్రి కనిపించడం లేదన్నారు.

## సెక్రటేరియట్‌లోకి వెళ్లకుండా ఎమ్మెల్యే సీతక్కను అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రజల మధ్యకు రాడు సెక్రటేరియట్‌కు ప్రతిపక్షాలను రానివ్వడు అంటూ ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే సీతక్క సెక్రటేరియట్‌కు రాగా అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. సీతక్క ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన పనులపై సెక్రటేరియట్‌కు వచ్చాను.. అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నియంతృత్వంగా వ్యవహరిస్తోంది అని ఆమె ప్రశ్నించారు. సెక్రటేరియట్ నిర్మాణం గొప్పగా చూపిస్తున్న ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎందుకు అనుమతించడం లేదని సీతక్క నిలదీశారు. ఇది చాలా అవమానకరం.. తాను రచ్చ చేయాలి అనుకుంటే చేయగలను కానీ ప్రజల సమస్యలపై వచ్చాను అని ఆమె అన్నారు. సిఎం ప్రజల మధ్యకు రాడు.. వచ్చే వాళ్లను అడ్డుకుంటున్నారు అని ఆమె అన్నారు. అసెంబ్లీలో మా గొంతు నొక్కుతున్నారు సెక్రటేరియట్ కేవలం బిఆర్ఎస్ వాళ్లకేనా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, ప్రశ్నించే గొంతుకలు రావద్దని బోర్డు పెట్టండని ఆమె సలహా ఇచ్చారు.

### ప్రపంచ స్థాయి ప్రమాణాలతో

# నెహ్రూ జులాజికల్ పార్క్‌ను తీర్చిదిద్దుతాం

- దేవాదాయ, అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** జీవ వైవిధ్యానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం అటవీ శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. శుక్రవారం నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన వైల్డ్ లైఫ్ వారోత్సవాలు, జూ పార్క్ వజ్రోత్సవాల్లో మంత్రి పాల్గొని ఇంటిగ్రేటెడ్ ఆన్‌లైన్ టికెట్ సేవలను ప్రారంభించారు. జూ పార్క్ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన వజ్రోత్సవాల లోగోను అనంతరం డైమండ్ జూబ్లీ పైలాన్ సెంట్రల్ పౌంటెయిన్‌ను ఆవిష్కరించారు. 30 ఏళ్ల తరువాత మళ్లీ 2 క్యాపిచినో మంకీస్‌ను మంకీ మోట్‌లోకి, 2 వైట్ టైగర్స్‌ను టైగర్ మోట్‌లోని విడుదల చేశారు. రెండు వెట్ టైగర్స్‌కు శివపార్వతులుగా మంత్రి నామకరణం చేశారు. జూ సందర్శకుల కోసం ఎలక్ట్రికల్ ట్రైసైకిల్, గ్లాండ్ ఫార్మా దాతృత్వంతో కొనుగోలు చేసిన ఎలక్ట్రికల్ రోడన ట్రైన్ సేవలను ప్రారంభించి కాసేపు సైక్లింగ్ చేశారు. అనంతరం డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్‌లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. జూ పార్క్‌లో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన సిబ్బందిని సత్కరించడంతో పాటు సామాజిక బాధ్యతగా జూ నిర్వహణకు ఆర్థిక చేయూతనిస్తున్న పలు కంపెనీల యజమానులు, ఎస్బీఐ ప్రతినిధులను, విద్యాలయాల నిర్వాహకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా వన్యప్రాణులు, పక్షుల ఆలనాపాలనకు కావాల్సిన ఆర్థిక చేయూత నిచ్చేందుకు ముందుకు వస్తున్న కార్పొరేట్ కంపెనీల సేవలు అభినందనీయమన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న అటవీ శాఖ అధికారులు, జూ పార్క్ ఉద్యోగులు, సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ డోబ్రియాల్, వైల్డ్‌లైఫ్ చీఫ్ వార్డెన్ లోకేశ్ జైశ్వాల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆర్.శోభ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు గడువు డిసెంబర్ 31కి పెంపు

### కొత్తవాటితోపాటు రెన్యూవల్‌కు అవకాశం

### ఇంటర్‌బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటర్మీడియట్ పూర్తయిన, యూనివర్సిటీ విద్యార్థులు జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు,, యూనివర్సిటీ స్థాయి విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ అందించే మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవడానికి డిసెంబర్ 31వరకు అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023లో ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అలాగే ఇప్పటికే మెరిట్ స్కాలర్‌షిప్‌ను పొందుతున్న విద్యార్థులు రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకున్న వారితోపాటు.. కొత్త వారు కూడా పెంచిన గడువును ఉపయోగించుకోవాలని నవీన్ మిత్తల్ సూచించారు.

## అభివృద్ధి నిరోధక తీవ్రవాదంపై చర్చించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** దేశంలో వామపక్ష తీవ్రవాదంపై కాకుండా అభివృద్ధి నిరోధక తీవ్రవాదంపై చర్చించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. వామపక్ష తీవ్రవాదం అంటే కొన్ని సిద్ధాంతాలకు లోబడి ఉంటుందని.. కానీ అభివృద్ధి నిరోధక తీవ్రవాదం (రైట్‌వింగ్ టెర్రరిజం) మాత్రం ఎటువంటి సిద్ధాంతాలకు తావులేకుండా ఉంటుందని మండిపడ్డారు. వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేయడం కోసం ఢిల్లీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశం నిర్వహించడంపై తీవ్రంగా మండిపడ్డారు.

# త్వరలో మరో 250 ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం వర్తింపు

- రూ.10 వేలకు పెరిగిన ప్రభుత్వ సాయం
- తాజాగా జిఒ జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణలో దేవాలయాలకు మహర్దశ తీసుకు రావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ధూపదీప నైవేద్యం పథకం అమలు చేస్తున్నది. త్వరలో రాష్ట్రంలోని మరో 250 పథకాలకు ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదనలను దేవాదాయ శాఖ సిద్ధం చేసింది. ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే రాష్ట్రంలో ఈ పథకం అమలవుతున్న మొత్తం దేవాలయాల సంఖ్య 11 వేలకు చేరనుంది. ఇటీవల బ్రాహ్మణ సదనం భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ధూపదీప నైవేద్యం పథకంలో భాగంగా ఆయా ఆలయాలకు రూ.10వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

మొత్తాన్ని ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేల నుంచి 10 వేలకు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. తాజాగా ప్రభుత్వం దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ నెల నుంచి ఈ దేవాలయాలకు పెంచిన మొత్తం అందే అవకాశం కలిగింది. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ప్రభుత్వం ధూపదీప నైవేద్యం పథకానికి శ్రీకారం చుట్టింది. ఆర్థిక సమస్యల కారణంగా ఆదరణ లేని దేవాలయాల నిర్వహణ నిమిత్తం ప్రతీ నెలా రూ.6500ను అందజేస్తున్నది. రాష్ట్రంలో ఉన్న సుమారు 11 వేల దేవాలయాలకు ఈ పథకంలో చేర్చాలను ప్రతిపాదన ఉండగా, దశలవారీగా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నది.

అంతేకాకుండా 3500 దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా వేతనాలను సైతం ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఇదిలా ఉండగా, గతంలో జీహెచ్ఎంసి పరిధిలో ధూపదీప నేవేద్యం పథకం 1588 ఆలయాలకు మంజూరైంది. ఈ పథకాన్ని మంజూరు చేసి దరఖాస్తులు ఆహ్వానించగా, ఆలయ నిర్వాహకుల నుంచి సరైన స్పందన లభించలేదు. దీంతో వీటిలోని 1000 ఆలయాలను తగ్గించి ఈ మేరకు గ్రామీణ ప్రాంత ఆలయాలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయించారు. అయితే, ధూపదీప నైవేద్యం పథకం కింద ప్రభుత్వం అందజేసే ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోనట్లయితే ఈ దేవాలయానికి ఎప్పుడైనా సాయాన్ని నిలిపివేయనున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

కాగా, రాష్ట్రంలో ఇప్పటి వరకు 1700 కొత్త దేవాలయాల నిర్మాణంతో పాటు జీర్ణోద్ధరణకు సర్వశ్రేయోనిధి నుంచి రూ.300 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఈ నిధులతో రాష్ట్రంలో ఆదరణ కోల్పోయిన దేవాలయాలకు పునర్వైభవం తీసుకుని వచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది.

# కోరుట్ల ప్రభుత్వాస్పత్రికి సిటిస్కాన్ మంజూరు చేస్తా



శంకుస్థాపన కార్యక్రమంలో హరీశ్‌రావు, విద్యాసాగర్‌రావు

- వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి హరీశ్‌రావు
- డయాలసిస్ సెంటర్‌లో మరో 3 పడకల ఏర్పాటు
- మరో రూ. 2కోట్ల 50లక్షల నిధుల మంజూరు

**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటీ నుండి కేసీఆర్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేసింది. నేను రాను బిడ్డ సర్కార్ దవాఖాన నుండి పోదాం పద సర్కార్ దవాఖానకు అనే విధంగా వైద్యం చేసుకునే స్థాయికి కేసీఆర్ తీసుకువచ్చారని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముందుగా హరీష్‌రావు హెలికాప్టర్‌లో రాగా ఆయనకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, నాయకులు సంజయ్‌కుమార్‌లు ఘన స్వాగతం పలికారు. పట్టణంలో రూ. 16కోట్ల 80లక్షలతో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆస్పత్రిని, కోరుట్ల పట్టణంలో జర్నలిస్ట్‌ల కోసం ఏర్పాటు చేసిన కాలనీని మంత్రి హరీశ్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కోరుట్లలో వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించుకున్నామని, త్వరలోనే మెట్‌పల్లిలో సైతం వంద పడకల ఆస్పత్రిని ప్రారంభిస్తామన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, పట్టణాల్లో బస్తీ దవాఖాన, పల్లెలో పల్లె దవాఖానలు ఏర్పాటు చేసిన ప్రజలకు ఎక్కడికక్కడ నాణ్యమైన వైద్య సేవలందిస్తూ ఆర్థిక బారం తగ్గిస్తున్నామన్నారు. కోరుట్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఇప్పటికే డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించుకున్నామని, అందులో 5బెడ్లలో రోగులకు చికిత్సనందించడం జరుగుతుందని, ఎమెమ్మెల్యే కోరిక మేరకు ఈ సెంటర్‌లోనే మరో 3బెడ్లు మంజూరీ చేస్తామని, మొత్తం 8మందికి ఒకేసారి డయాలసిస్ చేయించే అవకాశం ఉంటుందన్నారు. బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రభుత్వ ఆస్పత్రిల సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలని కోరగా, ప్రభుత్వ ఆస్పత్రిలో సిటిస్కాన్ మంజూరీ చేయిస్తానన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో మరోక అంతస్తు, పలు రకాల వసతులు కల్పించడానికై మరో రూ. 2కోట్ల 50లక్షలు మంజూరీ చేస్తానన్నారు. జర్నలిస్ట్‌ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్ట్‌లందరికి ఇండ్లు అందిస్తామన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు, ఎమెమ్మెల్యే విద్యాసాగర్‌రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, ఎస్పీ ఎ.భాస్కర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, జడ్పీ చైర్మెన్ దావ వసంత సురేష్, ఎమెమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌లతో పాటూ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేయడం బాధాకరం

### ఈసారి కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం కావడం ఖాయం

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను పార్టీలకు అతీతంగా నేతలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. టిడిపి అధినేత అరెస్ట్‌పై తాజాగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పందించారు. మూడుసార్లు సిఎంగా ఉన్న చంద్రబాబునాయుడిని అరెస్ట్ చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు.

జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న సీనియర్ నేత చంద్రబాబును అరెస్ట్ చేయడం విచారకరమని అన్నారు. అంతర్గతంగా ఏం జరిగిందో తెలియదు కానీ... అవినీతి జరిగిందా లేదా కోర్టులు తేల్చాలని... అప్పటి వరకు ఎవరూ నేరస్థులు కాదని తెలిపారు. శుక్రవారంనాడు ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. నిజామాబాద్ సభలో ప్రధాని హోదాలో నరేంద్ర మోడీ మాట్లాడిన భాష, బాడీ లాంగ్వేజ్ సరిగా లేదని గుత్తా సుఖేందర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. వారి కేబినెట్‌లో ఎంత మంది అవినీతిపరులున్నారో చూసుకోవాలని వ్యాఖ్యానించారు. సిబిఐ, ఈడీ కేసులున్న ఎంత మంది నేతలను బిజెపిలో చేర్చుకున్నారో చూడాలన్నారు. ప్రధాని,సిఎంల మధ్య జరిగిన భేటీలో అంతర్గతంగా ఏమైనా మాట్లాడుకుంటే... వాటిని బహిరంగ పరచడం పద్దతి కాదని గుత్తా సుఖేందర్‌రెడ్డి మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్లపై కేంద్రానికి చిత్తశుద్ది లేదని... కేవలం రాజకీయాల కోసమే చట్టం చేసినట్లు కనిపిస్తోందని గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆరోపించారు. నిజంగా మహిళల ప్రయోజనం కోసమే చేసినట్లయితే... ఈ ఎన్నికల్లోనే అమలు చేయాల్సిందన్నారు.

రాష్ట్రం సాగుకు విద్యుత్ సరఫరాపై ఎక్కడా సమస్య లేదని తెలిపారు. కుల గణనపై దేశ వ్యాప్తంగా ఒకే విధానం కుదరదని, రాష్ట్రాల వారీగా చేయడమే మంచిదని.. దీనిపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ అభ్యర్థులను గవర్నర్ తిరస్కరించడంపైనా ఆయన స్పందించారు. గవర్నర్ తమిళిసై... తనను నామినేట్ చేసిన వారు చెప్పినట్లు వింటున్నారని విమర్శించారు.

బిఆర్ఎస్‌కు ఒక సీటు ఎక్కువో,తక్కువో రావచ్చు కానీ... కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం కావడం ఖాయమన్నారు. అమల్లో ఉన్న పథకాలు,ప్రాజెక్టులు కొనసాగాలంటే కెసిఆర్ మళ్లీ సిఎం కావాలని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బలం పుంజుకున్నది అనుకుంటున్నారు కానీ.. ఆ పార్టీ నేతల ఊహా మాత్రమేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు గతంలో హైదరాబాద్,ఢిల్లీ హైకమాండ్‌లు మాత్రమే ఉండేవని, ఇప్పుడు బెంగుళూరు కూడా చేరందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదని.. రాష్ట్రంలో ఏ పథకమైనా కెసిఆర్ చేయలేకపోతే ఇంకెవరూ చేయలేరని తెలిపారు.



చార్మినార్ పాత బస్టాండ్‌వద్ద నిర్మించనున్న మల్టీలెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ పనులకు ఎంపి అసదుద్దీన్ ఓవైసి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## పాతబస్తీలో రూ. 180 కోట్ల అభివృద్ధి పనులకు ఎంపి అసదుద్దీన్‌ఒవైసి శంకుస్థాపన

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 6, ప్రభాతవార్త :** ఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ శుక్రవారం హైదరాబాద్ పాతబబస్తీలో సుడిగాలి పర్యటన చేశారు. దాదాపు 180 కోట్ల రూపాయల విలువ గల పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పెద్దఎత్తున ఎంఐఎం నాయకులు కార్యకర్తలు ఎంపి అసదుద్దీన్ ఓవైసీకి స్వాగతం పలికారు. చార్మినార్ గుల్జారాహౌస్ ప్రాంతాలలో ఎంఐఎం నాయ కులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. చార్మినార్ పాత బస్టాండు వద్ద 34.60 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మల్టీలెవెల్ పార్కింగ్ కాంపెక్సుకు, చార్మినార్ సమీపంలోని లాడ్‌బజార్‌లో ఫేసడ్ అభివృద్ధి పనులకు, అదేవిధంగా 80 కోట్ల రూపాయల వ్యయంతో మూసీనదిపై అఫ్జల్‌గంజ్ వద్ద నిర్మించనున్న కొత్త రెండు ఐకానిక్ పాదచారుల బ్రిడ్జిల నిర్మాణ పనులకు ఎంపి అసదుద్దీన్ ఓవైసీ శంకు స్థాపన చేశారు. అంతకుముందు ఆయన 29.50 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరణ చేపట్టిన చార్మినార్-గుల్జారాహౌస్ ఫౌంటెన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబస్తీ అభివృద్ధి కోసం ఎంఐఎం అన్ని విధాల కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్‌తో పాటు జిహెచ్ఎంసి అధికారులు. ఎంఐఎం కార్పొరేటర్లు పాల్గొన్నారు. 29.50 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరణ చేసిన గుల్జారాహౌస్ ఫౌంటెన్ కాగా చార్మినార్‌కు అతి దగ్గరలో 29.50 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరణ చేసిన గుల్జారాహౌస్ ఫౌంటెన్‌ను ఎంపి అసదుద్దీన్ ఓవైసీ రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. పాత ఫౌంటెన్ ఒకటిన్నర అడుగు ఎత్తుఉండగా, ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ఐదు అడుగుల ఎత్తు ఉంది. ఫౌంటెన్ చుట్టూ ఉన్న ఇనుప గ్రిల్స్‌పై వాటర్ ప్రూఫ్ ఎనిమిది విద్యుత్ దీపాలు, అదేవిధంగా ఫౌంటెన్ భాగంలో ఎనిమిది వాటర్ ప్రూఫ్ లైట్స్ ఏర్పాటు చేశారు. ఫౌంటెన్ నుంచి వచ్చేవాటర్, విద్యుత్ దీపాల కాంతులలో నూతనంగా ఏర్పాటు చేసిన గుల్జారాహౌస్ ఫౌంటెన్ చార్మినార్‌ను తిలకించటానికి వచ్చే సందర్శకులను ఎంతోగానో ఆకట్టుకుంటున్నది.

## కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్‌కు టోకరా.. సైబర్ నేరగాడి ఎత్తుగడ

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల మోసాలకు అంతు లేకుండా పోతోంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావుకు ఇదే తరహాలో టోకరా వేసేందుకు ఓ సైబర్ నేరగాడు కుట్రపన్నిన వైనం ఇది. అయితే దీనిపై విహెచ్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సైబర్ నేరగాడి ఆగడా లు సాగలేదు. వివరాలు ఇలావున్నాయి.

హైదరాబాద్‌లో వున్న విహెచ్‌కు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను మాజీ ఎంపి హరిరామ జోగయ్య మాట్లాడు తున్నానని, ఆపదలో వున్నానని చెబుతూ తనకు వెంటనే ఆర్థిక సహాయం చేయాలని, డబ్బులను గూగుల్ పే ద్వారా పంపాలని కోరాడు. దీనిపై వెంటనే స్పందించిన విహెచ్ పశ్చిమ గోదావరి జిల్లాలోని హరిరామ జోగయ్య ఇంటికి అక్కడ వున్న తనకు తెలిసిన వ్యక్తిని పంపి వాకబు చేయించగా ఇదంతా అబద్ధమని, ఆయన ఎవరికీ ఫోన్ చేయలే దని తేలింది. దీంతో విహెచ్ ఈ ఘటనపై పశ్చిమ గోదావరి జిల్లా ఎస్‌పితో పాటు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేబట్టిన సైబరాబాద్ పో లీసులు విహెచ్‌కు ఫోన్ చేసిన వ్యక్తి ఖమ్మం జిల్లాకు చెందిన వాడుగా తేల్చారు. అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అతను ఇంతకు ముందు కూడా ఇలాగే అనేక మందిని మోసం చేసినట్లు తేలింది.



## భారత్-పాక్‌మ్యాచ్‌కు వందే భారత్ ప్రత్యేక రైళ్లు

**అహ్మదాబాద్, అక్టోబరు 6 :** వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా భారత్ -పాక్ మ్యాచ్ చూసేందుకు అహ్మదాబాద్ వెళ్ళాలనుకునే వారికి భారతీయ రైల్వే శుభవార్త తెలిపింది. మ్యాచ్ రోజున వివిధ ప్రాంతాల నుంచి వందే భారత్ ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తెలిపింది. మ్యాచ్ జరిగే రోజున మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రల నుంచి అహ్మదాబాద్‌కు ప్రత్యేక వందేభారత్ రైళ్లను నడుస్తాయని తెలిపింది. కాగా అకోస్టబర్ 14న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా భారత్ -పాక్ మ్యాచ్ జరగనుంది. దాయాది దేశాల మధ్య పోరును ప్రత్యక్షంగా వీక్షించేందుకు భారీ సంఖ్యలో అభిమానులు అహ్మదాబాద్‌కు రానున్నారు. ఈక్రమంలో అక్కడి హోటళ్లకు డిమాండ్ పెరిగింది. మరోవైపు మ్యాచ్ జరిగే రోజు వివిధ నగరాల నుంచి అహ్మదాబాద్ వెళ్లేన్ల విమాన ధరలు సైతం ఆకాశాన్ని అంటుతున్నాయి. మ్యాచ్ ప్రారంభానికి కొన్ని గంటల ముందు ఈప్రత్యేక రైళ్లు సబర్మతీ, అహ్మదాబాద్ స్టేషన్లకు చేరుకుంటాయి. ఈరెండు స్టేషన్లు నరేంద్రమోదీ స్టేడియానికి దగ్గరగా ఉండటంతో అభిమానులు సులభంగా స్టేడియానికి చేరుకోవచ్చు. అదేవిధంగా మ్యాచ్ ముగిసే కొద్దిగంటల తర్వాత ఈరైళ్లు అహ్మదాబాద్ నుంచి తిరిగి బయల్దేరుతాయని, దాని వలన్ల అదేరోజు తిరిగి తమ స్వస్థలాలకు చేరుకోచ్చునని రైల్వే అధికారులు తెలిపారు.

## ఆసియా క్రీడల్లో భారత్‌కు ఖాయమైన వంద పతకాలు.. చరిత్రలో తొలిసారి




**హౌంగ్జౌ, అక్టోబరు 6 :** చైనాలోని హాంగ్జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే భారత్ పతకాల సంఖ్య 91కి చేరింది. అందులో 21 స్వర్ణాలు, 33 రజతాలు, 37 కాంస్యాలు ఉన్నాయి. వివిధ క్రీడాంశాల్లో మరో 9 పతకాలు ఖాయమయ్యాయి. దాంతో ఈ ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలో వంద పతకాలు చేరనున్నాయి. ఆసియా క్రీడల చరిత్రలో భారత్ ఏకంగా 100 పతకాలు సాధించడం ఇదే తొలిసారి కాబోతోంది. కాగా, సెప్టెంబర్ 24న ప్రారంభమైన ఈ ఆసియా క్రీడల్లో భారత్ ఆది నుంచి గతం కంటే మెరుగైన ప్రదర్శన కనబరుస్తోంది. తొలిరోజు నుంచి భారత పతకాల జోరు కొనసాగుతున్నది. దాంతో ఆసియాడ్ చరిత్రలో తొలిసారిగా ఇప్పుడు భారత్ ఖాతాలో 100 పతకాలు చేరబోతున్నాయి. గతంలో 2018 ఆసియా క్రీడల్లో భారత్ సాధించిన 70 పతకాలే ఇప్పటివరకు రికార్డుగా ఉంది. ఇప్పటికే ఆ రికార్డు బద్దలు కాగా, ఇప్పుడు ఏకంగా 100 పతకాల మార్కు దిశగా భారత్ దూసుకుపోతున్నది.

# ప్రపంచకప్‌లో పాకిస్థాన్ శుభారంభం

## నెదర్లాండ్స్‌పై 81 పరుగుల తేడాతో విజయం




**హైదరాబాద్, అక్టోబరు 6 :** 2023 ప్రపంచకప్‌లో భాగంగా హైదరాబాద్ వేదకగా జరిగిన రెండో మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. పాక్ నిర్దేశించిన 287 పరుగుల లక్ష్యాన్ని ఛేధించలేక 205 పరుగులుకే నెదర్లాండ్ ఆలౌటైంది. దీంతో 81 పరుగులతో పాక్ గెలుపొందింది. నెదర్లాండ్స ఓపెనర్లలో విక్రంజిత్ సింగ్ 52, బాస్‌లీడే 67 పరుగులతో పర్వాలేదనిపించినా ..మిగతా వారు క్రీజ్ ముందు నిలవలేకపోయారు. పాక్ బౌలర్లలో హరిస్ రవూఫ్ మూడు వికెటున్ల, హసన్‌అలీ రెండు, ఇఫ్లికర్ అహ్మద్, షాహీన్ షా అఫ్రీది, షాదాన్‌ఖాన్, మహ్మద్ నవాజ్ చేరో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ గెలిచిన నెదర్లాండ్ కెప్టెన్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుని పాకిస్థాన్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. పాక్ జట్టు తొలి 3వికెట్లు వెంటనే కోల్పోయినప్పటికీ వికెట్ కీపర్ మహ్మద్ రిజ్వాన్, సాద్ షకీల్ క్రీజ్‌లో కుదురుకుని స్కోర్‌బోర్డును ముందు కదిలించారు. ఈక్రమంలో వీరిద్దరు అర్ధసెంచరీలు చేశారు. అంతకుముందు ఇన్నింగ్స్ 4వ ఓవర్లో జమాన్ (12) ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో క్రీజ్‌లోకి వచ్చిన పాక్ కెప్టెన్ బాబర్ అజమ్ కేవలం 5పరుగులు చేసి తొమ్మిదో ఓవర్‌లో పెవిలియన్‌కు చేరాడు. ఆవెంటనే 10 ఓవర్లో మరో ఓపెనర్ ఇమామ్ (15) కూడా ఔటయ్యాడు. అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన కీపర్ రిజ్వాన్ (78 బంతుల్లో 68 పరుగులు ), సౌద్ షకీల్ (52బంతుల్లో ..68 పరుగులు)తో కలిసి స్కోర్‌బోర్డు పరుగులు పెట్టించారు. 29వ ఓవర్‌లో 158 పరుగుల వద్ద షకీల్ ఔట్‌కావడంతో వీరి భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. రిజ్వాన్ రనౌట్ రూపంలో పెవిలియన్ చేరాడు. దీంతో పాకిస్థాన్ 32ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. ఆతర్వాత మహ్మద్ నవాజ్ (39), సాదాబ్ ఖాన్ (32) కాసేపు బ్యాట్ ఝుళిపించారు. దీంతో పాక్ 49 ఓవర్లలో 286 పరుగులు చేసి ఆలౌట్ అయియ్యింది. నెబర్లాండ్స బౌలర్లలో బాస్‌డీ లీడ్ 9ఓవర్లలో 62 పరుగులు ఇచ్చి 4వికెట్లు పడగొట్టగా ..కోలిక్ అకెర్మాన్ 2వికెట్లు తీశాడు. అర్యన్‌దత్ ,వ్యాన్ బీక్, వ్యాన్ మీకెరన్ ఒక్కో వికెట్ చొప్పున తీశారు.

# పారిస్ ఒలింపిక్‌కు బెర్త్ ఖరారు




- ఆసియా క్రీడల్లో అదరగొట్టిన భారత్ హాకీ జట్టు
- ఫైనల్లో జపాన్‌పై గెలిచి స్వర్ణం కైవసం

**హోంగ్ఝౌ, అక్టోబరు 6 :** ఆసియా క్రీడల్లో భారత పురుషుల జట్టు అదరగొట్టింది. చైనాలోని హోంగ్ఝౌలో శుక్రవారం నాటి ఫైనల్లో జపాన్‌ను చిత్తుచేసింది. 5-1తో ప్రత్యర్థిని మట్టికరిపించి స్వర్ణం సాధించింది. అద్భుత విజయంతో ప్యారిస్ ఒలింపిక్స్ 2024టోర్నికి బెర్తును ఖరారు చేసుకుంది. ఇదిలా ఉంటే ..తాజా పతకంతో 19వ ఆసియా క్రీడల్లో భారత్ స్వర్ణాల సంఖ్య 22కు చేరింది. శుక్రవారం జరిగిన పోటీల్లో మెన్స్ హాకీలో స్వర్ణం సాదించగా మెన్స్ బ్రిడ్స్ టీం రజతపతకం సాధించింది. మెన్స్ 57 కేజీ ఫ్రీస్టైల్ రెజిన్లంగ్‌లో అమన్ సెహ్రావత్ కాంస్య పతకం సాధించాడు. మహిళల 76కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్‌లో కిరణ్ బిష్ణోయి కాంస్యం సాధించింది. అలాగే సెపక్‌టక్రా వుమెన్స్ టీం కాంస్య పథకం సాధించగా ..బ్యాడ్మింటన్ మెన్స్ సింగిల్స్ హెచ్ఎస్ ప్రణయ్‌కు కాంస్యం దక్కింది. అర్చరీ రికర్వ్‌మెన్స్ టీమ్: అతాను, ధీరజ్, తుషార్‌లకు రజతం వచ్చింది.

**ఇక్కడ పతకాలు ఖాయం ..**

క్రికెట్‌లో ఫైనల్‌కు చేరిన భారత్ పథకం ఖాయం చేసుకుంది. గెలిస్తే స్వర్ణం ఓడితే రజతం ఖాతాలోకి చేరనుంది. టీఇండియా ఫామ్‌ను బట్టి గోల్డ్‌రావడం ఖాయం. కబడ్డీ పురుషుల విభాగంలో భారత్ ఫైనల్‌కు చేరింద. సెమీస్‌లో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. మహిళాజట్టు కూడా సెమీస్‌లో నేపాల్‌తో తలపడనుంది. ఓడినా ప్లేఆఫ్‌లు లేకపోతే కనీసం కాంస్య పథకం ఖాయమవుతుంది. కాంపౌండ్ అర్చరీ వ్యక్తిగత విభాగంలో అభిషేక్ వర్మ ,ఓజాస్ ప్రవీణ్ ఫైనల్‌కు చేరారు. శనివారం ఈవెంట్ జరగనుంది. దీంతో గోల్డ్ లేదా సిల్వర్ పతకాలు భారత్‌వేన. అఆలగే మహిళల అర్చరీ విభాగంలోనూ జ్యోతి సురేఖ ఫైనల్‌కు వెళ్లింది. ఇది కూడా శనివారమే జరగనుంది. ఈవిభాగంలో పతకం రానుంది. బ్రిడ్జ్‌లో భారత పురుషుల జట్టు ఫైనల్‌లో హాంకాంగ్‌తో ఇవాళ తలపడనుంది. ఒక్కడ పతకం ఖాయం, బ్యాడ్మింటన్‌లో సాత్విక్, సాయిరాజ్ -చిరాగ్ శెట్టి జోడి సెమీస్‌లో మలేషియా జోడీతో తలపడనుంది. ఇందులో గెలిస్తే ఫైనల్‌కు వెళ్తుంది. ఓడినా కాంస్య పతకం సాధిస్తుంది. ఇప్పటివరకు వచ్చిన పతకాలు వచ్చే పథకాలను కలిపితే మొత్తం 99పతకాలు అవుతాయి. అయితే రెజ్లర్లు, చెస్ ఈవెంటున్ల ఉన్న నేపథ్యంలో సెంచరీ మార్క్ తాకడం పెద్దకష్టంకాదు. గత ఆసియా గేమ్స్‌లో (2018)లో భారత్ అత్యధికంగా 70పథకాలు సాధించింది. ఈసారి ఆరికార్డును అధిగమించి 90పథకాలతో పాయింట్ల పట్టికలో నాల్గొవ స్థానంలో ఉంది.

## బిజెపి ఎన్నికల శంఖారావం పూరించాం

### కాంగ్రెస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సాధనలో యువత బలిదానాలకు, వందలాది మంది విద్యార్థులను చంపిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు తెలంగాణలో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని తేల్చి చెప్పారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. బిజెపి తెలంగాణ ఎన్నికల శంఖారావాన్ని పూరించిందన్నారు. ప్రధాని మోడి మోడి పాలమూరు నిజామాబాద్ సభలో పాల్గొని తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన శంకుస్థాపనలు చేశారని, మోడి సభలకు భారీ ఎత్తున జనం హాజరు అయ్యారని, ప్రధాని నరేంద్రమోడి మీద తెలంగాణ ప్రజలకు ఎంతో గౌరవం ఉందన్నారు. దళిత సిఎం అంటూ వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కెసిఆర్, దళితులను దద్దమ్మలుగా చిత్రీకరించి, కెసిఆర్ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నారని ఆయన ఆక్షేపించారు. పార్లమెంట్‌లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం బిల్లు పాస్ అవుతుంటే పాల్గొనని మూర్ఖుడు కెసిఆర్ అని, అలాంటి వ్యక్తికి తెలంగాణను ఏలే హక్కు లేదన్నారు. తాగుడు వల్ల అనేక మంది ఆడబిడ్డల పుస్తెలు తెగాయన్నారు. సంక్షేమం గురించి మాట్లాడే హక్కు కెసిఆర్‌కు లేదన్నారు. తెలంగాణలో ప్రభుత్వ భూములు,మద్యం అమ్మనిదే పాలన సాగే పరిస్థితి లేదన్నారు. నిజాం వారసులైనా మజ్లీస్‌తో కెసిఆర్ చేతులు కలిపాడన్నారు. మోడి పర్యటన తరువాత తెలంగాణలో బిజెపి బలం మరింత పెరిగిందన్నారు. ఖచ్చితంగా తెలంగాణ కాషాయ జెండా ఎగురుతుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ముగ్గురు ఎంపిలు మహిళా రిజర్వేషన్ల బిల్లుకు దూరంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ సహకారంతో అధికారంలోకి రావాలని ఎంఐఎం కుతూహలంగా ఉందన్నారు. పబ్లిక్ సర్వీస్ పరీక్షలను సరిగ్గా నిర్వహించలేని బిఆర్ఎస్ ప్రభుత్వం... మోడీ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమన్నారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమం పట్టని ప్రభుత్వం

- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- కార్పొరేషన్ ఏర్పాటు హామీ అటుకెక్కించిన సర్కార్
- టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ వినోద్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** తెలంగాణ నుంచి 15లక్షల మంది గల్ఫ్‌కు వలసవెళ్ళి విదేశీ మారకం పంపిస్తున్నా వారి సంక్షమం తెలంగాణ ప్రభుత్వం విస్మరిస్తున్నదని టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ వినోద్‌కుమార్, చాంద్‌పాషా ఆరోపించారు. గాంధీభవన్ లో శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ కేరళలో గల్ఫ్‌దేశాలకు వెళ్ళిన వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అక్కడ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 500 కోట్ల రూపాయలతో గల్ఫ్ సంక్షేమ బోర్డు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చి అమలు చేయడంలేదని ఆరోపించారు. జిల్లా కేంద్రాలలో గల్ఫ్ కార్మికుల కోసం హెల్ప్ డెస్క ఉండాలని కోరారు. గల్ఫ్‌లో చనిపోయిన వారికి ఐదులక్షల జీవిత భీమా ప్రకటించారు కానీ ప్రభుత్వం అమలు చేయడంలేదని విమర్శించారు. ప్రతి రోజు గల్ఫ్ నుంచి రెండు శవపేటికలు వస్తాయని ఆయన తెలిపారు. అయినా వారికి బీమా ఇవ్వడంలేదు. గల్ఫ్ కార్మికులు ఓటుహక్కు వినియోగం చుకొనే విధంగాచూడాలని ఎన్నికల సంఘంను ఆయన డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్, బిజెపి మెప్పు కోసం అసదుద్దీన్ వ్యాఖ్యలు

### కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ ఆరోపణ

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ బిజెపి మెప్పుకోసం అసదుద్దీన్ రేవంత్‌రెడ్డిని ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, వీరసావర్కర్ భక్తుడిగా నిందిస్తూ వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ అసదుద్దీన్ ఇంగిత జ్ఞానం లేకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని నిందించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులను రెచ్చగొట్టడానికి అసదుద్దీన్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పట్ల మీరు దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డిని భాగ్యలక్ష్మీ ఆలయంకు వచ్చి ప్రమాణం చేయాలని అసదుద్దీన్ కోరడం సంతోషించదగ్గ పరిణామం ఎందుకంటే గతంలో చార్మినార్‌కు భాగ్యలక్ష్మీ ఆలయం ఒక మచ్చ అని అసదుద్దీన్ అనడం జరిగిందని గుర్తుచేశారు. అసదుద్దీన్ భాగ్యలక్ష్మీ అమ్మవారిని నమ్మడం సంతోషం అని ఆయన అన్నారు.



## రామోజీరావును కలిసిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 6:** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావును బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం సాయంత్రం కలిశారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఫోటోలను పోస్ట్ చేశారు. ఆయన ఒక మార్గదర్శకుడు,దూరదృష్టి గలవాడు, ఆయన సినిమా,మీడియా ప్రపంచానికి చేసిన కృషి అసంఖ్యాకమైన వ్యక్తులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేత ప్రకాశ్ జవడేకర్ కూడా పాల్గొన్నారు.

## కరెంటు లేక పంటలు ఎండుతున్నాయ్: ఎన్‌విఎన్ చారీ

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** 24 గంటల కరెంటుతో 8వేల కోట్ల రూపాయలు దోచుకున్నారఎని టిపిసిసి అధికార ప్రతినిధి ఎస్‌విఎన్ చారీ అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ కాళేశ్వరం, పాలమూరు, రంగారెడ్డి నీటి పథకాల ద్వారా నీళ్ళు తెచ్చామని అన్నారు ఎక్కడ కూడా నీటి వనరులు నిండుగా లేవని అన్నారు.పంటలు ఎండి రైతులు రోడ్డుపై ఆందోళను చేస్తున్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో కరెంటు లేక పంటలు ఎండుతున్నాయని లక్షలు పెట్టి కరెంటు కొంటున్నా ఎక్కడ 24 గంటల కరెంటు సరఫరా చేయడంలేదఎని పిసిసి అధికార ప్రతినిధి ఎస్‌వి ఎన్‌చారీ ఆవేదన చెందారు. కరెంట్ లేదంటే కరెంట్‌తీగలు పట్టుకొమ్మని చెబుతున్నారు. మూడు నెలలుగా లాగ్‌బుక్‌లు ఎందుకు కనపడటంలేదో కేటిఆర్ చెప్పాలఎని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలతో కెసిఆర్‌కు జ్వరం

### నకిరేకల్‌లో వేముల వీరేశానికి తిరుగులేదు

### కాంగ్రెస్‌పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన కా ంగ్రెస్‌పార్టీ సమావేశంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో తెలంగాణలో సిఎం కెసిఆర్ జ్వరం పట్టుకుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్‌పార్టీలో చేరిన సందర్భంగా తొలిసారిగా నకిరేకల్‌కు విచ్చేసిన సందర్భంగా కోమటిరెడ్డికి భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపి కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు రాగానే కెసిఆర్‌కు పథకాలు గుర్తుకు వస్తాయని, అవి అయిపోగానే ప్రజలు గుర్తుకురారని విమర్శించారు. ఎన్నికల్లో డబ్బులు ఖర్చుచేసి గెలవాలని బిఆర్ఎస్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ప్రతి నియోజకవర్గానికి రూ.15 కోట్లు ఖర్చు పెట్టేందుకు పంపిందన్నారు. నకిరేకల్‌లో రోడ్డు వెడల్పు కార్యక్రమం జరిగిన ఎంతోమంది ఇండ్లు కోల్పోయినా వారికి ఎలాంటి నష్టపరిహారం అందించలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డికి డిపాజిట్ కూడా దక్కదన్నారు. డిపాజిట్ రాకుండా చూసుకునే బాధ్యతను పటేల్ రమేష్‌రెడ్డి, వట్టె జానయ్యలు చూస్తారన్నారు. తాను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కా ంగ్రెస్‌పార్టీలో సిఎం ఎవరైనా కావచ్చుననన్నారు. వచ్చే ఎన్నికల్లో నకిరేకల్‌లో ఎగిరేది కాంగ్రెస్‌పార్టీ జెండాయేనని, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం గెలుపు ఖాయమని, భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు.

ఆలిండియా కాంగ్రెస్‌పార్టీ నాయకులు మధు యాష్కీగౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో సిఎం కెసిఆర్‌తోపాటు కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోపిడీ చేస్తుందని విమర్శించారు. చేయి చేయి కలిపి కా ంగ్రెస్‌పార్టీ సోదరులంతా వచ్చే ఎన్నికల్లో ఒక్కతాటిపై నిల్చొని కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలవాలని, పార్టీని మోసం చేసిన దుర్మార్గులను ఓడించాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లు రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు 25సీట్లకు మించి రావని మధుయాష్కీ స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మొత్తం క్లీన్‌స్వీప్ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో వీరేశాన్ని భారీ మెజార్టీలో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకి శిరస్సు వంచి అభివాదం చేసు_న్నానని, ఎంతో నమ్మకంతోపార్టీలోకి చేర్చుకున్న భువనగిరి ఎంపి, స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపి ఆదేశానుసారం పనిచేస్తానని వీరేశం స్పష్టం చేశారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్న పనిచేసిన నాయకుల ఆధ్వర్యంలోనే తనతో పార్టీ లో చేరిన వారు పనిచేస్తారని, నియోజకవర్గంలో మండల కమిటీలు పాతవే ఉంటాయని వీరేశం స్పష్టం చేశారు.

## కమ్మ సామాజిక వర్గానికి 10 సీట్లు కేటాయించాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేణుకాచౌదరి

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త :** కమ్మ సామాజిక వర్గంకు తెలంగాణ శాసనసభ ఎన్నికలలో 10 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని మాజీ కేంద్ర మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రేణుకచౌదరి కోరారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కమ్మ సామాజిక ఐక్యవేదిక నాయకులు శుక్రవారం కలిసి సమావేశం అయినారు.ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రచ్చితంగా అవకాశాలు కల్పిస్తామని హామి ఇచ్చారని రేణుకాచౌదరి తెలిపారు.

కమ్మ సామాజిక వర్గం ఓటు బ్యాంకుగా చూడవద్దని కోరామని ఆమె తెలిపారు. కమ్మ సామాజిక వర్గంకు రాజకీయంగా సమాన అవకాశాలు లభించడంలేదని అమె అన్నారు. సామాజిక సమతుల్యత పాటించాలని ఆమె సూచించారు.

## మహేష్‌బాబుచే 'హాయ్‌నాన్న' సెకండ్ సింగిల్

నాచురల్‌స్టార్ నాని, బ్యూటిఫుల్ మృణాల్ ఠాకూర్ తొలిసారి జంటగా నటిస్తున్న పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న.. సాధారణ ప్రేమకథ కాదు .. ఈచిత్రం తండ్రీ కూతుళ్ల అందమైన భావోద్వేగ ప్రయాణాన్ని ప్రజెంట్ చేస్తుంది... వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై, మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈచిత్రంతో శౌర్యన్ దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.. బేబీ కియారా ఖన్నా నాని కూతురుగా నటించింది.. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ చిత్రం నుంచి సెకండ్ సింగిల్ రాజు బొమ్మ పాటను విడుదల చేశారు. సూపర్‌స్టార్ మహేష్ బాబు ఈపాటను లాంచ్ చేశారు. నన్ను కదలించినట్టే ప్రతి తండ్రిని హత్తుకునే పాటిది.. అని శుభాకాంక్షలు తెలిపారు.. గాజుబొమ్మ ఒక తండ్రి కూతురు పంచుకునే అందమైన ప్రేమను ఎస్టాబ్లిష్ చేసింది.. ఈపాట తన కూతురికి పంచిన ప్రేమతో పాటు సింగిల్ పేరెంట్‌గా ఉండటంతో అతని భావోద్వేగ అనుబంధం ప్రజెంట్ చేసింది. అబ్దుల్ వహాబ్ ఈ ప్రత్యేకమైన పాటకు సరైన ట్యూన్ స్వరపరిచారు.. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రం డిసెంబర్ 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



## 'లియో' పవర్‌ప్యాక్డ్ ట్రైలర్ రిలీజ్

దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ క్రేజీ ప్రాజెక్టు లియో కోసం దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం ప్రొమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. 7 స్క్రీన్ స్టూడియోస్‌పై ఎస్ఎస్ లలిత్‌కుమార్ నిర్మిస్తున్నారు. జగదీష్ పళనిసామి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో విజయ్ సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సంజయ్‌దత్, ప్రియా ఆనంద్, అర్జున్ ఫర్జా, గౌతమ్‌మీనన్, మిస్కిన్, మన్సూర్ ఆలీఖాన్, మాధ్యూ థామస్ ఇతర ముఖ్యపాత్ర ల్లో నటిస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్‌ను మేకర్స్ శుక్రవారం విడుదలచేశారు.. ఒక సీరియల్ కిల్లర్ నడి రోడ్డుపై గుడ్డిగా షూట్ చేస్తున్నాడు. అల్‌రెడీ రోడ్డుమీద చాలా మంది చనిపోయారు. అపుడు ఒక పోలీస్ ఆఫీసర్ ధైర్యంగా ముందుకు వచ్చి ఆ కిల్లర్‌ను కాల్చేస్తాడు.. ట్రైలర్ అద్యంతం టెర్రిఫిక్ అండ వైల్డ్‌గా ఉంది. ట్రైలర్ ఈచిత్రంపై భారీ అంచనాలను పెంచేసింది.. అక్టోబర్ 19న లియో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



## 'ప్రేమ విమానం' ట్రైలర్ రిలీజ్

భారతదేశపు అతిపెద్ద ఓటిటి జీ5 నుంచి ప్రతిష్టాత్మకంగా డిజిటల్ చిత్రం ప్రేమ విమానం ట్రైలర్‌ను హైదరాబాద్‌లోని చీర్స్ ఫౌండేషన్ వద్ద అనాథ పిల్లలు,తారాగణం సమక్షంలో విడుదల చేసింది.. ఇది ఒక విమానంలో ఆకాశంలో ఎగరాలని తహతహలాడే ఇద్దరు పిల్లలు , ఇంటి నుంచి దూరంగా విమానంలో వెళ్లిపోయి వేరే దేశంలో సెటిల్ అవ్వాలని కోరకునే ఇద్దరు ప్రేమికుల కథ . విధి ఆడిన నాటకలంలో ఈ జీవితాలు ఊహించని మలుపులు, హాస్యం, కన్నీళ్లు ఆనంద క్షణాల కలగలుపుతో వీరి జీవితాలు చిక్కుల్లో పడతాయి.. సంతోష్ కట్టా దర్శకత్వం వహించారు.. ఈ ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో సంగీత్ శోభన్, శాన్వే మేఘన, దేవాన్ష్ నామా, అనిరుధ్ నామా, అనసూయ భరద్వాజ్, వెన్నెల కిశోర్ తదితరులు నటించారు. ఈచిత్రం అక్టోబర్ 13 నుంచి జీ5లో ప్రసారం కానుంది. అభిషేక్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రం ప్రేక్షకులకు వినోదాన్ని పంచనుందని తెలిపారు.





## సురేష్ కొండేటికి మెగా విషెస్

సినీ జర్నలిస్టు, సినిమా డిస్ట్రిబ్యూటర్, నిర్మాత, నటుడు, మెగా పీఆర్వో సురేష్ కొండేటి తన పుట్టినరోజును శుక్రవారం జరుపుకున్నారు.. ఆయన పుట్టినరోజుసందర్భంగా మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి నివాసంలో సురేష్ కొండేటికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సురేష్ ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఇక ఆ తర్వాత మెగాస్టార్ సురేష్‌చే కేట్ కట్ చేయించారు.


## సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ ' ది గ్రేట్ ఇండియన్ సూసైడ్'

మదనపల్లెలో కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం ది గ్రేట్ ఇండియన్ సూసైడ్.. అక్టోబర్ 6 నుంచి ఆహాలో ప్రసారం కానుది. ఈసినిమాకు విప్లవ్ కోనేటి దర్శకత్వం వహించారు.. హెబ్బాపటేల్ ముఖ్యపాత్రలో నటిస్తున్న ఈసినిమాలో నరేశ్ వీకే, పవిత్రా లోకేష్, జయప్రకా ష్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అక్టోబర్ 6 నుంచి ఆహాలో స్ట్రీమింగ్‌కు వచ్చింది..




ఈసందర్భంగా మీడియాతో యూనిట్ మాట్లాడింది.. దర్శకుడు మాట్లాడుతూ, సినిమాకు పనిచేసిన టెక్నీషియన్లకు కృతజ్ఞతలు అని తెలిపారు.. నరేష్‌గారు తక్కువ సీన్స్ చేసినా ఎక్కువ ఇంపాక్ట్ ఉంటుందన్నారు. ఈసినిమాలో పవిత్ర లోకేష్‌గారి క్యారెక్టర్ చూస్తే బయట లాంటి లేడీస్ ఉంటారా అన్పిస్తుందన్నారు. మీకొక డిఫరెంట్‌ను హెబ్బాను చూపించటం జరుగుతోందన్నారు.. రామ్‌కార్తీక్ తనను తాను ప్రూవ్ చేసుకున్నారన్నారు. హెబ్బాపటేల్, హీరో రామ్ కార్తీక్ తదితరులు మాట్లాడారు.

## నెట్‌ఫ్లిక్స్‌లో 'ఖుషి'కి సూపర్బ్ రెస్పాన్స్..



విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటించిన ఖుషి సినిమా.. టాలీవుడ్‌కు రీసెంట్ బ్లాక్‌బస్టర్ అందించింది. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. నమ్మకాలు, సంప్రదాయాలు, వేరైనావని, ఒక జంట ప్రేమకు అడ్డురావనే సందేశాన్ని లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఖుషిని రూపొందించారు దర్శకుడు శివ నిర్వాణ . సెప్టెంబర్ 1న పాన్‌ఇండియా మవీగా థియేటర్లఓల రిలీజై ఘనవిజయాన్ని సాధించింది.. విప్లవ్‌గా విజయ్, ఆరాధ్యగా సమంత నటన ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. ఖుషి సినిమా రీసెంట్‌గా నెట్‌ఫ్లిక్స్ ద్వారా డిజిట్ స్ట్రీమింగ్‌కు వచ్చింది.. హిందీ సహా తెలుగు, తమిళ, కన్నడ మలయాళంలో ఖుషికి నెట్‌ఫ్లిక్స్‌లో సూపర్బ్ స్పందన వస్తోంది.. ఖుషి నెట్‌ఫ్లిక్స్‌లో ట్రెండింగ్‌లో ఉంది.. తమ సినిమాకు ప్రేక్షకులు చూపిస్తున్న ఆదరణ పట్ల సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేశారు హీరో విజయ్ దేవరకొండ. ఆయన ప్రేక్షకులకు థాంక్స్ చెప్పారు..



న్యూ ఫొటో షూట్
తమన్నా భాటియా

## 'మ్యాడ్'కు బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు: టీం

ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుమార్తె హారిక సూర్యదేవర నిర్మాతగా పరిచయమైన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్.. సూర్యదేవర నాగవంశీ సమర్పించిన ఈ సినిమాకు ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయం అయ్యారు.. ఈ వినోదాత్మ చిత్రంలో సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ శ్రీగౌరీ ప్రియారెడ్డి, అవంతిక నసీల్‌కుమార్, గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రల్లో నటించారు. శుక్రవారం విడుదలైన ఈచిత్రం మంచి హిట్‌టాక్‌ను సొంతం చేసుకుం ది..



ఈనేపథ్యంలో తాజాగా సక్సెస్‌మీట్‌ను యూనిట్ నిర వ్హించింది.. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, అందరూ కొత్తవాళ్లు కలిసి చేసిన ప్రయత్నమన్నారు. సినిమా బాగుందన్నారు.. ఆడియెన్స్‌కు నచ్చుతుందనే నమ్మకతో ఈసినిమాకు అంత కాన్ఫిడెంట్‌గా ప్రమోట్ చేశామన్నారు. కొత్త వాళ్ల నటించిన ఈసినిమాకు ఇంత మంచి ఓపెనింగ్స్ రావటం సంతోషంగా ఉందన్నారు. ఇలాం టి సినిమాలు చేయటానికి మరింత ధైర్యం వచ్చిందన్నారు. సినిమాకు పాజిటివ్ టాక్ రావటంతో రాబోయే రోజుల్లో మరిన్ని వసూళుల రాబడుతుందని తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్, సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ తదితరులు మాట్లాడారు. అనంతరం సక్సెస్‌కేక్‌ను కట్‌చేశారు.

## కంటెంట్ బాగుంటే సక్సెస్ గ్యారెంటీ: నిర్మాత శింగనమల కల్యాణ్



సినిమా మీద ఇష్టం ఏర్పడితే మనం ఏ వృత్తిలో ఉన్నా ఫిలిం ఇండస్ట్రీవైపు ఆకర్షిస్తుంటుంది.. అలా సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉంటూ నిర్మాతగా , ఫైనాన్షియర్‌గా సినిమాల మీద తనకున్న ప్యాషన్ చూపిస్తున్నారు శింగనమల కల్యాణ్. తన సినీవ్యాలీ మూవీస్‌లో ఈ ఇయర్ బాగ్‌సాలే సినిమాను నిర్మించిన ఆయన దాము రెడ్డితో కలిసి గరుడ ప్రొడక్షన్స్, పింగో పిక్చర్స్ పార్టనర్ షిప్‌లో ప్రొడ్యూస్ చేస్తున్న కొత్త సినిమా రాక్షస కావ్యం... అభయ్ నవీన్, అన్వేస్ మైఖేల్, పవన్ రమేష్, దయానందరెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధానపాత్రల్లో నటించారు.. దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందించారు. అక్టోబర్ 13న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.ఈనేపథ్యంలో నిర్మాత శింగనమల కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఆసక్తి ఉండేది.. వృత్తిపరంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నా సినిమా ఇండస్ట్రీ మీద ఇష్టం తగ్గలేదు.. యూరప్, మిడిల్ ఈస్ట్ కంట్రీస్‌లో పనిచేశాను.. 15ఏళ్లుగా అమెరికాలోసాఫ్ట్‌వేర్ కంపెనీలో వర్క్ చేస్తున్నాను.. ఒకరోజు ప్రొడ్యూర్ దామురెడ్డిని మధుర శ్రీధర్‌రెడ్డి నా దగ్గరకు తీసుకొచ్చారు.. రాక్షస కావ్యం కథ బాగుంది.. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో రా అండ రస్టిక్ మూవీ అని చెప్పాడు. సినిమా స్టోరీ లైన్ నచ్చింది. అలా రాక్షస కావ్యం మూవీ ప్రొడక్షన్‌లో అడుగుపెట్టాను. రాక్షస కావ్యం సినిమా కథ సహజంగా సాగుతుంది. ఎక్కువ మెలొడ్రామా చూపించటం లేదు. మనం రియల్ లైఫ్‌లో చూసే దానికి దగ్గరగా ఉంటుంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతికి చెదిన మనుషులు, బస్తీల్లో ఉండేవాళ్ల మైండ్ సెట్, జీవన విధానం మూవీలో కన్పిస్తుంది.. అక్కడ తాగుడుకు బానిసై పిల్లలను చదివిం చకుండా పనికి పంపిస్తుంటారు.. ఈ కథలో విలన్స్ గెలవాలి. ఎపుడూ హీరోలే ఎందుకు గెలవాలి.. అనే కామెడీ పాయింట్ కూడ కొత్తగా ఉంటుంది.. మన సినిమాల్లో విలన్స్‌ను ఎలా తక్కువ చేసి చూపిస్తున్నారు.. హీరోలను ఎలా హైప్ చేస్తున్నారు అని చెప్పే సరదా సీన్స్ కూడ ఉంటాయి. ఈచిత్ర కథకు పురాణాల్లోని ఓ సందర్భం రిలేట్ అయి ఉంటుది.. కథను చెప్పిదానికంటే బాగా తెరకెక్కించారు దర్శకుడు శ్రీమాన్.. ఎలాంటి ఫాంటసీ, మెలొడ్రామా, ఫారిన్ లొకేషన్స్ షూట్స్ లేకుండా సహజంగా మనం బస్తీల్లో చూసే వ్యక్తుల జీవితాలను రా అండ్ రస్టిక్‌గా రూపొందించారు. అక్టోబర్ 13న సినిమాను రిలీజ్ చేస్తున్నామని తెలిపారు. మా బ్యానర్ నుంచి వరుసగా చిత్రాలు చేయబోతున్నాం.. ప్రస్తు తం టాంగా ప్రొడక్షన్స్ అధినేత విజయ్ మిట్టపల్లి భాగస్వామ్యంతో మా సంస్థ నిర్మిస్తున్న ప్రేమకథ అనే సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉందన్నారు. నవంబర్‌లో రిలీజ్‌కు రెడీ చేస్తున్నాం.. మరో మూవీ క్రిస్మస్‌కు లేదా జనవరిలో రిలీజ్ చేయాలనకుంటున్నా.. దీన్ని అమెరికాలో షూట్ చేశాం.. మా సంస్థలో సంజీవ్‌రెడ్డి దర్శకత్వంలో చైతన్యరావ్ హీరోగా సినిమాను అక్టోబర్‌లో ప్రారంభించ బోతున్నాం..

## మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్‌లో అల్లు అర్జున్ మైనపు విగ్రహం



పుష్ప చిత్రంలోని నటనకు గానూ ఇటీవలే నేషనల్ అవార్డు పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇపుడు మరో అరుదైన ఘనతను సాధించారు. మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్‌లో మైనపు విగ్రహం ఉన్న మొదటి తెలుగు నటుడిగా ఐకాన్‌స్టార్ రికార్డు క్రియేట్ చేయబోతున్నారు.. తాజాగా మేడమ్ టుస్సాడ్స్ దుబాయ్ వారు అల్లు అర్జున్ కొలతలు తీసుకుంటున్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది.. ఈ వీడియోలో అల్లు అర్జున్ నల్లటి సూట్ ధరించి కన్పించారు. ఈ ఏడాది ప్రారంభంలో దుబాయ్‌లోని మేడమ్ టుస్సాడ్స్‌లో ప్రముఖుల , కళాకారుల మధ్య ఒక సిట్టింగ్ జరిగింది.. ఇందులో ఒక్కొక్కరి నుంచి 200కు పైగా కొలతలను వారు సేకరించారు. అద్భుతమైన మైనపు విగ్రహాలను రూపొందించటానికి డిటైల్డ్‌గా కొలతలు తీసుకునే ప్రక్రియ ఎప్పటి నుంచో ఉంది.. ఈ కొలతలతో వారు రూపొందించే విగ్రహాల పక్కన ఒరిజినల్ వ్యక్తులు నిలబడినా, ఎవరు నార్మలో కనిపెట్టటం కష్టమయ్యేంత అద్భుతంగా మైనపు విగ్రహాలను రూపొందిస్తారు. అల్లు అర్జున్ నేడు ప్రపంచానికి తెలిసిన నటుడు.. తన విలక్షణమైన నటనతో గ్లోబల్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్నారు. నేషనల్ అవార్డు పొందిన తొలి తెలుగు హీరోగా చరిత్ర సృష్టించటమే కాకుండా, ప్రాంతీయ సరిహద్దులను అధిగమించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాట్లాడే వారినే కాకుండా, ఇతర భాషల వారిని సైతం తన అసాధారణమైన నటనా పటిమతో ఫ్యాన్స్ అయ్యేలా చేసుకున్నారు. కాగా పుష్ప 2 అయిన పుష్ప దిరూల్ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.. ఈసినిమా వచ్చే ఏడాది ఆగస్టు 15న భారీస్థాయిలో విడుదల కానుంది.

## మరోసారి 'రతినిర్వేదం' సందడి



యదార్ధ సంఘటనలతో కూడుకున్న పేరొందిన నవలన రతినిర్వేదం.. 1978లో సినిమా తెరకెక్కి విజయవంతమైంది.. అదే టైటిల్‌తో 2011లో తెరకెక్కించారు.. దర్శకుడు టికె రాజీవ్ కుమార్, శ్వేతామీనన్ కీలకపాత్ర పోషించారు. శ్రీజిత్ విజయ్ కీలక పాత్రధారుడు.. మలయాళంలో తెరకెక్కిన ఈచిత్రం తెలుగులోనూ విడుదలై సంచలన విజయం సాధిం చింది.. తాజాగా ఈచిత్రం మరోసారి ప్రేక్షకుల్ని అలరించటానికి సిద్ధమవుతోంది.. ఈనెల 11న ఈచిత్రాన్ని రీరిలీజ్ చేయబోతున్నారు..

## చిన్ననాటి స్నేహితులను మర్చిపోను: మారుతి



బాల్యం నుంచి ప్రతిదశలోనూ మన జీవితంలో ఎంతోమంది పరిచయం అవుతూ ఉంటారని, కాలక్రమంలో అందులో కొందరినీ మనం మర్చిపోవటం సహజమని, అయితే జీవితపు తొలి దశలో ప్రేమాభిమానాలు కురిపించే బాల్య స్నేహితులను మాత్రం కాదని ప్రముఖ దర్శకుడు మారుతి అన్నారు. అక్టోబర్ 1న మచిలీపట్నం జార్జికారనేషన్ హైస్కూలకు చెందిన బాల్యస్నేహితులు గెట్ టుగెదర్ కార్య క్రమం నిర్వహించారు.. ఈసందర్భంగా వారు మారుతిని ప్రేమగా సత్కరించారు.. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా ఓ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్‌గా క్షణత తీరిక లేకుండా ఉన్న ఆయన ఈ కార్యక్రమానికి విచ్చేసి దాదాపు 4 గంటల పాటు చిన్ననాటి స్నేహితులను పేరు పేరూ పలకరించి వారితో గడపటం విశేషం.. ఈసందర్భంగా తన చిన్ననాటి సంఘటనలు, తాను కష్టపడి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎదిగిన విధానానిన వివరించటంతోపాటు తన స్నేహితులు, ఎవరెవరు ఏఏ రంగాల్లో ఉన్నారు.. వారు కూడ జీవితంలో ఎదగటానికి ఎంతకష్టపడ్డారు. అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విశిష్ట అతిథులుగా 30 ఏళ్ల క్రితం ఈ స్కూలులో తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారికి గౌరవసత్కారం అందజేశారు. ఈనెల 8న తన పుట్టినరోజు జరుపుకోనున్న మారుతికి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## 'టైగర్ నాగేశ్వరరావు'.... ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడ



మాస్ మహారాజా రవితే తన తొలి పాన్ ఇండియా చిత్రం టైగర్ నాగేశ్వరరావుతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు.. వంశీ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ ప్రతిష్టాత్మకంగా భారీస్థాయిలో నిర్మించారు.. ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోయేలా చేయటానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రమోషన్స్‌పై భారీగా ఖర్చుచేస్తూ, సినిమాపై ఉత్సాహం నింపేందుకు నిర్మాత తన సజెషన్స్ ఇస్తున్నారు. ఈసినిమా ట్రైలర్‌ను ఇటీవల ముంబైలో జరిగిన ఈవెంట్‌లో విడుదలైన సంగతి తెలిసిందే.. మేకర్స్ ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడ ట్రైలర్‌ను విడుదల చేశారు. అందులో ఒక యాంకర్ క్లిప్‌లోని కంటెంట్‌ను వివరిస్తున్నారు. భారతదేశంలోనే సైన్ భాషలో విడుదలైన తొలి ట్రైలర్ ఇదే.. మిగతా ట్రైలర్స్‌తో పాటు సైన్ లాంగ్వేజ్ ట్రైలర్‌కు కూడ అద్భుతమైన స్పందన వచ్చింది...ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువ చేయాలని అక్టోబర్ 20న ఇండియన్ సైన్ లాంగ్వేజ్‌లో కూడ సినిమాను విడుదల చేస్తున్నట్టు నిర్మాత తెలిపారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ ఈచిత్రంలో కథానాయికుల.. దసరా సందర్భంగా అక్టోబర్ 19న అన్ని దక్షిణాది భాషలు, హిందీలో విడుదల కానుంది.

## 'యజ్ఞ' ట్రైలర్



నిర్మాతలు చిలుకోటి రఘురామ్ చలపల్లి విఠల్‌గౌడ్, చిత్తజల్లు ప్రసాద్ దర్శకత్వంలో ఆర్ఆర్ మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎల్‌వి ప్రసాద్ ల్యాబ్ థియేటర్‌లో హారర్, కామెడీ, యాక్షన్‌గా రూపొందుతున్న చిత్రం యజ్ఞ.. ఈచిత్రం ట్రైలర్, పాటలను విడుదల చేశారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సు చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ , జహీరాబాద్ ఎమ్మెల్యే సాయివెంట్, యార్లగడ్డ రజీన, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్నారు. ప్రతాని మాట్లాడుతూ, కొత్త చిత్రాలను ఆదరించాలని, అపుడు వారు మరిన్ని సినిమాలు చేయటానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ, సినిమా మంచి విజయం సాధించాలని కోరకుంటున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, స్టోరీ చాలా అద్భుతంగా ఉంటుందన్నారు. ప్రేక్షకులకు ఏం కావాలో అన్ని అంశాలుంటాయని తెలిపారు. సుమన్‌శెట్టి, జబర్దస్త్ అప్పారావు, పొట్టి చిట్టిబాబు, హీరో శివ, ప్రదాప్‌రెడ్డి, హీరోయిన్ గోవాజ్యోతి, ఐటమ్‌సాంగ్ సునీత, స్వర్ణ లత, పూజితశ్రీ, కాళదాసు, దుర్గ, అన్నపూర్ణ యాదవ , విలనగా చెన్నకేశవ నటిస్తున్నారు.,

## 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' టీజర్ డేట్

సుహాస్ హీరోగానటిస్తున్న కొత్త సినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. అంబాజీ పేట మ్యారేజి బ్యాండు సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ సినిమా టీజర్‌ను ఈనెల 9న రిలీజ్ చేయబోతున్నారు.. టీజర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా లీడ్ యాక్టర్స్ అందరూ ఉన్న పోస్టర్‌ను రివీల్ చేశారు. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున ఈచిత్రంలో మ్యారేజ్ బ్యాండు లీడర్‌గా మల్లి క్యారెక్టర్‌లో సుహాస్ కన్పించబోతున్నారు. త్వరలో థియేటర్లలో ఈచిత్రం విడుదల కానుంది.




# యంగెస్ట్ ఫిమేల్ 'సిఎ'గా గిన్నిస్ బుక్‌లోకి..



**విజయం గురించి కలలు కనేవారికి.. విజేతల నోటి నుంచి వచ్చిన మాటలు ఆణిముత్యాలు అవుతాయి. ఆచరణకు కొత్త మెరుగులు దిద్దుకునే పాఠాలు అవుతాయి. వరల్డ్ యంగెస్ట్ ఫిమేల్ చార్టర్డ్ అకౌంటెండ్‌గా గిన్నిబుక్‌లోకి ఎక్కిన నందిని అగర్వాల్ జోష్ టాక్ (ఇన్‌స్పిరేషనల్ టాక్స్)తో వ్యక్తిత్వ వికాస కోణంలో విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన మాటలు చెబుతోంది.**

నందిని అగర్వాల్‌కు ఎప్పుడూ తొందరే. పరీక్షలు ఇంకో వారంరోజుల్లో ఉంటే రేపే అయితే బాగుండేది అనుకునేది. ఈ తొందర ఆమెను రెండు క్లాసులు జంప్ చేసేలా చేసింది. అలా అన్నకు క్లాస్‌మేట్‌గా మారింది. మధ్యప్రదేశ్‌లోని మొరెనా జిల్లాకు చెందిన నందిని అగర్వాల్ పందొమ్మిది సంవత్సరాల వయసులో సిఎ ఫైనల్ పరీక్ష ఫలితాలలో (2021)లో ఆలిండియా టాపర్‌గా నిలిచింది. అన్న సచిన్ అగర్వాల్‌కు 18ర్యాంకు వచ్చింది. మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ట్విట్టర్‌లో ఈ అన్నాచెల్లెళ్లను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఒక రోజు నందిని చదువుతున్న స్కూల్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ వచ్చారు. ఆ వ్యక్తి అపురూపంగా కనిపించారు. తాను కూడా గిన్నిస్‌బుక్‌లో పేరు సంపాదించాలని ఆ సమయంలోనే కల కన్నది నందిని. అప్పుడే ఆమె దృష్టి సిఎపై పడింది. అయితే సిఎ ఎంట్రెన్స్ కోచింగ్ సమయంలో తనను ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. వారి నిర్లక్ష్యం, చిన్నచూపు తనలో మరింత పట్టుదల పెంచింది. అనుకున్న లక్ష్యాన్ని అవలీలగా సాధించి ఔరా అనిపించింది. నా విజయంలో మా అన్నయ్యది ప్రధాన పాత్ర. మాక్ టెస్ట్‌లో నాకు అతెసరు మార్కులు వచ్చాయి. చాలా నిరాశగా అనిపించింది. మాక్ టెస్ట్‌లోనే ఇలా ఉంటే రియల్ టెస్ట్‌లో ఎలా ఉంటుంది అని భయ పడ్డాను. ఆ సమయంలో అన్నయ్య ఎంతో ధీమా ఇచ్చాడు. నువ్వు కచ్చితంగా మంచి మార్కులు తెచ్చుకోగలవు అన్నాడు. ఆ మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించాయి అంటుంది నందిని. నందినిలోని నాకు బాగా నచ్చిన విషయం. బాగా కష్టపడి చదువుతుంది. ఒక విధంగా చెప్పాలంటే చెల్లి నాకు స్ఫూర్తి. నందినిని చూసిన తరువాత నేను కూడా చదువుపై బాగా దృష్టి పెట్టాను అంటారు సచిన్ అగర్వాల్. ఇక నందిని అగర్వాల్ 'జోష్ టాక్'లో ఆకట్టుకునే కొన్ని మాటలు..



కొత్త వ్యక్తులు, కొత్త ప్రదేశాలతో నిరంతర పరిచయం మన ప్రపంచాన్ని విస్తృతం చేస్తుంది. జీవితం సులభంగా సాగిపోవాలంటే కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదు. వ్యక్తిగత స్వార్థంతో చేసే సహాయానికి విలువ ఉండరు. నువ్వు ఇలాగే ఉంటావు. ఇది మాత్రమే సాధించగలవు అనే మాటలు అవతలి వ్యక్తుల నుంచి రాకుండా చూసుకోవాలి. మనం ఎలా ఉండాలి అనేది మనం నిర్ణయించుకోవాలి, మనం ఏది సాధించగలమో మనకు తెలిసి ఉండాలి. నీవల్ల ఏమవుతుంది అనేది ఎంతో మంది విజేతలకు సుపరిచితమైన మాట. ఆ మాటను తేలిగ్గా తీసుకొని కచ్చితంగా నావల్లే అవుతుంది అని వారు అనుకోవడం వల్లే విజేతలయ్యారు. జీవిత సత్యాలను ఎక్కడినుంచైనా నేర్చుకోవచ్చు. చివరికి ఐస్‌క్రీమ్ నుంచి కూడా! ఎంజాయ్ ది లైఫ్ బిఫోర్ ఇట్ మెల్ట్స్. సక్సెస్‌ఫుల్ లీడర్‌లు వర్క్‌ను ప్లాన్ చేసుకుంటారు. ప్లాన్ చేసుకున్న దానిపై బాగా వర్క్ చేస్తారు. నిన్ను నువ్వు కంట్రోల్ చేసుకోలేకపోతే ఇతరులను ఎప్పుడూ కంట్రోల్ చేయలేవు. కలల సాధనకు కష్టాన్ని జోడించకపోతే కల కనే అర్హత కోల్పోతాం. మన జీవితానికి హ్యాపీ వెర్షన్ ఏమిటంటే బాల్య జ్ఞాపకాల్లోకి వెళ్లడం పనిలో తప్పు చేసినా ఫరవాలేదుగానీ ఏమీ చేయకపోవడమంత తప్పు మరొకటి లేదు. మనం ఎక్కువగా భవిష్యత్ గురించి ఆలోచిస్తుంటాం. గతంలో జరిగిన పొరపాట్ల గురించి అదేపనిగా పశ్చాత్తాపడుతుంటాం. నిజానికి మనం చేయాల్సింది. వర్తమాన జీవితాన్ని ఆనందంగా ఆస్వాదించడం. మీ టైమ్‌ను సేవ్ చేసుకోకపోవడం తెలియకపోతే, టైమ్ మిమ్మల్ని సేవ్ చేయదు. కలలు అనేవి మనకు ఉన్న అతి పెద్ద ఆస్తులు, ఇతరుల అసూయ, ద్వేషాలతో అవి కరిగిపోకుండా చూసుకోవాలి. ❑

# పడుకునే ముందు ముఖం కడుగుతున్నారా?



**కొందరూ రాత్రి పడుకునేటప్పుడూ చక్కగా ముఖం కడుక్కొని పడుకుంటారు. ఇలా చేయడం మంచిదా? కాదా? మరికొందరూ మాత్రం రాత్రిపూట ముఖం కడిగితే ఎక్కడ నిద్రపట్టదనో అస్సలు కడగరు. ఫ్రెష్‌నెస్ ఉంటే ఇంక నిద్ర ఏం వస్తుందని అనేవారు ఉన్నారు. అసలు ఇది ఎంతవరకు మంచిది. అలాగే కొందరు దగ్గర దుర్గంధం వస్తుంది. ఎన్ని ఫెర్‌ఫ్యూమ్‌లు వాడిన ఆ దుర్వాసన ఓ పట్టాన పోదు. ఇలాంటి వాళ్లు ఎలాంటి చిట్కాలు పాటిస్తే మంచిదో తెలుసుకుందాం..**

రాత్రి పడుకునే ముందు ముఖాన్ని కడుక్కుంటే మీ ముఖం మరింత కాంతిమంతంగా తయారవు తుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో చూసేయండి.

- సాధారణ నీటితో ముఖాన్ని శుభ్రంగా కడిగి, కాటన్ వస్త్రంతో తడిలేకుండా తుడిచి ఆ తరువాత పడుకోవాలి.
- రోజూ పడుకునేముందు ఇలా చేయడం వల్ల ముఖం మీద పేరుకుపోయిన మురికి, మట్టి వదిలి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.
- చర్మం మీద ఉండే సూక్ష్మ రంధ్రాలు చక్కగా శ్వాస నిస్తాయి. దీనివల్ల ముడతలు తగ్గి చర్మం కాంతి మంతంగా, యవ్వనంగా కనిపిస్తుంది మొటిమల ముప్పు తగ్గుతుంది.
- పడుకునే ముందు ముఖాన్ని కడగడం వల్ల చర్మానికి తేమ అంది పొడిబారకుండా ఉంటుంది. పొడిచర్మం ఉన్నవారు రోజూ పడుకునేముందు ముఖం కడుక్కోవడం అలవాటు చేసుకుంటే మంచిది. చర్మం మీద ముడతలు, కాలిన గాయాలు, మొటిమలు, బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్, గీతలు, మచ్చలు తగ్గాలంటే పచ్చి బంగాళాదుంపను తురిమి ముఖం మీద ప్యాక్‌వేయాలి లేదా మర్దన చేయాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా నెల రోజులుచేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**శరీరం దుర్వాసన లేకుండా తాజాగా ఉండాలంటే...**

- స్నానం చేసే నీటిలో పట్టికముక్కలను వేసి రెండు గంటలపాటు నానబెట్టాలి. పట్టిక మొత్తం కరిగిన తరువాత ఆ నీటితో స్నానం చేయాలి. స్నానం తరువాత శరీరాన్ని తడిలేకుండా శుభ్రంగా తుడుచుకోవాలి. ఇలా స్నానం చేస్తే రోజంతా దుర్వాసన లేకుండా తాజాగా ఉంటారు. వీలైతే రాత్రంతా పటికను నానబెట్టుకుని ఉదయాన్నే ఆ నీటితో స్నానం చేస్తే మరీ మంచిది.
- అరటిపండు, బ్రకోలి, సిట్రస్ జాతి పండ్లను ఆహారంలో అధికంగా చేర్చుకుంటే.. చర్మం జిడ్డుతనం తగ్గి ఆరోగ్యంగా తయారవుతుంది. ❑

**చెలి చిట్కా**

బఠాణీన్ని ఉడికించేటపుడు చిటికెడు వంట సోడా కలిపితే నీరు పొంగదు. అవీ త్వరగా ఉడుకుతాయి. ❑

# ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో కిడ్నీ వ్యాధులు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**వ్యాధి నిర్ధారణ :** రక్త, మూత్ర పరీక్షలు, కల్చర్ టెస్ట్, స్కానింగ్ ఎక్స్ రే, సిస్టోస్కోపీ, యూరిత్రోగ్రామ్, ఇంట్రావీనస్ ఫైలోగ్రఫీసిటీ, ఎమ్మార్ఐ, బయాప్సీ వంటి టెస్ట్‌ల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** పిల్లల వయస్సు వ్యాధి కారణం, వ్యాధి తీవ్రతను బట్టి మందులు తక్కువ మోతాదులో వాడి మూత్ర వ్యాధులు తరుచుగా రాకుండా చూసుకోవాలి. అవసరమైతే హాస్పిటల్‌లో ఉండి ఐ.వి. ఫ్లూయిడ్స్ ఎక్కించాలి. రోజూ అరగంట వ్యాయామం అవసరం, రెగ్యులర్ హెల్త్ చెకప్ పిల్లలకి అవసరం. రక్తపోటు, షుగర్ అదుపులో ఉంచుకోవాలి. జంక్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్‌కి దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన జీవన సరళి, ఆహారపుటలవాట్లుండాలి. నీరు ఎక్కువగా తీసుకోవాలి. మలబద్ధకం లేకుండా చూసుకోవాలి. టాయిలెట్, చేతుల పరిశుభ్రత అవసరం. టీనేజర్స్ స్మోకింగ్, మద్యం అలవాట్లకి లోనుకాకుండా చూసుకోవాలి. తల్లి గర్భిణీగా ఉన్నప్పుడే పోషకాహార లోపం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరాన్ని బట్టి స్క్లెరోథెరపీ, మందులు, సర్జరీ డయాలసిస్ చేయించాల్సి ఉంటుంది. స్థూలకాయం లేకుండా, పోషకాహార లోపం, విటమిన్ డి లోపం లేకుండా, ఉప్పు, క్రొవ్వు, ప్రాసెస్డ్ ఆహారాన్ని తగ్గిస్తూ సరైన ఆహారం పద్ధతుల్ని నేర్పించాలి. పిల్లలకి తగిన విశ్రాంతి అవసరం. అధైర్యపడకుండా సకాలంలో కిడ్నీ, మూత్రనాళాల వ్యాధుల్ని గుర్తించి తగిన జాగ్రత్తలు, చికిత్స తీసుకుంటూండాలి. నిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అవగాహన కల్గి ఉండాలి.



**హోమియో చికిత్స :** ఎకోనైట్: చంటి పిల్లల్లో ఉన్నట్టుండి వాపు, బాధ, జ్వరం ఉండి ఏరడ్వవడం, పాలు త్రాగ లేకపోవడం ప్రారంభ దశలో ఉన్నప్పుడు ఇవ్వదగ్గ మందు.

**ఎపోసైనం :** శరీరం వాపు, జ్వరం పొట్ట ఉబ్బరం, ఒక కాలు ఒక చేయి కదులు తున్నప్పు, వికారం, వాంతులు, అక్యూట్ కిడ్నీ వ్యాధులకిది మంచి మందు.

**టెరిబెంతినా :** మూత్రం దుర్వాసనతో, రక్తం ప్రొటీన్స్‌తో పోవడం, శరీరం, ముఖం వాపు, మూత్రం చుక్కలు చుక్కలుగా మంటగా, బాధతో పోవడం, మూత్ర పిండాలు, మూత్ర నాళంలో మంట, లాగునట్టి నొప్పులతో పిల్లలు ఏడ్వవడం, ఆహారం తీసుకోక పోవడం, వికారం, వాంతి, పొట్ట ఉబ్బరం, ఆకు పచ్చని విరేచ నాలు అయ్యే పిల్లలకిది సూచించదగ్గ మందు.

**కాంథరిస్ :** రక్త స్రావాలు, ఆపరేషన్ ఇన్ఫెక్షన్స్ తర్వాత వచ్చే యూరిన్, కిడ్నీ ఇన్ఫెక్షన్స్‌కిది మంచి మందు. నీరసం, శరీరం పచ్చిపుండు లాగా ఉంటుంది. నీళ్ళు త్రాగితే మూత్ర కోశంలో నొప్పి ఎక్కువవుతుంది. కిడ్నీ వ్యాధుల్లో మంట నొప్పితో మూత్ర విసర్జన చుక్కలు చుక్కలుగా రావడం ఉంటుంది. చర్మంపై చిన్న పొక్కులుండి ఎర్రబడి దురదలుంటాయి.

**కెన్నబిస్ సటైనా :** మూత్ర నాళంలో నొక్కినట్లుండి మూత్రం రాకపోవడం మూత్రం విసర్జించు నప్పుడు వెనుక భాగంలో మంట, నొప్పి, తాకిన బాధగా ఉండి కాళ్ళను దగ్గరగా పెట్టుకొని నడవలేరు. పడుకున్న, నడిచినా ఆయాసం, చేయి, కాళ్ళలో బెణికినట్లు నొప్పులు, మలబద్ధకం ఉన్నవారికిది ఇవ్వదగ్గ మందు. ఇవేగాక లక్షణాల్ని బట్టి కాష్టికం, అయోడియం, ఎపిస్, పల్సటిల్లా, కుప్రంమెట్, కాప్సికం, మెర్క్‌సాల్, తూజా, ఆక్స్ ఆల్ఫ్ మందుల్ని ఇవ్వవచ్చు. ❑

# అందమైన ఫిష్‌కట్ లెహెంగాలు

**చేపకళ్ల సుందరి అంటూ అమ్మాయిల అందాన్ని వర్ణించడంలో మత్స్యంతో అనుబంధాన్ని కవులు ఎప్పుడో కలిపారు. మరి అందమైన అమ్మాయిలకు ఫిష్‌కట్ లెహెంగాలు తోడైతే మత్స్య కన్యల్లా మరిసిపోమా.. ముదురు లేదా లేత వర్ణం వస్త్రానికి బీడ్ , ముత్యాలు, క్రిస్టల్స్‌తో ఫిష్‌కట్ బటర్‌ప్లై, ఫ్లోరల్, రఫెల్, బ్రైడల్, కాక్‌టైల్ అవుట్‌ఫిట్‌లుగా యువతుల మనసును కొల్లగొడుతున్నాయి.**









# దశఖంటుడు

రామాయణం మనకు ఉన్న ఇతిహాసాలలో గొప్ప గ్రంథం. అందులో దశఖంటుడు అయిన రావణుడు పరమ గొప్ప శివభక్తుడు. తన ప్రేగులను బయటకు తీసి లయబద్ధంగా వాయిస్తూ శివుణ్ణి ప్రసనం చేసుకున్న వ్యక్తి అంతటి మహోన్నత భక్తుడు సీతా వ్యామోహంలో పడిపోయాడు. వాస్తవానికి సీత కంటే మండొదరి అందెగత్తె. సీతా వ్యామొహం వలదు అని ముందుగా హెచ్చరించింది. మండోదరే. తరువాత వీభీషనుడు సుతిమెత్తగా చెబితే హుంకరించాడు. మాకు తెలుసు మీరేమి చెప్పనక్కర్లేదు. అని తమ్ముని వైపు కఠినంగా చూశాడు. తల దించుకున్నా వీభీషనుడు. ఇక ఎవరూ చెప్పడానికి సాహసించలేదు. మండోదరే పలు మార్లు హెచ్చరించినా దారికి రాలేదు రావణుడు. ఆమె సాధ్వి. నా మాట విను శ్రీరామునితో కయ్యం వలదు సీతను శ్రీరామునికి అప్పగించు. దయార్ధహృదయుడయినా శ్రీరాముడు నిన్ను క్షమిస్తాడు. మీ ఇద్దరి మైత్రి ఈ విశ్వానికే తలమానికం అవుతుంది అంది. ఆ మాటకు ఉగ్రహూగ్రగ్గుడయినాడు రావణుడు మండోదరి! అనీ గట్టిగా అరిచాడు. నీకు ఈ రావణుని పరాక్రమం తెలియదు. సీతను తెచ్చింది రామునికి అప్పగించడానికి కాదు. పరిణయం ఆడడానికే అని వికటాట్టహాసం చేశాడు. ఈ దశఖంఠున్ని జయించడం ఎవరి తరం కాదు. అని విసురుగా వెళ్ళాడు. వినాశకాలే విపరీత బుద్ధి అంటే ఇదే. మండోదరి మంచి మాటలు చెప్పింది. రావణుడు క్షణం ఆలోచించి ఉంటే, సీతను శ్రీరామునికి అప్పజెప్పి ఉంటే రామాయణం మరోలాగ ఉండేది. రామరావణ యుద్ధం కాక రామరావణ మైత్రి అని ఉండేది. వచ్చిన అవకాశాన్ని చేజేతులా పోగొట్టకున్నాడు. మూర్ఖంగా ఆలోచించాడు. ఫలితమే లంకకు పట్టిన గతి రామణుని మరణం. అందుకే పరస్త్రీల వ్యామొహం ఎప్పుడూ ఉండరాదు. స్త్రీని గౌరవించాలి. అలా గౌరవించకనే మూర్ఖుడిలా ప్రవర్తించి పరమ భక్తుడు అయిన దశ కంటుడు మరణించాడు. తన భక్తుడైన రావణుని శివుడు కూడా కాపడలేకపోయాడు. దేవుడు భక్తుని హృదయాన్ని చూస్తాడు గాని పైపై మెరుగులుకాదు. అన్ని తెలిసి దశ ఖంటుడు రాముని చేతిలో పరలోకగతుడైనాడు. పరమ శివభక్తుని చంపానని శ్రీరాముడు ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు.

- కనుమ ఎల్లారెడ్డి.

ఆధ్యాత్మికం

# కురుల నిర్లక్ష్యం వలదు



**పొడిబారడం, చివర్లు పగలడం, జుట్టు రాలిపోవడం.. ఇవన్నీ శిరోజాల సమస్యను సూచించేవే. వీటిని నిర్లక్ష్యం చేస్తే కుదుళ్లు బలహీనపడి కురులు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇంట్లోనే చిన్న చిన్న చిట్కాలతో కేశాలను ఆరోగ్యంగా మార్చుకోవచ్చు.**

- జుట్టు దెబ్బతింటోంది అంటే సరైన పోషణ లేదని అర్థం. కురులకు గుడ్డు పచ్చసొనను పట్టిస్తే ఇది కండిషనర్‌గా, మాయిశ్చరైజర్‌గానూ పనిచేస్తుంది. గుడ్డు పచ్చసొనను జుట్టుకు పట్టించాక గంట తరువాత షాంపూతో తలస్నానం చేయాలి.
- పొడిబారిన జుట్టు తిరిగి మెత్తగా, పట్టులా మారాలంటే గోరువెచ్చని ఆలివ్ ఆయిల్‌ను పట్టించాలి. 45 నిమిషాల తరువాత షాంపూతో కడిగేయాలి.
- శిరోజాల చివర పగుళ్లు ఉన్నట్లయితే వెన్నతో మసాజ్ చేసుకోవాలి. తరువాత షవర్ క్యాప్‌తో శిరోజాలను కవర్ చేసుకోవాలి. అరగంట తరువాత షాంపూతో స్నానం చేయాలి.
- పొడిబారిన జుట్టు సహజసిద్ధమైన మెరుపును సొంతం చేసుకోవాలంటే బ్లాక్‌టీని జుట్టుకు పట్టించాలి.
- అరటిపండు, బాదం నూనె హెయిర్‌ప్యాక్ కురులను మృదువుగా చేస్తుంది.
- తేనెలో కొంచెం నీరు కలిపి జుట్టుకు పట్టించి అరగంట తరువాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే కుదుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.
- టీస్పూన్ చొప్పున యాపిల్ సిడార్ వెనిగర్, టీస్పూన్ తేనె, అరకప్పు పెరుగు మిశ్రమం శిరోజాలు ఆరోగ్యంగా, పట్టులా మారుస్తుంది. ❑

# ఇడ్లీ, దోశ పిండి పాడవకుండా..

- ఇడ్లీ, దోశ పిండి త్వరగా పాడు కాకుండా ఉండాలంటే.. ఇడ్లీ, దోశ పిండికోసం నానబెట్టే పప్పు, బియ్యం, రవ్వలను కడిగేటప్పుడు కొద్దిగా ఉప్పువేసి కడగాలి. ఇలా కడిగి రుబ్బిన పిండి నాలుగైదు రోజులపాటు పులవకుండా ఉంటుంది.
- కోడిగుడ్లు ఉడికించే నీళ్ళలో కాస్త ఉప్పువేసినా, ఉడికించిన వెంటనే గుడ్లను చన్నీళ్లలో వేసినా పెంకు సులభంగా వస్తుంది.
- కిచెన్ షెల్పులు, తలుపులు రోజూ శుభ్రం చేస్తున్నా కూడా జిడ్డు పడుతుంటాయి. నెలకొకసారి లీటరు వేడి నీటిలో ఒక టేబుల్‌స్పూణ అమోనియా, రెండు టేబ్ స్పూన్ల వెనిగర్ కలిపి స్ప్రే బాటిల్‌లో పోసుకుని జిడ్డుగా ఉన్న ప్రదేశాలలో స్ప్రే చేసి తడి పీల్చుకునే పొడి వస్త్రంతో తుడవాలి .
- మామూలుగా దోసెలు పెనానికి అతుక్కుపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే అందుబాటులో వంకాయలు ఉంటే, ముందుగా పెనంపై వంకాయ ముక్కతో రుద్దండి.
- బొంబాయి రవ్వ హల్వా మరింత రుచిగా ఉండాలంటే ఒక టేబుల్ స్పూన్ శెనపిండిని కలుపుకోవాలి.
- కూరల్లో కారం కాస్త ఎక్కువైతే అందులో కొంచెం నిమ్మరసం లేదా రెండు టీస్పూన్ల నెయ్యి కిపితే కారం తగ్గుతుంది.
- కలిపిన చపాతీ పిండి మిగిలిపోతే ఆ ముద్దపైన కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అప్పుడు సాఫ్ట్‌గా ఉంటాయి.
- ఎరుగు పుల్లగా అవ్వ కుండా ఉండాలంటే.. పెరుగులో కొబ్బరి ముక్క ను వేసి చూడండి. ❑






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Sy.No. 195-E, Edulapuram, Khammam- 507003. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2002/10685